


అనంత జనశక్తి

జనం కోసమే మా అక్షరం

16.08.2026

ఆదివారం | అనంతపురం

సంపుటి : 11 | సంచిక: 95

పేజీలు : 08 | వెల: రూ.5

AJS అనంత జనశక్తి జనం కోసమే మా అక్షరం

PUBLISHED BY ANANTAPUR, KADAPA, CHITTOR, VISAKHAPATNAM, SRIKAKULAM, EALLURU, TIRUPATHI, ONGOLE, VIJAYAWADA, NELLORE, PRAKASHAM, GUNTUR, KURNOOL.


## మోదీ 'సప్తధార'..
# యువతే టార్గెట్

- కోటి మంది యువతకు ఏఐ నైపుణ్యాల శిక్షణ
- పోటీ పరీక్షలకు ఉచిత ఆన్‌లైన్ కోచింగ్
- జనగణనలో యువత చురుగ్గా పాల్గొనాలని పిలుపు
- 'దిమాగీ నక్సల్స్'పై ప్రధాని తీవ్ర వ్యాఖ్యలు
- తయారీ నుంచి సాఫ్ట్ పవర్ వరకు 'సప్తధార' రోడ్‌మ్యాప్
- మహిళా బిల్లుకు ప్రతిపక్షాల సహకారం కోరిన మోదీ



**న్యూఢిల్లీ, ఆగస్ట్ 15, అనంతజనశక్తి న్యూస్**

ఎర్రకోట వేదికగా ప్రధాని మోదీ యువత లక్ష్యంగా పలు కార్యక్రమాలను ప్రకటించారు. కోటి మంది యువతకు ఏఐ నైపుణ్యాలలో శిక్షణ ఇస్తామని, పోటీ పరీక్షలకు ఉచిత ఆన్‌లైన్ కోచింగ్ అందిస్తామన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలపై ఉన్న ఆర్థిక భారాన్ని తగ్గించడమే.. ఉచిత కోచింగ్ కార్యక్రమ లక్ష్యమని చెప్పారు. అలాగే ప్రస్తుతం దేశంలో జరుగుతోన్న జనగణన గురించి ప్రస్తావించారు. దానిలో యవత చురుగ్గా పాల్గొనాలని మోదీ పిలుపునిచ్చారు.

2లో..

# డిప్యూటీ సీఎం పవన్‌కు జ్వరం

- 'ఎట్ హోమ్'కు దూరం
- తీవ్ర జ్వరం కారణంగా గైర్హాజరు
- సెంట్రల్ క్రాఫ్ట్ వుడ్ బ్యాంక్ ప్రారంభోత్సవానికి హాజరు
- జ్వరం తీవ్రం కావడంతో మధ్యలోనే వెళ్లిపోయిన పవన్



**అమరావతి, ఆగస్టు 15, అనంతజనశక్తి న్యూస్**

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ మరోసారి అస్వస్థతకు గురయ్యారు. తీవ్ర జ్వరం కారణంగా శనివారం సాయంత్రం లోక్ భవన్‌లో నిర్వహించే 'ఎట్ హోమ్'కు హాజరుకాలేకపోతున్నట్లు ఆయన కార్యాలయం ప్రకటించింది. ఇదే విషయాన్ని లోక్ భవన్ అధికారులకూ తెలియజేశారు. శనివారం ఉదయం కాకినాడలో నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న అనంతరం పవన్ కల్యాణ్ రాజమహేంద్రవరంలో అటవీశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సెంట్రల్ క్రాఫ్ట్ వుడ్ బ్యాంక్‌ను ప్రారంభించారు.

2లో..






స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఏపీ, తెలంగాణ లోక్‌భవన్‌లలో నిర్వహించిన 'ఎట్ హోం' కార్యక్రమాలు ఆహ్లాదకర వాతావరణంలో జరిగాయి. ఏపీలోని లోక్‌భవన్‌లో గవర్నర్ అబ్దుల్ నజీర్ ఇచ్చిన తేనీటి విందుకు సీఎం చంద్రబాబు, మంత్రులు, ఎమ్మెల్యేలు హాజరయ్యారు. సీఎం చంద్రబాబు దంపతులకు గవర్నర్ దంపతులు స్వాగతం పలికారు.

# 20 లక్షల ఉద్యోగాలే లక్ష్యం

- పెట్టుబడులకు ఏపీ గమ్యస్థానం
- యువతకు సీఎం చంద్రబాబు భరోసా
- 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో
- మహిళలకు అండగా 'స్త్రీశక్తి'
- పీ4తో ఆర్థిక అసమానతలకు చెక్
- యువతే నవ్యాంధ్ర భవిష్యత్
- ఇకపై ఏటా డీఎస్సీ నిర్వహిస్తాం
- ఆవిష్కరణలకు రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్స్





**అమరావతి, ఆగస్ట్ 15, అనంతజనశక్తి న్యూస్**

80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం, యువతకు ఉద్యోగాలు, పెట్టుబడులు, సామాజిక న్యాయం, విద్య, వైద్యం, వ్యవసాయం తదితర అంశాలపై కీలక ప్రకటనలు చేశారు. సమాజంలోని చివరి వ్యక్తికి కూడా సాయం అందేలా, ప్రతి కుటుంబానికి న్యాయం జరిగేలా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన పథకాలతో పాటు చెప్పని అనేక కార్యక్రమాలను కూడా అమలు చేస్తున్నామని చంద్రబాబు అన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే పింఛన్లు పెంచి పేదలకు ఆర్థిక భద్రత కల్పించామని తెలిపారు.

కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉన్నా ప్రతి బిడ్డ చదువుకోవాలనే ఉద్దేశంతో 'తల్లికి వందనం' పథకాన్ని అమలు చేస్తున్నామని చెప్పారు. ఈ సాయాన్ని ఖర్చుగా కాకుండా పిల్లల భవిష్యత్‌పై పెట్టుబడిగా భావిస్తున్నామన్నారు.

**మహిళలకు అండగా 'స్త్రీశక్తి'**

మహిళల ఆర్థిక భారం తగ్గించేందుకు 'స్త్రీశక్తి' ఉచిత బస్సు పథకాన్ని అమలు చేస్తున్నామని సీఎం తెలిపారు. ఏడాది క్రితం ప్రారంభమైన ఈ కార్యక్రమం ఉద్యోగాలకు వెళ్లే మహిళలు, పనులకు వెళ్లేవారు, ఆసుపత్రులు, మార్కెట్లు, దేవాలయాలకు వెళ్లే మహిళలకు ఎంతో ఉపయోగకరంగా మారిందన్నారు. 'దీపం 2' ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నామని, ఆటో డ్రైవర్లకు 'ఆటో డ్రైవర్ల సేవలో' కార్యక్రమం ద్వారా అండగా నిలుస్తున్నామని చెప్పారు. అన్న క్యాంటీన్ల ద్వారా పేదల ఆకలి తీర్చడంతో పాటు వారి ఆత్మగౌరవాన్ని కాపాడుతున్నామని, పట్టణాలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లోనూ అన్న క్యాంటీన్లను విస్తరిస్తున్నామని తెలిపారు.

2లో..

## విద్యా వ్యవస్థలో
# లోపాలు

- పేపర్ లీకేజీలు, నియామకాలలో అక్రమాలు
- ప్రభుత్వ ఉద్యోగాల్లో 90 శాతం అవినీతి
- రాందేవ్ బాబా సంచలన వ్యాఖ్యలు

6లో..



## పక్క రాష్ట్రాలు మనవైపు చూసేలా
# అభివృద్ధి సాధిద్దాం

- కసితో పనిచేద్దాం: మంత్రి లోకేశ్
- ఆగస్టు 15 ఓ తేదీ మాత్రమే కాదు
- చరిత్రను గుర్తుచేసుకొనే.. భవిష్యత్తును నిర్మించుకునే రోజు

7లో..



**విజయవాడ, ఆగస్ట్ 15, అనంతజనశక్తి న్యూస్**

ఆగస్టు 15 ఓ తేదీ మాత్రమే కాదని.. చరిత్రను గుర్తుచేసుకొనే.. భవిష్యత్తును నిర్మించుకునే రోజు అని మంత్రి నారా లోకేశ్ అన్నారు. విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య మైదానంలో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో ఆయన పాల్గొన్నారు.

## నిరుపేదలకు రేషన్ కార్డుల్లో
# విప్లవాత్మక మార్పులు

- మంత్రి ఉత్తమ్ కుమార్
- సన్న బియ్యం దేశంలో ఎక్కడా ఇవ్వట్లేదు
- 3.42 కోట్ల మందికి రేషన్ ఇస్తున్నాం
- రూ.14వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం

7లో..



**హైదరాబాద్, ఆగస్ట్ 15, అనంత జనశక్తి న్యూస్**

తెలంగాణలో ఇస్తున్నట్టు దేశంలో ఎక్కాడా కూడా సన్నబియ్యం పంపిణీ జరగడం లేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. సంగారెడ్డిలో నిర్వహించిన కొత్త స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి మాట్లాడారు.

# 'వందేమాతరం' గీతాలాపన రాజకీయ దుమారం

- స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా..
- ఢిల్లీలోని కాంగ్రెస్ ప్రధాన కార్యాలయంలో ఘటన
- జాతీయ గీతం ఆపేసిన రాహుల్, సోనియా!

7లో..



# కులమత, ప్రాంతాలకు అతీతంగా జాతీయ పండుగ

- బీజేపీ ఏపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్
- బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో స్వాతంత్ర్య వేడుకలు

2లో..



# ప్రజల అవసరాలు దృష్టిలో పెట్టుకుని అన్ని వర్గాల అభివృద్ధే ముఖ్యం

- పరమావధిగా పాలన సాగిస్తున్నాం
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

**ఖమ్మం, ఆగస్ట్ 15, అనంతజనశక్తి న్యూస్**

తెలంగాణ ప్రజల అవసరాలే పరమావధిగా ప్రజా ప్రభుత్వం పాలన సాగిస్తోందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. కాంగ్రెస్ పాలనలో మహిళలు, విద్యార్థులు, రైతులు సహా అన్ని వర్గాలకూ సంక్షేమం అందుతోందని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా కలెక్టరేట్‌లో తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.

2లో..



# తెలంగాణలో సింగిల్ ఇంజిన్ మోత మోగలేదా?

- హైదరాబాద్ మెట్రోకు కేంద్రం అనుమతి ఎందుకు ఇవ్వదు?
- ఎన్నికలున్న చోటే మెట్రోలు ఇస్తున్నారని విమర్శ
- కేసీఆర్ పాలనను ప్రజలు కోరుకుంటున్నారన్న కేటీఆర్
- రేవంత్ 18 గంటల పనిపై తీవ్ర వ్యాఖ్యలు
- తెలంగాణ మళ్లీ పట్టాలెక్కుతుందని ధీమా

2లో..



**హైదరాబాద్, ఆగస్ట్ 15, అనంతజనశక్తి న్యూస్**

డబుల్ ఇంజిన్ అని కేంద్ర పాలకులు డబ్బా కొడుతున్నారని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తెలంగాణలోని సింగిల్ ఇంజిన్ మోత మోగించలేదా అని ప్రశ్నించారు.

# ప్రజల అవసరాలు దృష్టిలో పెట్టుకుని అన్ని వర్గాల అభివృద్ధే ముఖ్యం



(మొదటి పేజీ తరువాయి)

డిప్యూటీ సీఎం భట్టి ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వం కొత్త రేషన్ కార్డుల జారీ విషయంలో కాలయాపన చేసిందని విమర్శించారు.

ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. మహిళా సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడంతో పాటు, స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రతి విద్యార్థికి అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తోందని తెలిపారు. ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టిందని భట్టి చెప్పుకొచ్చారు. విద్యా రంగంలో మౌలిక సదుపాయాలను మెరుగుపరిచి విద్యార్థులకు మంచి భవిష్యత్తును అందించేందుకు చర్యలు చేపడుతున్నామని ఆయన పేర్కొన్నారు.

మరోవైపు, అన్నదాతల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. రైతు భరోసాతో పాటు అనేక సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని చెప్పారు. రైతులకు అండగా నిలుస్తూ వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని వివరించారు. తెలంగాణ ప్రజల ఉజ్వల భవిష్యత్తుకు బలమైన పునాదులు వేస్తున్నామని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. తెలంగాణను దేశంలోని ఇతర రాష్ట్రాలతోనే కాకుండా ప్రపంచంలోనే అభివృద్ధి చెందిన దేశాలతో పోటీపడే స్థాయికి తీసుకెళ్లడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.

అనంతరం స్మార్ట్ రేషన్ కార్డులు అందుకున్న లబ్ధిదారులకు భట్టి విక్రమార్క శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు సంక్షేమ పథకాల ఫలాలు మరింత సమర్థవంతంగా అందేలా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన హామీ ఇచ్చారు.

# తెలంగాణలో సింగిల్ ఇంజిన్ మోత మోగలేదా?



(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ కన్నా మెరుగ్గా పనిచేసిన డబుల్ ఇంజిన్ రాష్ట్రం ఉందా అని అడిగారు. దేశంలోని 28 ఇంజిన్లు పోటీపడి ఉరికితే బాగుపడమా అని ప్రశ్నించారు.

హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకల్లో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్ మెట్రోకు కేంద్రం ఎందుకు పర్మిషన్ ఇవ్వదని కేటీఆర్ ప్రశ్నించారు. ఎలక్షన్లు ఎక్కడుంటే అక్కడ మాత్రం మెట్రోలు ఇస్తున్నారని తెలిపారు. సబ్ కా సాత్, సబ్ కా వికాస్ ఎక్కడుందని అడిగారు. మీతో అంటకాగని రాష్ట్రాలపై కక్షగట్టడమేనా మీ వికాసం అని ప్రశ్నించారు. మనకన్నా చిన్న దేశాలు ఎక్కడికో దూసుకెళ్లాయని చెప్పారు. మనం మాత్రం కులమతాల కొట్లాటల్లోనే ఉన్నామని అన్నారు. ఎన్నికలు రాగానే దేవుళ్ల పేర్లు చెప్పడం, అక్షింతలు పంచడం చేస్తున్నారని విమర్శించారు. పక్కా మళ్లీ తెలంగాణ పట్టాలు ఎక్కుతుందని ధీమా వ్యక్తం చేశారు.

దేశం బాగుపడాలంటే ఆ మార్పు మన ఇంటి నుంచే మొదలవ్వాలని కేటీఆర్ అన్నారు. జాతి నిర్మాణంలో తెలంగాణ పాత్ర పెద్దది అని కేటీఆర్ తెలిపారు. జీడీపీలో 5.2 శాతం వాటా మన తెలంగాణదే అని పేర్కొన్నారు. దేశాన్ని సాదుతున్న రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటి అని చెప్పారు. ఇవాళ ఉన్న సన్నాసులకు తెలివి లేదు అని విమర్శించారు. దివాళా తీసిందని కూతలు కూస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ మళ్లీ పట్టా లెక్కాలంటే సమర్థ నాయకుడు రావాలన్నారు. ప్రజలందరూ ప్రేమించే నాయకుడు కేసీఆర్ అని అన్నారు. రాబోయే రెండేళ్లు గట్టిగా పనిచేద్దాం.. ఎక్కడ సమస్య ఉంటే అక్కడ వాలిపోదామని పేర్కొన్నారు. జిల్లాలు, నియోజకవర్గాల్లో యాక్టివిటీ పెంచుదామని చెప్పారు.

18 గంటలు ఎందుకు పనిచేస్తున్నావు

జై తెలంగాణ అని అనని వ్యక్తి ఇవాళ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యారని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. అలాంటోడికి తెలంగాణ మీద ప్రేమ ఉంటుందా అని ప్రశ్నించారు. పదేండ్లు కేసీఆర్ పాలనను ప్రజలు చూశారని తెలిపారు. ఇప్పుడు కాంగ్రెస్ పాలనను చూసి.. కేసీఆర్ పాలన కావాలని తండ్లాడుతున్నారని పేర్కొన్నారు. కేసీఆర్ ఉంటే అన్ని పథకాలు వచ్చేవని జనం అంటున్నారని చెప్పారు. ఓటేసే ముందు ఆలోచించకపోతే ఇలాంటి కష్టాలే వస్తాయని అన్నారు.

హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకల్లో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కల్యాణలక్ష్మీ కింద తులం బంగారం ఇస్తామని ఎన్నికల ముందు చెప్పారని గుర్తుచేశారు. కానీ ఇవాళ ఉన్న కల్యాణ లక్ష్మీని కూడా ఊడగొట్టిండు అని మండిపడ్డారు. కేసీఆర్ 15 లక్షల మంది ఆడబిడ్డల పెండ్లి చేసిండు అని కేటీఆర్ తెలిపారు. బాల్య వివాహాలకు అడ్డుకట్టు వేయడానికి కల్యాణలక్ష్మీ పథకం తెచ్చిండు అని పేర్కొన్నారు. మేనిఫెస్టోలో చెప్పకపోయినా కల్యాణలక్ష్మీ పథకం తీసుకొచ్చిండని అన్నారు. ఉద్యమ సమయంలో ఒక గిరిజన కుటుంబం వలపోత చూసి.. కేసీఆర్ కల్యాణ లక్ష్మీ పథకానికి రూపకల్పన చేసిండు అని తెలిపారు. పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్ల కోసం గొప్ప పథకాన్ని తీసుకొచ్చిండు అని కొనియాడారు.

నాయకుడికి మనసుంటే గొప్ప పథకాలు పుట్టుకొస్తాయని కేటీఆర్ అన్నారు. కంటి వెలుగు పథకం కింద 4 కోట్ల మందికి కేసీఆర్ స్క్రీనింగ్ చేయించిండు అని తెలిపారు. నాయకుడికి మనసుంటే కరెంటు వస్తదని అన్నారు. తెలంగాణ వచ్చినంక ఆరు నెలలకే 24 గంటల కరెంటు తెచ్చిండు అని తెలిపారు. పదేండ్లలోనే కేసీఆర్ అద్భుతాలు చేసిండు అని పేర్కొన్నారు. 60 ఏండ్లు ఈ పాలకులు దేశానికి ఏం చేశారని ప్రశ్నించారు. దేశం పోవాల్సిన పద్ధతుల్లో ముందుకు పోలేదని చెప్పారు. దేశం కోసం ఆనాడు కేసీఆర్ అడుగు ముందుకేసిండు అని తెలిపారు. నా దేశం ఎలా బాగుపడాలి అన్న సంకల్పంతో పనిచేయాలని సూచించారు.

18 గంటలు పనిచేస్తున్నానని రేవంత్ రెడ్డి గొప్పలు చెబుతున్నాడని కేటీఆర్ అన్నారు. తమ్ముళ్లకు భూములు ఎట్లా దోచిపెట్టాలని పనిచేస్తున్నావా అని ప్రశ్నించారు. అంబానీ కన్నా గొప్పగా నీకుటుంబాన్ని తయారుచేసుకుంటావా అని అడిగారు. మోసపోతే గోసపడతారని కేసీఆర్ అనాడే చెప్పారని తెలిపారు. రైతులకు యూరియా ఇచ్చే పరిస్థితి లేదని అన్నారు. యూరియా కావాలంటే లైన్‌లో నిలబడే పరిస్థితి వచ్చిందన్నారు.

# కులమత, ప్రాంతాలకు అతీతంగా జాతీయ పండుగ



**అమరావతి, ఆగస్ట్ 15, అనంతజనశక్తి న్యూస్**

కులమత, ప్రాంతాలకు అతీతంగా జాతీయ పండుగ జరుపుకుంటున్నామని బీజేపీ ఏపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ అన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో పీవీఎన్ మాధవ్ పాల్గొని ప్రసంగించారు. స్వాతంత్రం వచ్చినా వందేమాతర గీతం ఆలపించడం ఆగిపోయిందని.. ఇవాళ ప్రధాని మోదీ వందేమాతర గీతం పూర్తిగా ఆలపించారని తెలిపారు. కొందరు సంకుచిత మతతత్వ ఆలోచనతో ఏ మాతకీ వందనం చెప్పకుండా భీష్మించుకుని కూర్చున్నారని మండిపడ్డారు. అధికారికంగా దేశం మొత్తం వందేమాతర గీతం పూర్తిగా ఆలపించారని మాధవ్ తెలిపారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ ఏక్ భారత్ నినాదం తీసుకొచ్చారని అన్నారు. ప్రధాని మోదీ ప్రభుత్వంలో టెర్రరిస్టు, మావోయిస్టు కార్యకలాపాలు లేకుండా చేశారని పీవీఎన్ మాధవ్ పేర్కొన్నారు.

# డిప్యూటీ సీఎం పవన్‌కు జ్వరం

(మొదటి పేజీ తరువాయి)

ఆ సమయంలో జ్వరం తీవ్రం కావడంతో కార్యక్రమాన్ని మధ్యలోనే ముగించుకుని వెళ్లిపోయారు. రాజమహేంద్రవరంలో వైద్యులు పవన్‌కు పరీక్షలు నిర్వహించారు. పూర్తి విశ్రాంతి అవసరమని సూచించారు. దీంతో పవన్ హైదరాబాద్ వెళ్లనున్నారు. ఇటీవల పవన్ కల్యాణ్ కుడి భుజానికి శస్త్ర చికిత్స జరిగిన సంగతి తెలిసిందే. శస్త్ర చికిత్స అనంతరం చేయించుకోవాల్సిన ఫిజియో థెరపీ గురించి వైద్య నిపుణుల సూచనలు స్వీకరించనున్నారు.

కేంద్రం సహకారంతో అభివృద్ధి పథంలో ముందుకు: పవన్

కాకినాడ పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవంలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పాల్గొని జాతీయజెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒక తరం స్వాతంత్ర్యం కోసం పోరాడితే.. ఒక తరం స్వాతంత్ర్యాన్ని కాపాడిందన్నారు. బలమైన, సమర్థ దేశంగా ప్రపంచానికి నాయకత్వం వహించే దిశగా భారత్ అడుగులు వేస్తోందన్నారు. వికసిత్ భారత్ సంకల్పంతో ఆంధ్రప్రదేశ్ తనదైన పాత్ర పోషిస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వ సమన్వయంతో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**ఎట్ హోమ్‌కు దూరం.. హైదరాబాద్ పయనం**

ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అనారోగ్యానికి గురయ్యారు. పవన్ కళ్యాణ్ తీవ్ర జ్వరంతో ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా లోక్ భవన్‌లో నిర్వహించిన ఎట్ హోమ్ కార్యక్రమానికి పవన్ కళ్యాణ్ హాజరు కాలేకపోతున్నట్లు డిప్యూటీ సీఎంవో వర్గాలు వెల్లడించాయి. ఎట్ హోమ్ కార్యక్రమానికి హాజరు కాలేకపోతున్న విషయాన్ని లోక్ భవన్ అధికారులకు కూడా తెలియజేశారు. శనివారం ఉదయం కాకినాడలో జరిగిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. ఆ కార్యక్రమం పూర్తి అయిన తర్వాత రాజమహేంద్రవరంలో అటవీశాఖ అధికారులు ఏర్పాటు చేసిన సెంట్రల్ క్రాఫ్ట్ వుడ్ బ్యాంక్‌ను పవన్ కళ్యాణ్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా సతీమణి అన్నా కొణిదెలతో కలిసి పవన్ కళ్యాణ్ ఉత్సాహంగా, ఉల్లాసంగా కనిపించారు, చేతి వృత్తి కళాకారులు రూపొందించిన పలు కళాఖండాలను సతీమణితో కలిసి పరిశీలించారు. కొన్నింటిని కొనుగోలు చేసి కళాకారులను అభినందించారు. అయితే క్రాఫ్ట్ వుడ్ బ్యాంక్ ప్రారంభోత్సవ కార్యక్రమంలోనే పవన్ కళ్యాణ్‌కు జ్వరం తీవ్రమైనట్లు సమాచారం. దీంతో కార్యక్రమాన్ని మధ్యలోనే ముగించుకున్నట్లు తెలిసింది. అనంతరం రాజమహేంద్రవరంలోని డాక్టర్లు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను పరీక్షించారు. కొద్దిసేపటి తర్వాత పవన్ కళ్యాణ్ హైదరాబాద్‌కు బయలుదేరి వెళ్లారు.

మరోవైపుపవన్ కళ్యాణ్ రొటేటర్ కఫ్ గాయానికి వైద్యులు ఇటీవల శస్త్ర చికిత్స నిర్వహించిన సంగతి తెలిసిందే. ముంబైలోని కోకిలా బెన్ ధీరూబాయ్ అంబానీ ఆస్పత్రి వైద్యులు పవన్ కళ్యాణ్ కుడి భుజానికి సర్జరీ నిర్వహించారు. కోలుకోవడానికి కొన్ని నెలలు పడుతుందని.. అప్పటి వరకూ ఫిజియోథెరపీ చేయించుకోవాలని సూచించారు. కొన్ని రోజుల పాటు విశ్రాంతి అవసరమని సూచించారు. వైద్యుల సూచన మేరకు కొన్ని రోజులు విరామం తీసుకున్న పవన్ కళ్యాణ్.. ఇటీవలే తిరిగి అధికారిక కార్యక్రమాల్లో బిజీ అవుతున్నారు. ఈ నేపథ్యంలో మరోసారి జ్వరం రావటంతో సర్జరీ అనంతరం చేయించుకోవాల్సిన ఫిజియో థెరపీ గురించీ వైద్య నిపుణుల సూచనలను పవన్ కళ్యాణ్ స్వీకరించనున్నట్లు డిప్యూటీ సీఎంవో వర్గాలు ప్రకటనలో తెలిపాయి.



# 20 లక్షల ఉద్యోగాలే లక్ష్యం



(మొదటి పేజీ తరువాయి)

సమాజంలో ఆర్థిక అసమానతలు తగ్గినప్పుడే మెరుగైన జీవన ప్రమాణాలు, నిజమైన ప్రగతి సాధ్యమని చంద్రబాబు అన్నారు. అందుకే 'పీ4' కార్యక్రమాన్ని 'ఎంబికె 1020' విధానంతో ప్రారంభించామని చెప్పారు. సమాజంలోని ఉన్నత స్థాయిలో ఉన్న 10 శాతం మంది అట్టడుగున ఉన్న 20 శాతం కుటుంబాలకు చేయూతనిచ్చేలా ఈ కార్యక్రమాన్ని రూపొందించామని వివరించారు. లక్షలాది 'బంగారు కుటుంబాలను' మార్గదర్శులు దత్తత తీసుకుని సమగ్ర అభివృద్ధి, నిరంతర సాధికారత కోసం కృషి చేస్తున్నారని సీఎం తెలిపారు.

**యువతే నవ్యాంధ్ర భవిష్యత్**

నవ్యాంధ్ర భవిష్యత్ యువత చేతుల్లోనే ఉందని చంద్రబాబు అన్నారు. యువత ఉద్యోగాలు వెతుక్కునే స్థాయి నుంచి ఉద్యోగాలు సృష్టించే స్థాయికి ఎదగాలని, ప్రపంచస్థాయి నైపుణ్యాలతో గ్లోబల్ లీడర్లుగా తయారవ్వాలని ఆకాంక్షించారు. ఉద్యోగాల కోసం యువత ఇతర రాష్ట్రాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు రాష్ట్రానికే వచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. నిరుద్యోగుల కోసం 'నైపుణ్యం' అనే ఇంటిగ్రేటెడ్ ప్లాట్‌ఫామ్‌ను తీసుకొచ్చామని తెలిపారు.

**ఇకపై ఏటా డీఎస్సీ**

'మెగా డీఎస్సీ2025' ద్వారా 15,941 ఉపాధ్యాయ పోస్టులను పారదర్శకంగా భర్తీ చేశామని చంద్రబాబు చెప్పారు. డీఎస్సీ విషయంలో అనేక అడ్డంకులు, తప్పుడు ఆరోపణలు ఎదురైనా వాటిని అధిగమించి తొలి సంతకం హామీని నెరవేర్చామని తెలిపారు. ఇకపై ప్రతి ఏడాది డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తామని ఈ సందర్భంగా సీఎం ప్రకటించారు. ఈ ఏడాది ఇప్పటికే 10 వేలకు పైగా ఉద్యోగాలతో జాబ్ క్యాలెండర్ విడుదల చేశామని వెల్లడించారు.

**ఆవిష్కరణలకు రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్స్**

యువతలో కొత్త ఆలోచనలు, ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌స్‌ను ఏర్పాటు చేస్తున్నామని చంద్రబాబు తెలిపారు. యువత కలలకు ప్రభుత్వం అండగా ఉంటుందని, ప్రభుత్వం అవకాశాలు సృష్టిస్తే వాటిని యువత సద్వినియోగం చేసుకుని అద్భుతాలు సృష్టించాలని పిలుపునిచ్చారు. వారి ప్రతిభకు ఆకాశమే హద్దు కావాలని, వారి ఆవిష్కరణలకు ప్రపంచం జై కొట్టాలని ఆకాంక్షించారు.

**రూ.24 లక్షల కోట్ల పెట్టుబడులు.. 11 లక్షల ఉద్యోగాలు**

పారిశ్రామికవేత్తల్లో నమ్మకాన్ని పెంచేందుకు 28 కొత్త పాలసీలను తీసుకొచ్చామని చంద్రబాబు తెలిపారు. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ఇప్పటి వరకు రూ.24 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు కుదిరాయని, అందులో రూ.14 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం లభించిందని తెలిపారు. వీటి ద్వారా సుమారు 11 లక్షల ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉందన్నారు. దేశానికి వచ్చిన పెట్టుబడుల్లో ఒక ఏడాదిలోనే 25 శాతం ఆంధ్రప్రదేశ్‌కు రావడం రాష్ట్రంపై పెరిగిన నమ్మకానికి నిదర్శనమని చెప్పారు. రెండేళ్లలో ఎఫ్‌డీఐ ఆరున్నర రెట్లు పెరిగిందని తెలిపారు.

గూగుల్ ఏఐ నుంచి బీపీసీఎల్ వరకు భారీ ప్రాజెక్టులు

గూగుల్ ఏఐ డాటా సెంటర్, ఆర్సెలార్ మిట్టల్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, దాల్మియా సిమెంట్, ఏఎం గ్రీన్ అమోనియా, హీరో, రాయల్ ఎన్‌ఫీల్డ్, స్వర్ణగిరి గోల్డ్ మైన్ వంటి అనేక ప్రాజెక్టులు రాష్ట్రానికి వస్తున్నాయని సీఎం తెలిపారు. రూ.95 వేల కోట్ల విలువైన బీపీసీఎల్ వంటి భారీ ప్రాజెక్టు కూడా పట్టాలెక్కుతోందన్నారు. 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానంలో భాగంగా కేవలం 36 రోజుల్లోనే అమ్మో డిఫెన్స్ ప్రాజెక్టుకు అనుమతులు ఇచ్చామని తెలిపారు.

**ప్రతి కుటుంబం నుంచి ఒక పారిశ్రామికవేత్త**

'వన్ ఫ్యామిలీవన్ ఎంట్రప్రెన్యూర్' ప్రభుత్వ లక్ష్యమని చంద్రబాబు అన్నారు. ఇందులో భాగంగా రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కులను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే 138 ఎంఎస్ఎంఈ పార్కులకు శ్రీకారం చుట్టామని వెల్లడించారు. సామాజిక న్యాయం జరిగినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమని చంద్రబాబు అన్నారు. ప్రతి వర్గానికి న్యాయం జరిగేలా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. బీసీలకు ప్రభుత్వం ఎప్పుడూ పెద్దపీట వేస్తుందని, వడ్డెర్లకు మైనింగ్ లీజులు, గీత కార్మికులకు ఎక్సైజ్ షాపులు కేటాయించామని తెలిపారు. 'నేతన్న సేవలో', 'మత్స్యకారుల సేవలో' వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని చెప్పారు. దశాబ్దాలుగా ఎస్సీలు కోరుతున్న వర్గీకరణను అమలు చేశామని, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఐఐటీ, నీట్ వంటి జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. గురుకులాల్లో డైట్ ఛార్జీలను 10 శాతం పెంచామని, ఇమామ్‌లు, మౌజన్ల గౌరవ వేతనాలను పెంచామని చెప్పారు.

**2029 నాటికి అందరికీ ఇళ్లు**

2029 నాటికి రాష్ట్రంలో అందరికీ ఇళ్లు నిర్మించాలన్నది ప్రభుత్వ లక్ష్యమని చంద్రబాబు తెలిపారు. ప్రభుత్వ భూముల్లో ఎన్నో ఏళ్లుగా నివసిస్తున్న అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్ల పట్టాలు అందిస్తున్నామని చెప్పారు. ఇక, ప్రభుత్వ పాఠశాలలు కేవలం భవనాలు కాదని, పేద పిల్లల భవిష్యత్‌కు పునాదులని సీఎం అన్నారు. అందుకే మౌలిక సదుపాయాలతో ప్రభుత్వ పాఠశాలలను ఆధునిక దేవాలయాలుగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా విద్యార్థులకు పౌష్టికాహారం అందిస్తున్నామని, ప్రభుత్వ పాఠశాలల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను 'ఏపీ షైనింగ్ స్టార్స్'గా ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. మెగా పేరెంట్ టీచర్ మీటింగ్‌ల ద్వారా పిల్లల భవిష్యత్‌లో తల్లిదండ్రులను భాగస్వాములను చేస్తున్నామని తెలిపారు.

**ఆరోగ్యాంధ్రప్రదేశ్ లక్ష్యంగా 'సంజీవని'**

ఆరోగ్యాంధ్రప్రదేశ్ లక్ష్యంతో 'సంజీవని' ప్రాజెక్టును తీసుకొచ్చామని చంద్రబాబు తెలిపారు. త్వరలో రాష్ట్రవ్యాప్తంగా దీనిని అమలు చేస్తామని చెప్పారు. ప్రజలు వైద్యుల వద్దకు వెళ్లే పరిస్థితి కాకుండా, వైద్యులే ప్రజలను సంప్రదించి చికిత్స అందించే విధంగా వ్యవస్థను రూపొందిస్తున్నామని పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఇప్పటివరకు రూ.1,631 కోట్లు చెల్లించి ఆపదలో ఉన్న కుటుంబాలను ఆదుకున్నామని వెల్లడించారు.

**అన్నదాతకు అండగా ప్రభుత్వం**

రైతన్న సంతోషంగా ఉంటేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని చంద్రబాబు అన్నారు. అందుకే రైతులకు ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. పీఎంకిసాన్-అన్నదాత సుఖీభవ కింద ప్రతి రైతుకు ఏడాదికి రూ.20 వేలు అందిస్తున్నామని తెలిపారు. ధాన్యం విక్రయించిన 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నామని చెప్పారు. పొగాకు, కోకో, మామిడి, టమోటా రైతులను మద్దతు ధరతో ఆదుకున్నామని తెలిపారు. పొగాకు రైతులకు రెండేళ్ల పాటు వడ్డీ లేకుండా రూ.50 వేల రుణం అందిస్తున్నామని, క్వింటా పొగాకుకు రూ.1,000 అదనపు ప్రోత్సాహాన్ని నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నామని వెల్లడించారు.

వ్యవసాయంలో డ్రోన్లు, ఏఐ

వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతికతను విస్తృతంగా వినియోగిస్తున్నామని సీఎం తెలిపారు. డ్రోన్లు, ఉపగ్రహ చిత్రాలు, కృత్రిమ మేధస్సు వంటి సాంకేతికతలను వ్యవసాయంలోకి తీసుకొస్తున్నామని చెప్పారు. రాయలసీమను రూ.లక్ష కోట్లతో హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. మదనపల్లెలో త్వరలో హార్టికల్చర్ హబ్‌కు శ్రీకారం చుడతామని, ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. ఆక్వా రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు చెరువులకు యూనిట్ విద్యుత్‌ను రూ.1.50కే అందిస్తున్నామని చంద్రబాబు తెలిపారు.

**సమగ్ర సంక్షేమం.. సమగ్ర అభివృద్ధే లక్ష్యం**

పేదల సంక్షేమం, యువతకు ఉద్యోగాలు, పెట్టుబడుల ఆకర్షణ, సామాజిక న్యాయం, నాణ్యమైన విద్య, అత్యుత్తమ వైద్యం, రైతుల సంక్షేమం——అన్ని రంగాలను సమన్వయం చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే ప్రభుత్వ లక్ష్యమని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

# మోదీ 'సప్తధార'.. యువతే టార్గెట్

(మొదటి పేజీ తరువాయి)

''నేను అందరినీ ఒక ఫేవర్ చేయాలని అడుగుతున్నాను. ఒక గంటా, రెండు గంటల సమయం కేటాయించండి. అది దేశానికి ఎంతో ఉపయోగపడుతుంది. ఆ మాత్రం సమయం దేశాన్ని ఎలా బలోపేతం చేస్తుందా..? అని యువత ఆలోచిస్తూ ఉండొచ్చు. వారి భాగస్వామ్యంతో ప్రతి ఇంట్లో జనాభా గణనకు ఒక అనుకూల వాతావరణం ఏర్పడేందుకు అవకాశం ఉంటుంది. గణన అంటే లెక్కలన్నీ ఒక దగ్గర రాసుకోవడం కాదు. జనాభా లెక్కల సమయంలో ప్రజలు ఇచ్చే వివరాల ఆధారంగానే జాతీయ విధానాలు, పథకాలు రూపుదిద్దుకుంటాయి. దేశ ప్రగతికి ఆ లెక్కలు సూచీగా ఉంటాయి. అందుకే కచ్చితమైన, స్పష్టమైన సమాచారం ఇవ్వడం అత్యంత కీలకం'' అని మోదీ పేర్కొన్నారు.

అలాగే 'దిమాగీ నక్సల్స్' గురించి మాట్లాడుతూ.. వారిని దేశానికి కొత్త శత్రువులుగా అభివర్ణించారు. ''సంవత్సరాలుగా మావోయిస్టు భావజాలం ఉన్న వ్యక్తులు దేశంలో బలంగా పాతుకుపోయారు. అడవుల్లోని సాయుధ నక్సల్‌స్‌ను నిర్మూలించి, ఆ సంక్షోభం నుంచి దేశాన్ని విముక్తి చేయడంలో ప్రభుత్వం విజయం సాధించింది. సాయుధ నక్సల్స్ కనుమరుగైనా.. 'దిమాగీ నక్సల్స్' మిగిలి ఉన్నారు. వారు ఒక అవకాశం కోసం ఎదురుచూస్తున్నారు. సమాజాన్ని తప్పుడు మార్గంలోకి లాగడానికి వారు కొత్త ఎత్తుగడలు వేస్తున్నారు. మనం వారిని గుర్తించి.. ఏకాకిని చేయాలి'' అని సూచించారు.

తయారీ, వ్యవసాయం, సాంకేతికత, మౌలిక సదుపాయాలు, రక్షణ రంగం, గ్రీన్ అండ్ బ్లూ ఎకానమీ, ఇండియాస్ సాఫ్ట్ పవర్ కోసం 'సప్తధార' రోడ్‌మ్యాప్‌ను మోదీ ప్రకటించారు.

మహిళా బిల్లు ప్రస్తావన..

మహిళా కోటా బిల్లుపై ప్రతిష్టంభన నెలకొన్న నేపథ్యంలో.. తన ప్రసంగంలో దాని ప్రస్తావన తీసుకువచ్చారు. ప్రతిపక్షాలు విభేదాలను పక్కనపెట్టి.. పార్లమెంట్, శాసనసభల్లో మహిళలకు 33% రిజర్వేషన్ కల్పించేందుకు సహకరించాలని కోరారు.

**హాజరు కానీ ఖర్గే, రాహుల్ గాంధీ..**

స్వాతంత్ర్య వేడుకల్లో ఈసారి కూడా లోక్‌సభ, రాజ్యసభల్లో విపక్ష నేతలు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే హాజరుకాలేదు. సీటింగ్, ఇతర ప్రొటోకాల్స్ వారి పదవులకు అనుగుణంగా ఉండటం లేదని కాంగ్రెస్ గతంలో ఆరోపించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే వారు వరుసగా రెండోసారి గైర్హాజరయ్యారు.

ఎర్రకోటపై నుంచి 'సప్త ధార'లు

భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోట మీద త్రివర్ణ పతాకాన్ని ఎగరేసిన ప్రధాని మోదీ .. అనంతరం జాతిని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా దేశ ప్రగతి కోసం ' సప్తధార ' రోడ్ మ్యాప్‌ను ప్రకటించారు. గత ఐదు నుంచి ఏడు దశాబ్దాల్లో సాధించలేని దానిని ఈ ఏడు ధారల సాయంతో వచ్చే ఐదు నుంచి ఏడు సంవత్సరాల్లో సాధిస్తామని, దేశాన్ని సరికొత్త శిఖరాలకు తీసుకెళ్తామని ప్రధాని మోదీ వెల్లడించారు.

సప్తధార శక్తి సామర్థ్యాలతో దేశాన్ని నూతన శిఖరాలకు తీసుకెళ్తామన్న ప్రధాని.. భారతావనికి నూతన వేగం అందిస్తామని, సరికొత్త లక్ష్యాలను సాధించి, వాటిని అధిగమించేలా శక్తివంతం చేస్తామన్నారు. యువతలో ఉన్న అపార సామర్థ్యాలను దేశ నిర్మాణం కోసం పూర్తిగా వినియోగిస్తామన్నారు. యువత ప్రతిభ, ఉత్సాహం, శక్తిని ఏకం చేసి.. బలమైన, మరింత అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించే దిశగా మళ్లిస్తామని మోదీ ప్రకటించారు. తయారీ రంగం, రైతాంగం, సాంకేతికత, గతి శక్తి, రక్ష శక్తి, గ్రీన్ ఎనర్జీ, సాఫ్ట్ పవర్ అనే ఏడు ధారల సాయంతో దేశాన్ని స్వయం సమృద్ధం చేస్తామన్నారు.

1. తయారీ రంగం: దేశ ప్రగతికి తయారీ రంగాన్ని భారత భవిష్యత్తుకు గ్రోత్ ఇంజిన్‌గా అభివర్ణించిన ప్రధాని మోదీ.. తయారీ రంగానికి ఊతమివ్వాలని పిలుపునిచ్చారు. మనకు విడి భాగాలతోపాటు పూర్తి స్థాయి ఉత్పత్తులు కూడా కావాలన్న ప్రధాని.. ప్రపంచ సప్లయ్ చైన్‌లో భారత్ కేంద్ర బిందువుగా మారాలని పిలుపునిచ్చారు. ఉత్పత్తి ధర, నాణ్యత, పరిమాణంపై దృష్టి సారించాలని, ప్రపంచ స్థాయిలో పోటీతత్వాన్ని సాధించాలని ఆయన ఉత్పత్తిదారులకు సూచించారు. మన ప్యాకేజింగ్ ప్రజలను ఆకట్టుకునేలా ఉండాలని.. మన కచ్చితత్వం మన గుర్తింపుగా మారాలని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు.



2. రైతాంగం: సప్తధారలో రెండో ధారగా వ్యవసాయం, ఆహార శుద్ధి రంగాన్ని ప్రధాని మోదీ అభివర్ణించారు. ఈ దిశలో మనం ముందుకెళ్లాలన్న ప్రధాని.. ఇప్పుడు ప్రపంచ మార్కెట్లు మన రైతులకు తెరిచి ఉన్నాయన్నారు. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల వల్ల అతిపెద్ద మార్కెట్లు సైతం మనకు అందుబాటులోకి వస్తున్నాయని.. మనం వాటిని చేరుకోవాలన్నారు. పొలం నుంచి ఎగుమతి మార్కెట్‌కు మన ఉత్పత్తులను మళ్లించాలన్నారు. మన సంప్రదాయ ఆహారం, మిల్లెట్స్, సుగంధ ద్రవ్యాలు, పండ్లు, కూరగాయలు అంతర్జాతీయ బ్రాండ్లుగా మారాల్సిన అవసరం ఉందన్నారు.

3. టెక్నాలజీ: సప్తధారల్లో మూడోది టెక్నాలజీ, ఆవిష్కరణలు అని ప్రధాని మోదీ తెలిపారు. ప్రస్తుతం డేటా సెంటర్లు, రోబోటిక్స్, సరికొత్త టెక్నాలజీల యుగం నడుస్తోందన్నారు. ఈ టెక్నాలజీల హబ్‌గా భారత్ మారాలని పిలుపునిచ్చారు. యూపీఐని ప్రవేశపెట్టడం ద్వారా మన సామర్థ్యం ఏంటో మనకు తెలిసిందన్నారు. మేడిన్ ఇండియా 6జీ దేశమంతటా చేరాలని లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. యూపీఐ, డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాలో భారత విజయాన్ని ప్రస్తావించిన మోదీ.. నెక్స్ట్ జనరేషన్ కమ్యూనికేషన్ టెక్నాలజీలో మనం మరో పెద్ద అడుగు వేయాల్సిన అవసరం ఉందన్నారు.

4. గతిశక్తి: దేశవ్యాప్తంగా వేగవంతమైన కనెక్టివిటీని పెంపొందించాలన్న ప్రధాని మోదీ.. వ్యాపార రంగానికి ఊతం ఇవ్వడం కోసం కొత్త రహదారులు, ఎక్స్‌ప్రెస్‌వేలు ఏర్పాటుకు ప్రాధాన్యం ఇస్తామన్నారు.

5. రక్ష శక్తి: సప్తధారల్లో రక్షణ కూడా భాగమన్న ప్రధాని.. రక్షణ ఉత్పత్తుల తయారీ, రక్షణ రంగంలో భారత్ స్వయం సమృద్ధి సాధించాలన్నారు. డ్రోన్ టెక్నాలజీ గురించి ప్రత్యేకంగా ప్రస్తావించిన ప్రధాని.. డ్రోన్లు, కౌంటర్ డ్రోన్ టెక్నాలజీ భారత్ మరింత పెట్టుబడులు పెడుతుందన్నారు. 6. గ్రీన్ ఎనర్జీ: గ్రీన్ ఎనర్జీని ఆరో ధారగా పేర్కొన్న ప్రధాని.. దేశంలో కాలుష్యం తగ్గించడం కోసం గ్రీన్ టెక్నాలజీ రంగంలో పెద్ద ఆవిష్కరణలకు పిలుపునిచ్చారు.

7. సాఫ్ట్ పవర్: భారత సాఫ్ట్ పవర్‌ను ఏడో ధారగా ప్రకటించిన ప్రధాని మోదీ.. యోగా, చేతివృత్తులు, సినిమా, యానిమేషన్, గేమింగ్, డిజిటల్ కంటెంట్, సృజనాత్మక రంగాన్ని సాఫ్ట్ పవర్‌కు ఉదాహరణగా పేర్కొన్నారు.

# ఒక గంట సమయం ఇవ్వండి..

**- నాకు ఆ ఫేవర్ చేయండి: యువతను కోరిన మోదీ**



ఎర్రకోట వేదికగా ప్రధాని మోదీ యువత లక్ష్యంగా పలు కార్యక్రమాలను ప్రకటించారు. కోటి మంది యువతకు ఏఐ నైపుణ్యాలలో శిక్షణ ఇస్తామని, పోటీ పరీక్షలకు ఉచిత ఆన్‌లైన్ కోచింగ్ అందిస్తామన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలపై ఉన్న ఆర్థిక భారాన్ని తగ్గించడమే.. ఉచిత కోచింగ్ కార్యక్రమ లక్ష్యమని చెప్పారు. అలాగే ప్రస్తుతం దేశంలో జరుగుతోన్న జనగణన గురించి ప్రస్తావించారు. దానిలో యవత చురుగ్గా పాల్గొనాలని మోదీ పిలుపునిచ్చారు.

''నేను అందరినీ ఒక ఫేవర్ చేయాలని అడుగుతున్నాను. ఒక గంటా, రెండు గంటల సమయం కేటాయించండి. అది దేశానికి ఎంతో ఉపయోగపడుతుంది. ఆ మాత్రం సమయం దేశాన్ని ఎలా బలోపేతం చేస్తుందా..? అని యువత ఆలోచిస్తూ ఉండొచ్చు. వారి భాగస్వామ్యంతో ప్రతి ఇంట్లో జనాభా గణనకు ఒక అనుకూల వాతావరణం ఏర్పడేందుకు అవకాశం ఉంటుంది. గణన అంటే లెక్కలన్నీ ఒక దగ్గర రాసుకోవడం కాదు. జనాభా లెక్కల సమయంలో ప్రజలు ఇచ్చే వివరాల ఆధారంగానే జాతీయ విధానాలు, పథకాలు రూపుదిద్దుకుంటాయి. దేశ ప్రగతికి ఆ లెక్కలు సూచీగా ఉంటాయి. అందుకే కచ్చితమైన, స్పష్టమైన సమాచారం ఇవ్వడం అత్యంత కీలకం'' అని మోదీ పేర్కొన్నారు.

అలాగే 'దిమాగీ నక్సల్స్' గురించి మాట్లాడుతూ.. వారిని దేశానికి కొత్త శత్రువులుగా అభివర్ణించారు. ''సంవత్సరాలుగా మావోయిస్టు భావజాలం ఉన్న వ్యక్తులు దేశంలో బలంగా పాతుకుపోయారు. అడవుల్లోని సాయుధ నక్సల్‌స్‌ను నిర్మూలించి, ఆ సంక్షోభం నుంచి దేశాన్ని విముక్తి చేయడంలో ప్రభుత్వం విజయం సాధించింది. సాయుధ నక్సల్స్ కనుమరుగైనా.. 'దిమాగీ నక్సల్స్' మిగిలి ఉన్నారు. వారు ఒక అవకాశం కోసం ఎదురుచూస్తున్నారు. సమాజాన్ని తప్పుడు మార్గంలోకి లాగడానికి వారు కొత్త ఎత్తుగడలు వేస్తున్నారు. మనం వారిని గుర్తించి.. ఏకాకిని చేయాలి'' అని సూచించారు.

తయారీ, వ్యవసాయం, సాంకేతికత, మౌలిక సదుపాయాలు, రక్షణ రంగం, గ్రీన్ అండ్ బ్లూ ఎకానమీ, ఇండియాస్ సాఫ్ట్ పవర్ కోసం 'సప్తధార' రోడ్‌మ్యాప్‌ను మోదీ ప్రకటించారు .

**మహిళా బిల్లు ప్రస్తావన..**

మహిళా కోటా బిల్లుపై ప్రతిష్టంభన నెలకొన్న నేపథ్యంలో.. తన ప్రసంగంలో దాని ప్రస్తావన తీసుకువచ్చారు. ప్రతిపక్షాలు విభేదాలను పక్కనపెట్టి.. పార్లమెంట్, శాసనసభల్లో మహిళలకు 33% రిజర్వేషన్ కల్పించేందుకు సహకరించాలని కోరారు.

**హాజరు కానీ ఖర్గే, రాహుల్ గాంధీ..**

స్వాతంత్ర్య వేడుకల్లో ఈసారి కూడా లోక్‌సభ, రాజ్యసభల్లో విపక్ష నేతలు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే హాజరుకాలేదు. సీటింగ్,

ఇతర ప్రొటోకాల్స్ వారి పదవులకు అనుగుణంగా ఉండటం లేదని కాంగ్రెస్ గతంలో ఆరోపించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే వారు వరుసగా రెండోసారి గైర్హాజరయ్యారు.

## రేపే శబరిమల ఆలయ పునఃప్రారంభం

**కేరళలోని ప్రసిద్ధ శబరిమల అయ్యప్ప ఆలయం ఆదివారం తెరుచుకోనుంది. చింగం మాస పూజల నిమిత్తం ఆలయాన్ని తెరుస్తున్నామని, భక్తులకు సౌకర్యాలు కలిపించేందుకు ట్రావెన్ కోర్ దేవస్థానం బోర్డ్ (టీడీబీ), కేఎస్‌ఆర్‌టీసీ తగిన ఏర్పాట్లు చేస్తున్నాయని అధికారులు తెలిపారు. ఆలయ పూజారి కందరారు బ్రహ్మదత్తన్ సమక్షంలో ఆలయ ప్రధాన పూజారి ప్రసాద్ ఇ.డి.ఆదివారం సాయంత్రం 5 గంటలకు ఆలయాన్ని తెరుస్తారని టీడీబీ ఓ ప్రకటనలో తెలిపింది. మలయాళ నూతన సంవత్సర ఆరంభాన్ని పురస్కరించుకొని ఈనెల 17న ఉదయం 5 గంటల నుంచి భక్తులకు దర్శనం కల్పిస్తారు. చింగం మాస పూజలు ముగిశాక ఆగస్టు 21 రాత్రి 10 గంటలకు ఆలయాన్ని మూసివేసి, తిరిగి ఓనం పండుగ పూజల కోసం ఈనెల 24న తెరుస్తారు.**






## సావర్కర్‌పై వ్యాఖ్యల కేసు.. రాహుల్ గాంధీకి సుప్రీంకోర్టులో ఊరట

**- పరువు నష్టం ఫిర్యాదు, ట్రయల్‌కోర్టు సమన్ల కొట్టివేత**

కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్‌సభలో విపక్ష నాయకుడు రాహుల్ గాంధీకి సుప్రీంకోర్టులో శుక్రవారం ఉపశమనం లభించింది. భారత్ జోడో యాత్ర (2022) సందర్భంగా హిందుత్వ సిద్ధాంత కర్త వినాయక్ దామోదర్ సావర్కర్‌పై వ్యాఖ్యలకు గాను రాహుల్‌పై దాఖలైన పరువు నష్టం కేసు, దానికి సంబంధించి ట్రయల్ కోర్టు జారీ చేసిన సమన్లను జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ శీల్ నాగు ధర్మాసనం కొట్టివేసింది. విపక్షనేతపై విచారణ జరపటానికి చట్టపరమైన అనుమతులను తీసుకోకపోవడమే దీనికి కారణమని పేర్కొంది. సమూహాల మధ్య శత్రుత్వాన్ని రెచ్చగొట్టారంటూ (ఐపీసీ సెక్షన్ 153ఏ ప్రకారం) దాఖలైన కేసుల్లో రాష్ట్ర ప్రభుత్వ అనుమతి తీసుకోవడం (నేరశిక్షాస్మృతి సెక్షన్ 196 కింద) తప్పనిసరి అని ధర్మాసనం పేర్కొంది. అలాంటి అనుమతి తీసుకున్నట్లు పిటిషనర్ తరపు న్యాయవాది కానీ, అదనపు సొలిసిటర్ జనరల్ కానీ తమ అఫిడవిట్‌లో వెల్లడించలేదని తెలిపింది. అందువల్ల రాహుల్ గాంధీపై నమోదైన ఫిర్యాదును, ఆయనకు వ్యతిరేకంగా ట్రయల్ కోర్టు జారీ చేసిన సమన్లనూ కొట్టివేస్తున్నట్లు సుప్రీం ధర్మాసనం వివరించింది.

## ఈ డాక్టర్ 100 కోట్లలో ఒకరు

**రూ.100 కోట్ల ఆస్తులను సమాజానికి విరాళంగా ఇచ్చి పెద్ద మనసు చాటుకున్నారు హిమాచల్‌ప్రదేశ్‌లోని జోల్సప్పార్ గ్రామానికి చెందిన సీనియర్ వైద్యుడు రాజేంద్ర కన్వర్ (77). ఈయన రాష్ట్ర ఆరోగ్య శాఖలో మెడికల్ ఆఫీసర్‌గా 2010లో పదవీ విరమణ చేశారు. రాజేంద్ర కన్వర్ భార్య కృష్ణ కన్వర్ కూడా ప్రభుత్వ ఉద్యోగినే. ఆమె 2020 డిసెంబర్ 6న కన్నుమూశారు. ఆమె మరణానికి ముందే ఈ దంపతులు తమ రూ.100 కోట్ల విలువైన ఆస్తులను సమాజ ప్రయోజనాలకు ఉపయోగించాలని నిర్ణయించుకోవడంతో తాజాగా రాజేంద్ర కన్వర్ గిఫ్ట్ డీడ్ పూర్తి చేశారు. ఈ ఆస్తులను హమీర్‌పుర్‌లోని డాక్టర్ రాధాకృష్ణన్ ప్రభుత్వ వైద్య కళాశాల అవసరాలకు వినియోగించాలని ఆయన ప్రభుత్వానికి సూచించారు. అలాగే మరణానంతరం తన భౌతికకాయాన్ని యువ వైద్యుల అధ్యయనం కోసం దానం చేయాలని నిర్ణయించారు.**





## మూగ సైగలతో మువ్వన్నెల రెపరెపలు

**దేశభక్తిని చాటడానికి మాటలు అవసరం లేదు, మనసుంటే చాలని నిరూపించారు జమ్మూ-కశ్మీర్‌కు చెందిన ముగ్గురు అక్కాచెల్లెళ్లు. భారతదేశపు 'సైలెంట్ విలేజ్'గా పేరుగాంచిన ఓ మారుమూల గ్రామంలో, తమ నిశ్శబ్ద విప్లవంతో మువ్వన్నెల పతాకాన్ని సగర్వంగా ఎగురవేశారు. స్వాతంత్ర్య దినోత్సవ వేళ దేశవ్యాప్తంగా సాగుతోన్న 'హర్ ఘర్ తిరంగా' స్ఫూర్తిని తమ గ్రామానికి సైతం పరిచయం చేసి వార్తల్లో నిలిచారు. జమ్మూ కశ్మీర్‌లోని దోడా జిల్లాలో, సముద్ర మట్టానికి సుమారు 9,150 అడుగుల ఎత్తులో ధడ్కై అనే గ్రామం ఉంది. ఇక్కడి జనాభాలో 90 మందికి పైగా ప్రజలు పుట్టుకతోనే మూగ, చెవుడుతో బాధపడుతున్నారు. ఇదే గ్రామానికి చెందిన రేష్మా బీబీ, పర్వీన్ కౌసర్, సైరా ఖాతూన్ అనే ముగ్గురు మూగ సోదరీమణులు 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో భాగంగా తమ గ్రామంలోని ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరాలని ఆశపడ్డారు. జెండాలు కుట్టడానికి అవసరమైన వస్త్రాన్ని మార్కెట్ నుంచి తీసుకురావాలని తండ్రిని కోరారు. ఆయన వస్త్రం తెచ్చేవరకు ఆహారం తీసుకోబోమని పట్టుబట్టడంతో తండ్రి నగరానికి వెళ్లి తీసుకొచ్చారు. రాత్రింబవళ్లు శ్రమించి 150కి పైగా జెండాలను కుట్టి గ్రామంలోని ప్రతి ఇంటి పైకప్పపై త్రివర్ణ పతాకాలను రెపరెపలాడించారు. నిశ్శబ్ద గ్రామంలో వారు నింపిన ఈ దేశభక్తి రంగులు దేశవ్యాప్తంగా అందరి ప్రశంసలు అందుకుంటున్నాయి.**

# పీవోకేలో పరిస్థితి బాధాకరం: ఒమర్ అబ్దుల్లా



జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక హోదా కల్పించిన ఆర్టికల్ 370 రద్దు గురించి స్వాతంత్ర్య వేడుకల్లో ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ప్రస్తావించారు. ఈ ప్రత్యేక హోదాను కేంద్రం రద్దు చేయకపోయి ఉంటే.. జమ్మూకశ్మీర్‌లో విలీనం అయ్యేందుకు పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ప్రజలు తిరుగుబాటు చేసేవారని అన్నారు.

"1947లో పాకిస్థానీ దురాక్రమణదారులకు వ్యతిరేకంగా కశ్మీర్ ప్రజలు పోరాడారు. ఇప్పుడు సరిహద్దుల్లో పరిస్థితులను చూసినప్పుడు.. మన పూర్వీకులు చెప్పిన మాట నిజమని అర్థమవుతోంది. 'దాడికి దిగాలనుకునేవారికి హెచ్చరిక.. మీకు బుద్ధి చెప్పేందుకు కశ్మీరీలం అయిన మేం సిద్ధంగా ఉన్నాం' అని వారు చెప్పారని గుర్తుచేసుకున్నారు. ప్రస్తుతం పాక్ ఆక్రమిత కశ్మీర్ (POK) లోని ప్రజల పరిస్థితి చూస్తుంటే.. బాధగా ఉంది. రాష్ట్ర హోదా, ప్రత్యేక హోదా రద్దు చేయకపోయి ఉంటే.. తమను తిరిగి జమ్మూకశ్మీర్‌లో విలీనం చేయమని పీఓకే ప్రజలు తిరుగుబాటు చేసేవారని నేను భావిస్తున్నాను. వారికోసం మనం అసెంబ్లీలో సీట్లు ఖాళీగా ఉంచుతున్నాం. ఏదో ఒకరోజు ఆ సీట్లు నిండుతాయన్న ఆశతో ఉన్నాం" అని అబ్దుల్లా అన్నారు. జమ్మూకశ్మీర్‌కు రాష్ట్రహోదా పునరుద్ధరించేవరకు తమ పోరాటం కొనసాగుతుందని చెప్పారు.

భాజపా ఈ వ్యాఖ్యలను ఖండించింది. "ముఖ్యమంత్రి బాధ్యతారాహిత్యంగా మాట్లాడారు. ఈ స్వాతంత్ర్య దినోత్సవం రోజున ఆయన రాజకీయాలు చేస్తున్నారు. భవిష్యత్ ప్రణాళికలు మాట్లాడాల్సిన ఈ వేదికను ఆయన రాజకీయాలకు వాడుకున్నారు" అంటూ జమ్మూకశ్మీర్ అసెంబ్లీలో ప్రతిపక్ష నేత, భాజపా నాయకుడు సునీల్ శర్మ దుయ్యబట్టారు.

## ఇంటర్వ్యూల్లోనే 90 శాతం అవినీతి:



**- రామ్‌దేవ్ బాబా సంచలన వ్యాఖ్యలు**

విద్యార్థుల నిరసనలు, ప్రభుత్వ ఉద్యోగాల నియామక ప్రక్రియపై యోగా గురువు రామ్‌దేవ్ బాబా సంచలన వ్యాఖ్యలు చేశారు. దేశవ్యాప్తంగా పెరుగుతోన్న నిరసనలు, గందరగోళం విద్య, ఉపాధి వ్యవస్థల్లో ఉన్న తీవ్రమైన లోపాలను సూచిస్తున్నాయన్నారు. శనివారం పతంజలి యోగపీఠంలో నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకల్లో భాగంగా రామ్‌దేవ్ మాట్లాడారు.

''పాఠశాలలు, కళాశాలల్లో ఇప్పటికీ కనీస సౌకర్యాలు లేకపోవడంతో విద్యార్థులు వీధుల్లోకి వస్తున్నారు. పేపర్ లీక్ ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఇంటర్వ్యూ సమయంలో 90 శాతం అవినీతి జరుగుతోంది. కులం, మతం, భావజాలం.. వంటి ఆధారంగా కొందరికి అనుకూలంగా వ్యవహరిస్తుండటంతో.. అర్హులైన అభ్యర్థులు నష్టపోతున్నారు. ప్రజాగ్రహం మరిన్ని నిరసనలకు దారితీయకముందే.. వ్యవస్థలను సరిదిద్దుకోవాలి. అవినీతి, అవకతవకల ఆరోపణలను తేలిగ్గా విస్మరించలేం. ఉన్న సమయాన్ని ఉపయోగించుకోవాలి. నిరసనల పేరిట అరాచకాన్ని, హింసను సమర్థించను'' అని రామ్‌దేవ్ పేర్కొన్నారు. అలాగే రాజకీయ పార్టీలకు సూచనలు చేశారు. అధికార, ప్రతిపక్ష పార్టీలు ఒకదాన్ని మరొకటి శత్రువులుగా భావించుకోకూడదన్నారు. ప్రభుత్వం, ప్రతిపక్షంతోపాటు భారత్‌లోని కులాలు వర్గాల మధ్య పరస్పరం గౌరవం ఉండాలని పిలుపునిచ్చారు.

ఇటీవల నీట్ పేపర్ లీక్ వ్యవహారంతో దేశవ్యాప్తంగా విద్యార్థులు తీవ్ర నిరసనలు వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. దాంతో ధర్మేంద్ర ప్రధాన్ విద్యాశాఖ మంత్రి పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. మరోవైపు ఝార్ఖండ్‌లో విద్యార్థులు ఆందోళన బాట పట్టారు. ఉద్యోగ నియామక పరీక్షల్లో అక్రమాలు జరిగాయంటూ వారు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన గళం వినిపిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే రామ్‌దేవ్ బాబా స్పందన వచ్చింది.

## ఉగ్ర సంస్థలతో లింకులు.. బెంగళూరులో వ్యక్తి అరెస్ట్



అఫ్గానిస్థాన్ కేంద్రంగా నడుస్తోన్న ఉగ్రముఠాతో సంబంధం ఉన్న అసఫూల్ మాలిక్ అనే యువకుడిని బెంగళూరు పోలీసులు అరెస్ట్ చేశారు. తెహ్రీక్‌ఎతాలిబన్ పాకిస్థాన్ సభ్యుడితో కలిసి, ఆ సంస్థలో చేరడానికి ప్రయత్నిస్తున్నట్లు గుర్తించారు. అనుమానాస్పద ఆన్‌లైన్ కార్యకలాపాలపై సమాచారం అందడంతో అతడిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం.. పశ్చిమ బెంగాల్‌కు చెందిన అసఫూల్ మాలిక్ అనే వ్యక్తి ఏడాదిగా బెంగళూరులోని జిగాని ప్రాంతంలో ప్రముఖ టెక్ కంపెనీలో సెక్యూరిటీ గార్డుగా పని చేస్తున్నాడు. కొంతకాలంగా అతడు అనుమానాస్పద కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు బొమ్మసంద్ర ఇండస్ట్రియల్ ఏరియాలో గస్తీ నిర్వహిస్తున్న పోలీసులు గుర్తించారు. శుక్రవారం అతడిని అదుపులోకి తీసుకొని విచారించగా ఉగ్రవాద సంస్థలతో లింకులు బయపడ్డాయి. అఫ్గాన్‌కు చెందిన టీటీపి ఉగ్రసంస్థ హ్యాండ్లర్‌తో అతడు తరచూ సంప్రదింపులు జరుపుతున్నాడు. భారత్, పాకిస్థాన్‌లో దాడులకు వారు ప్రణాళికలు రచించినట్లు తెలుస్తోంది. ఇందుకోసం అఫ్గాన్‌కు వెళ్లి..ఉగ్ర సంస్థలో చేరడానికి అతడు సిద్ధమవుతున్నట్లు పోలీసులు గుర్తించారు. పాకిస్థాన్‌లోని ఉగ్ర సంస్థలతో సంబంధాలు ఉన్న ఇద్దరు ఉత్తర్‌ప్రదేశ్ వ్యక్తులను కూడా అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

## అది మా గొంతును అణచివేసే ప్రయత్నమే – అభిజీత్ దీప్కే



**కాక్రోచ్ జనతా పార్టీ అధికారిక ఇన్‌స్టాగ్రామ్ ఖాతా శనివారం ఉదయం కొద్దిసేపు నిలిచిపోయింది. స్వాతంత్ర్య దినోత్సవం రోజున తమ గొంతును అణచివేసే ప్రయత్నం జరిగిందని ఆ పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే ఆరోపించారు. ఉదయం 6.16 గంటలకు ఖాతా తొలగించారని ఎక్స్‌లో ఆయన పోస్టు చేశారు. 6.45 గంటలకు ఖాతాను పునరుద్ధరించినట్లు మరో పోస్టులో తెలిపారు. ఇలాంటి చర్యలకు తాము బయపడమని దీప్కే పేర్కొన్నారు. తమను అడ్డుకోవాలనుకునేవారు స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఎంచుకోవడం సిగ్గుచేటని విమర్శించారు. ప్రధాని మోదీ ఎర్రకోట నుంచి జాతినుద్దేశించి ప్రసంగించడానికి ముందు ఈ ఘటన చోటుచేసుకోవడం గమనార్హం.**

**"స్కూల్ ఠీక్ కరో" ప్రారంభం**

**దేశవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి ఏ పార్టీ అధికారంలో ఉన్నా మారడం లేదని దీప్కే అన్నారు. మహారాష్ట్రలోని హింగోలి జిల్లాలోని తన సొంత గ్రామమైన సంతుక్ పింప్రీ నుంచి "స్కూల్ ఠీక్ కరో" ప్రచారాన్ని ఆయన ప్రారంభించారు. పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనపై తల్లిదండ్రులు, గ్రామస్థులు, సర్పంచ్‌లు సామాజిక తనిఖీలు చేసి నిలదీయాల్సిన సమయం వచ్చిందని పిలుపునిచ్చారు. భారీ ప్రచారాలకు ఖర్చు చేసే డబ్బును గ్రామీణ పాఠశాలలు, విద్యార్థుల కోసం వెచ్చిస్తే మరింత ప్రయోజనం ఉంటుందని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమం కోసం తాము బృందాలను ఏర్పాటు చేశామని, వారు గ్రామాలను సందర్శించి ప్రజల్లో చైతన్యం తీసుకువస్తారని తెలిపారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 80 ఏళ్లు అవుతున్నా గ్రామీణ విద్యార్థులు పాఠశాలల్లో కనీస సౌకర్యాల కోసం ఇంకా ఎదురుచూసే పరిస్థితి**



## ఆధునిక సాగుకు
# శాటిలైట్ సాయం

పంటలకు సంబంధించి విస్తీర్ణ పటాల రూపకల్పన, దిగుబడి, నష్టాలపై నికర అంచనాలను అందించడంలో ఉపగ్రహ సాంకేతికతకు సాటి లేదు. ఇది రైతు నుంచి విధాన నిర్ణేతల వరకు సమాచారాన్నీ, కొత్త పరిజ్ఞానాలను అందించి, సరైన నిర్ణయాలు తీసుకోవడానికి సాయపడుతుంది. మన దేశంలో చిన్న కమతాల్లో విభిన్న వాతావరణ పరిస్థితుల్లో సాగుచేసే రైతులకు ఉపగ్రహ సాంకేతికత ఎంతో ఉపయోగకరం. అందుకని, ఈ పరిజ్ఞానంలో స్వయంసమృద్ధి అవసరం.

గత దశాబ్దంలో సాగులో ఉపగ్రహ సాంకేతికత వినియోగం బాగా పెరిగింది. భవిష్యత్తులోనూ పెరుగుతూనే ఉంటుంది. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన, ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చర్ ఇన్ఫర్మేషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్, మధ్యప్రదేశ్ అగ్రి జీఐఎస్, పశ్చిమ బెంగాల్‌లోని బంగ్లా సస్య బీమా యోజన వంటివి పెద్దఎత్తున ఉపగ్రహ సాంకేతికతను వినియోగించుకుంటున్నాయి. అంతరిక్ష సంస్థలు నిరంతరం కొత్త ఉపగ్రహాలను ప్రయోగిస్తున్నాయి, కొత్త డేటాసెట్‌లను సృష్టిస్తున్నాయి. సాంకేతిక సంస్థలు డేటా విశ్లేషణ కోసం ఓపెన్ సోర్స్ ప్లాట్‌ఫారమ్‌లను అందిస్తున్నాయి. ఫలితంగా, ఇటీవలి సంవత్సరాలలో వ్యవసాయం వేగంగా డిజిటల్ పరివర్తన చెందుతోంది. ఈ ఉపగ్రహ సాంకేతికత సృష్టి, వినియోగంలో భారత్ స్వావలంబన సాధించడం తప్పనిసరి.

### విదేశీ ఉపగ్రహాలే దిక్కు

ఐరోపా అంతరిక్ష సంస్థ భూపరిశీలన కోసం ప్రయోగించిన సెంటినెల్స్ ఉపగ్రహాలు మధ్యస్థాయి రిజల్యూషన్‌తో కూడిన చిత్రాలను అందిస్తున్నాయి. అవి ఉచితంగా అందుబాటులో ఉండటంతో వాటిపైనే ఆధారపడుతున్నాం. ఇవి పంట భూముల సాధారణ మ్యాపింగ్, పర్యవేక్షణ కోసం సుమారు 80శాతం డేటాను అందిస్తున్నాయి. దీని తర్వాత అమెరికా లాండ్‌శాట్ ఉపగ్రహ డేటా, భారతీయ ఉపగ్రహాల డేటాను ఉపయోగిస్తున్నాం. హై, వెరీ-హై రిజల్యూషన్ చిత్రాలు, డేటా కోసం విదేశీ ఉపగ్రహాల మీద ఎక్కువగా ఆధారపడక తప్పడం లేదు. వాతావరణ మార్పులకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి, పంటలలో దీర్ఘకాలిక మార్పులను గుర్తించడానికి తక్కువ రిజల్యూషన్ ఉపగ్రహ చిత్రాలైనా సరిపోతాయి. అయినా, వీటి విషయంలోనూ అంతర్జాతీయ డేటాపైనే ఎక్కువగా ఆధారపడుతున్నాం. ఉపగ్రహ చిత్రాలతోపాటు ఉష్ణోగ్రత, తేమ, గాలి వేగం, సౌర వికిరణం వంటి వాతావరణ సమాచారం (డేటాసెట్), ఆకు వైశాల్యం, పంట ఉష్ణోగ్రత, పంటలు గ్రహించే సౌర వికిరణం వంటి కొన్ని జీవసంబంధ డేటాసెట్‌లు పంట ఆరోగ్యాన్ని అంచనా వేయడానికి, దిగుబడి మోడలింగ్‌కు ఉపకరిస్తాయి. ఈ డేటాసెట్‌లు విదేశీ ఉపగ్రహాల నుంచే లభిస్తున్నాయి. కొన్ని సందర్భాల్లో ఇస్రో వంటి దేశీయ వనరుల నుంచి లభించే డేటాను వాడుతున్నారు. డిజిటల్ వ్యవసాయానికి ప్రాథమిక అవసరమైన పొలాల ప్రాదేశిక లొకేషన్ సమాచారం కోసం కూడా విదేశీ నావిగేషన్ ఉపగ్రహాలే దిక్కవుతున్నాయి. గూగుల్ ఎర్త్ ఇంజిన్ ఉపగ్రహ డేటా విశ్లేషణ కోసం అత్యంత ప్రజాదరణ పొందిన ప్లాట్‌ఫారమ్. దీనిపై ఆధారపడేవారే ఎక్కువ. కొన్ని అగ్రిటెక్ కంపెనీలు మాత్రం ఉపగ్రహ డేటా విశ్లేషణ, జీఐఎస్ అప్లికేషన్ల కోసం సొంత ప్లాట్‌ఫారమ్‌లను నిర్మించుకున్నాయి.

విదేశీ అంతరిక్ష సాంకేతికతపై అతిగా ఆధారపడటం ఏ దేశానికీ మంచిదికాదు. కాబట్టి, పూర్తిగా స్వదేశీ ఉపగ్రహాల డేటాసెట్‌ల వాడకమే మనకు ప్రాధాన్యం కావాలి. కానీ, కొన్ని సమస్యల వల్ల స్వదేశీ ఉపగ్రహ సమాచార వినియోగం చాలా తక్కువగా ఉంది. ప్రస్తుతం అందుబాటులో ఉన్న డేటా నాణ్యతను, లభ్యతను గణనీయంగా మెరుగుపరచడం తక్షణావసరం. 1988 నుంచి అనేక భారతీయ ఉపగ్రహాలు సేకరించిన సమాచారాన్ని భారీఎత్తున నిల్వచేసినా, దాన్ని వినియోగార్హంగా మార్చకపోవడం పెద్ద సమస్య. దీనివల్ల ఆ డేటాసెట్లు పనికిరావడం లేదు. అమెరికన్ లాండ్‌శాట్ ఉపగ్రహాల సమాచారం ప్రపంచవ్యాప్తంగా విస్తృతంగా వాడకంలో ఉంది. ఇస్రో దీన్ని స్ఫూర్తిగా తీసుకుని దీర్ఘకాలం నుంచి సేకరించిన డేటాసెట్‌లను మన సేద్యానికి అనువుగా అందుబాటులోకి తీసుకురావాలి. ఇందుకు విద్యాసంస్థలు, డేటాసైన్స్ ఏజెన్సీలు, అంతర్జాతీయ నిపుణులతో కలిసి పనిచేయాలి. 2022లో ప్రయోగించిన రిశాట్ 1ఏ ఉపగ్రహం ఆకాశం మేఘావృతమైన పరిస్థితుల్లోనూ భూఉపరితల చిత్రాలను తీయగలదు. ఈ చిత్రాల కోసం ఐరోపా సెంటినెల్ ఉపగ్రహాలపై ఆధారపడటాన్ని తగ్గించే అవకాశమున్నా, రిశాట్ ఉపగ్రహ చిత్రాలను ఇప్పటికీ చాలా తక్కువగానే వినియోగిస్తున్నారు. ఈ పరిస్థితి మారాలి. పంటల మ్యాపింగ్, ఆరోగ్య పర్యవేక్షణ వంటి అప్లికేషన్లకు రిశాట్ 1ఏ ఉపగ్రహ డేటాను పూర్తిస్థాయిలో వాడుకోవాలి. ఈ శాటిలైట్ జీవితకాలం ఇప్పటికే సగం పూర్తయినందున ఇకనైనా త్వరపడాలి. ఇస్రో వంటి ప్రభుత్వ సైన్స్, టెక్నాలజీ ఏజెన్సీల వెబ్‌పోర్టల్‌లలో అందుబాటులో ఉంచిన డేటాను సేద్య రంగం అవసరాలను తీర్చడానికి అనుకూలంగా మార్చాలి.

### డిజిటల్ వ్యవసాయానికి...

ఉపగ్రహ డేటా కోసం విదేశీ వనరులపై అధికంగా ఆధారపడటం మనల్ని భౌగోళిక రాజకీయ సమస్యలకు గురిచేస్తుంది, డిజిటల్ వ్యవసాయాన్ని సాధించాలనే మన ప్రయత్నాలకు ఆటంకం కలిగిస్తుంది. ఉపగ్రహ సాంకేతికతకు డిమాండ్ వేగంగా పెరుగుతోందన్న సంగతి తెలిసిందే. కాబట్టి, కొత్త ఉపగ్రహాలను ప్రయోగించి, అదనపు డేటాసెట్‌లను సేకరించి, రైతులకు అందించేముందు, ప్రస్తుతం అందుబాటులో ఉన్న స్వదేశీ డేటా నాణ్యతను, లభ్యతను మెరుగుపరచడానికి ప్రయత్నించాలి. లేనిపక్షంలో అంతరిక్ష సాంకేతికత వినియోగంలో స్వయంసమృద్ధి సాధించడం కష్టం. సామాజిక ప్రయోజనాల కోసం భారత్ తన అంతరిక్ష కార్యక్రమాన్ని దశాబ్దాల క్రితమే చేపట్టినా, లక్ష్యానికి ఆమడ దూరంలోనే ఉండటం విచారకరం.



# ప్రజాస్వామ్యం పునరుద్ధరణ

**రాజ్యాంగబద్ధ ప్రజాస్వామిక సమాజంలో వీధి నిరసన న్యాయసమ్మతమేనా? ఎన్నికలలో పోటీచేయడానికే ప్రాధాన్యమివ్వడం కాకుండా శాంతియుత, ప్రజాస్వామిక ప్రతిఘటనే ప్రతిపక్షాల పురోగతికి సరైన మార్గమని నేను ఇదే కాలమ్‌లో చేసిన వాదనకు ప్రతిస్పందనగా పలువురు నాకు ఆ ప్రశ్న వేశారు. భారతీయ జనతా పార్టీ ఐటీ సెల్ చీఫ్, దర్బారీ మీడియా యాంకర్–ఇన్–చీఫ్, అధికార పార్టీని సమర్థించే విద్యావేత్తలు నా వాదనపై ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు. ఆ వాదన ప్రజాస్వామ్య వ్యతిరేకమని, రాజ్యాంగ విరుద్ధమని, జాతి–వ్యతిరేకమని తప్పుపట్టారు. అసాధారణంగా జరిగిన యువజనుల నిరసన పాలక పార్టీ వర్గాలకు కలిగించిన నిరుత్సాహం నుంచే ఆ విమర్శలు వచ్చాయనేది స్పష్టం. ప్రజల్లో ప్రగాఢంగా ఉన్న భయసంకోచాలకు తెరదించిన అపూర్వ ప్రజా నిరసన అది. నా వాదనపై వచ్చిన విమర్శల్లో నిజాయితీ లోపించింది. విమర్శకులు చాలా తెలివిగా, తమకు అనుకూలంగా నా వాదనలోని 'శాంతియుత, ప్రజాస్వామిక' అనే పదబంధాన్ని విస్మరించారు. ప్రజల్లో విభేదాలు సృష్టించి, మత సామరస్యాన్ని దెబ్బతీసిన రథయాత్రతో అధికారానికి వచ్చినవారు, న్యాయ, రాజ్యాంగ నియమాలను ఉల్లంఘించినవారు వ్యవస్థలను గౌరవించడం గురించి ఉపన్యాసాలు ఇవ్వడం ప్రారంభించారు. రిజర్వేషన్లను వ్యతిరేకించినవారు, సామాజిక న్యాయ భావననే అంగీకరించనివారు స్వతంత్ర భారతదేశంలో పౌర శాసనోల్లంఘనకు వ్యతిరేకంగా అంబేడ్కర్ చేసిన వాదనలను ఉటంకిస్తున్నారు.**

వాళ్ల విమర్శలు ఇలా ఉన్నాయి: ఒక ప్రజాస్వామిక వ్యవస్థలో ఒక సమస్యను, ఎన్నికైన ప్రజాప్రతినిధులను విస్మరించి, రాజ్యాంగ సంస్థలను ఉపేక్షించి, వీధి నిరసన ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లేందుకు ప్రజలను సమీకరించడం సమర్థనీయమేనా? సమస్యలు, వివాదాలను పరిష్కరించుకునేందుకు రాజ్యాంగ సంస్థలను గౌరవించవలసిన అవసరం లేదా? వీధి నిరసనలు అంటే మూకస్వామ్యాన్ని స్వాగతించడం కాదా? మూకస్వామ్యం ప్రబలమయితే నిర్ణయాలు సహేతుకంగా తీసుకోవడం ఎలా సాధ్యమవుతుంది? మూకస్వామ్యం అరాచకానికి దారితీసి రాజ్యాంగబద్ధ పాలనను అసాధ్యం చేయదా? ఇది సమాజంలోని అణగారిన వర్గాల శ్రేయస్సుకు ఎలా దోహదం చేస్తుంది? ఈ ప్రశ్నలు నిరపాయకరమైనవిగా కనిపిస్తున్నాయి. అయితే వాటిలో లోపాలు ఉన్నాయి. రాజ్యాంగబద్ధ ప్రజాస్వామ్యంలో సంస్థలు సక్రమంగా పనిచేస్తాయనే సునిశ్చిత విశ్వాసంతోనే ఆ ప్రశ్నలు వేయడం జరిగింది. రాజ్యాంగబద్ధ ప్రజాస్వామ్యంలో సంస్థలు, వ్యవస్థలు సక్రమంగా ఉంటాయనేది ఒక మిథ్య. సమీకృతమైన ప్రజలు ఉన్మాద హంతక మూకలు కారు. ఒక ఉమ్మడి లక్ష్యంతో అనియతంగా సమావేశమైన జన బాహుళ్యమది. అలిఖిత నైతిక నియమావళి వారి ప్రవర్తనను నిర్దేశిస్తుంది. దీనిని మరింత వివరంగా చూద్దాం.

ఆధునిక ప్రజాస్వామ్యాలు ప్రారంభంకాక ముందు లేదా వాటి తొలిదశలో ప్రజా సమూహాలు అందరికీ ఆమోదయోగ్యమైన, అప్పటికే సంప్రదాయపరంగా ఉన్న హక్కులను, పద్ధతులను అనుసరించేవని చరిత్రకారులు వివరించారు. 18వ శతాబ్దిలో ఇంగ్లాండ్‌లోని పెట్టుబడిదారీ వ్యవస్థకు వ్యతిరేకంగా అప్పటి ప్రజలు లాభాపేక్షలేని 'నైతిక ఆర్థిక వ్యవస్థ'ను (మోరల్ ఎకానమీ) కోరుకున్నారని ఈపీ థాంప్సన్ వివరించారు. సమష్టి శ్రేయస్సుకు భంగం కలగని రీతిలో ప్రజలు తమ ఆర్థిక, సామాజిక జీవితంలో వ్యవహరించేవారని ఆయన పేర్కొన్నారు. కాబట్టి, పాలనలో ప్రజల భాగస్వామ్యం అన్న భావనను ఉదారవాద ప్రజాస్వామ్యం కొత్తగా ఆవిష్కరించలేదు. సుదీర్ఘకాలంగా ఆచరణలో ఉన్న అసెంబ్లీలు, పిటిషన్లు, ప్రజాసమూహాల ఉమ్మడి నిరసన మొదలైన పద్ధతులను ఆధునిక ప్రజాస్వామ్యాలే వ్యవస్థీకృతం చేశాయి. అందువల్ల, ప్రజాప్రతిఘటన లేదా 'కలహాశీల రాజకీయాల'ను ఆధునిక ప్రజాస్వామ్యాలు రూపుమాపలేవు. ప్రజాస్వామ్యం పనిచేసే తీరుతెన్నులలో అవి అంతర్భాగాలు. జవాబుదారీతనంతో కూడిన క్రమబద్ధమైన ప్రజాస్వామిక ఆచరణతో పాటు క్రమపద్ధతిలో లేని సామాన్య ప్రజల ఉమ్మడి కార్యాచరణ కూడా పనిచేసే ప్రజాస్వామ్య సజీవ లక్షణం. నిరసన ప్రదర్శనలు, సమ్మెలు, ధర్నాలు, బాయ్‌కాట్‌లు, శాసనోల్లంఘన మొదలైన అనియత పద్ధతుల రూపేణా తమ డిమాండ్లను ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళ్లేందుకు సామాన్య పౌరులు ప్రయత్నిస్తుంటారు. ప్రజా ఉద్యమాలు ప్రజాస్వామిక వైఫల్యానికి చిహ్నాలు కావని పశ్చిమ యూరోప్‌లో గత అయిదు శతాబ్దాల కాలంలో సామాన్య ప్రజల ఉమ్మడి కార్యాచరణను నిశితంగా అధ్యయనం చేసిన చార్లెస్ టిల్లీ అనే చరిత్రకారుడు అభిప్రాయపడ్డారు. ప్రజాఉద్యమాలు వాస్తవానికి ప్రజాస్వామిక పాలన పరిణామ క్రమంలో ఉద్భవించినవేనని ఆయన అన్నారు. అవి వ్యవస్థ పట్ల శత్రుపూర్వకమైనవి కావు. ప్రజా నిరసనలు తరచూ వ్యవస్థాగత సంస్కరణలకు దారితీస్తాయి. వ్యవస్థల సానుకూల ప్రతిస్పందన ప్రజలు మరింతగా సంఘటితమయ్యేందుకు ఉద్దీపన అవుతుందని చార్లెస్ టిల్లీ నిర్ధారించారు.

గ్లోబల్ సౌత్ (ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా) ప్రజాస్వామిక వ్యవస్థల్లో ప్రజాసమీకరణల ప్రత్యేక పాత్రను గుర్తించడం చాలా ముఖ్యం. 20వ శతాబ్దంలో వలసపాలన నుంచి విముక్తమైన చాలా దేశాలు ఉదారవాద ప్రజాస్వామ్యాన్ని అనుసరించాయి. అయితే చాలా దేశాలలో ఆ పాలనా పద్ధతులు ప్రభావశీలంగా అమలయేందుకు అవసరమైన సంస్థాగత ప్రాతిపదికలు బలహీనమైనవి. భారత్ లాంటి ప్రజాస్వామిక సమాజంలో ప్రజా ఉద్యమాలు, నిరసనలు సంస్థాగత లోపాలు, లొసుగులను అధిగమించేందుకు దోహదం చేస్తున్నాయి. భారత్‌లో పెద్ద ఎత్తున ప్రజ్వరిల్లే ప్రజా నిరసనలు సంస్థాగత వైఫల్యాలకు అత్యవసర ప్రతిస్పందనలు కావని, భారత ప్రజాస్వామ్య తార్కికతలో అవి అంతర్భాగాలని దీపేశ్ చక్రవర్తి అన్నారు. సమస్యల పరిష్కారానికి రాజ్య వ్యవస్థపై ఒత్తిడి తెచ్చేందుకు మూకుమ్మడి నిరసనలు అనేవి ప్రభావశీలంగా పనిచేస్తున్నాయి, సందేహం లేదు. అసమానతల సమాజంలో ప్రజా నిరసనలు ప్రజాస్వామ్య పరిపుష్టికి తోడ్పడతాయని, అవి ప్రజాస్వామ్యానికి ప్రతికూలతలు కావని భారత్, బ్రెజిల్, దక్షిణాఫ్రికాలలో ప్రజా ఉద్యమాలను తులనాత్మకంగా అధ్యయనం చేసిన పాట్రిక్ హెల్లర్ అభిప్రాయపడ్డారు.

న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద పోటెత్తిన యువజనుల నిరసన అసాధారణ నేపథ్యాన్ని మనం అంగీకరించాలి. వర్తమాన భారతదేశం సాధారణంగా పనిచేస్తున్న ప్రజాస్వామ్యం కాదు. ప్రజాస్వామిక జవాబుదారీతనం, ప్రతిస్పందనాత్మక స్వభావం కనిపించని కాలమిది. అవధులు లేని సంపూర్ణ అధికారాలకు పాలకులు ఆరాటపడుతున్నారు. తమ విధానాలపై ప్రజల అభిప్రాయాలను అలక్ష్యం చేస్తున్నారు. ప్రధాన స్రవంతి మీడియా ప్రభుత్వానికి పూర్తి విధేయత చూపుతోంది. పాలనపై విమర్శలకు ప్రాధాన్యమివ్వడం లేదు. అలాగే రాజ్యాంగబద్ధ సంస్థలూ అధికారపక్షం రాజకీయ ప్రయోజనాలకే ప్రాధాన్యమిస్తున్నాయి. అవి అంతకంతకూ స్వతంత్ర ప్రతిపత్తిని కోల్పోతున్నాయి. భిన్నాభిప్రాయాల వ్యక్తీకరణకు స్వేచ్ఛ కొరవడుతోంది. ప్రతిపక్షాలను రూపు మాపేందుకు రాజ్యాధికారాలు దుర్వినియోగమవుతున్నాయి. ఎన్నికలు జరుగుతున్నాయి కానీ, అవి ఇంకెంత మాత్రం ప్రజల సంకల్పానికి తార్కాణాలుగా లేవు. ఎన్నికల బరిలోకి దిగిన అన్ని పక్షాలకు సమానావకాశాలు లభించడం లేదు. న్యాయవ్యవస్థ రాజ్యాంగ నిబంధనలను అమలు పరచలేకపోతోంది. అధికారపక్షం ప్రయోజనాలకు అనుకూలంగా వ్యవహరిస్తూ రాజ్యాంగ ప్రమాణాలను పాటించడం లేదు. ఇటువంటి పరిస్థితులలో వీధులలో ప్రజలను సమీకరించి, నిరసన తెలపడమే ప్రజా ఆకాంక్షలను వ్యక్తం చేసేందుకు లభ్యమవుతున్న ఏకైక మార్గం. వీధి నిరసనలు న్యాయబద్ధమైనవి, ప్రజాస్వామ్యయుతమైనవి, సమర్థనీయమైనవి. జంతర్ మంతర్ వద్ద యువజనుల ధర్నా అందుకొక పరిపూర్ణ దృష్టాంతం. తమ డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లేందుకు శాంతియుత నిరసన మార్గాన్ని ఎంచుకున్నందుకు ఆ యువజనులకు మనం కృతజ్ఞతలు చెప్పాలి. వారి నిరసన వ్యవస్థపై తిరుగుబాటు కాదు. ప్రజాస్వామిక రాజకీయాలలో విశ్వాసాన్ని అది పునరుజ్జీవింపజేసింది. ఆ యువ ఉద్యమకారులు ప్రజాస్వామ్యానికి హాని చేయలేదు. ప్రజాస్వామ్యాన్ని వారు పునరుద్ధరించారు.

# అంతర్జాతీయ చట్టాలకు తూట్లు

**పదేళ్ల క్రితం అంతర్జాతీయ న్యాయస్థానం కీలక తీర్పు ఇచ్చింది. దాదాపు మొత్తం దక్షిణ చైనా సముద్రంపై చైనాకు చట్టపరమైన హక్కేమీ లేదని తేల్చిచెప్పింది. కానీ చైనా దాన్ని తోసిపుచ్చింది. ఆ తీర్పును గౌరవించాలంటూ అమెరికా, బ్రిటన్, ఈయూతోపాటు పద్నాలుగు దేశాలు ఇటీవల సంయుక్త ప్రకటన విడుదల చేశాయి. కానీ, పాశ్చాత్య దేశాలు తరచూ అంతర్జాతీయ చట్టాలను విస్మరిస్తూ... ఇతరులు పాటించాలని ఎందుకు పట్టుబడుతున్నాయి? ఇది భారతీయుల మదిలోనూ నలుగుతున్న ముఖ్యమైన ప్రశ్న.అమెరికా, బ్రిటన్‌లు 2003లో ఇరాక్‌పై జరిపిన దండయాత్రను గమనిస్తే- ఉగ్రవాదాన్ని అణచివేయడం ప్రపంచశాంతిని పరిరక్షించడం అనే సాకులు చెబుతూ, ఐరాస అనుమతి లేకుండానే ఆ దాడిని ప్రారంభించారు. ఫలితంగా, లక్షలాది మంది ఇరాక్ పౌరులు మరణించారు, దేశం నాశనమైంది. అయినప్పటికీ, దీనిపై ఎటువంటి అంతర్జాతీయ విచారణ, సామూహిక ఖండన జరగలేదు. తర్వాత 2011లో పౌరులను కాపాడాలనే నెపంతో నాటో దేశాలు లిబియాపై దాడులు చేశాయి. అక్కడ ఆనాటి గఢాఫీ ప్రభుత్వం కూలిపోయే వరకు అవి కొనసాగాయి. ఒకప్పుడు ఆఫ్రికాలో అత్యంత అభివృద్ధి చెందిన దేశంగా ఉన్న లిబియా నేడు విభిన్న**




**సాయుధ వర్గాల చేతిలో విఫల రాజ్యంగా మిగిలింది. అయినాసరే, లిబియా విషయంలో అంతర్జాతీయ కోర్టు జోక్యం చేసుకోలేదు. అలాగే సిరియా ప్రభుత్వ అనుమతి లేకుండానే ఇన్నాళ్లూ అమెరికన్ దళాలు అక్కడున్నాయి, చమురు క్షేత్రాలనూ నియంత్రించాయి. ఏ కోర్టూ దీన్ని ప్రశ్నించలేదు.**

### నియమాలను విధించేది ఎవరు?

అమెరికా, ఈయూ, ఐరాస తరచూ 'నియమాల ఆధారిత అంతర్జాతీయ వ్యవస్థ' ఉండాలంటాయి. అందరూ ఒకే చట్టాలను పాటించాలని ఇది సూచిస్తుంది. కానీ, వాస్తవంలో రెండు రకాల నియమాలు ఉన్నట్లు కనిపిస్తోంది. బలహీన దేశాలు గీత దాటితే ఆంక్షలు, సైనిక జోక్యం, విచారణలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. శక్తిమంతమైన దేశాలకు, ముఖ్యంగా అమెరికాకు మరో రకమైన నియమాలు ఉన్నట్లుంది. ఈ దేశాలు తీసుకునే చర్యలను ఉగ్రవాద వ్యతిరేక పోరాటంగానో, ప్రజాస్వామ్య వ్యాప్తి ప్రయత్నంగానో చిత్రిస్తారు. అదే బాటలో చైనా వివాదాస్పద జలాలు తనవేనని ప్రకటించుకుంటోంది. దీని గురించి ఇండియా నిశితంగా పట్టించుకోవాలి. ఎందుకంటే, ప్రపంచశక్తిగా ఎదుగుతున్న భారత్‌కు దక్షిణ చైనా సముద్రంలో స్పష్టమైన ప్రయోజనాలున్నాయి. భారతీయ వాణిజ్య రవాణా మార్గాలు ఈ జలాల గుండానే వెళ్తాయి. ఈ సముద్రం విషయంలో పాశ్చాత్య దేశాల వైఖరిని ఇండియా గమనించాలి. అవి అంతర్జాతీయ చట్టాలను ఇతరులకు కఠినంగా, తమకు ఉదారంగా వర్తింపజేసుకుంటున్నాయి. ఇలాంటి ద్వంద్వ వైఖరి వల్లే... బీజింగ్ దక్షిణ చైనా సముద్రం విషయంలో అంతర్జాతీయ చట్టాన్ని పాటించాలనే పాశ్చాత్య దేశాల పిలుపునకు విశ్వసనీయత తగ్గుతోంది. అలాగని చైనా చర్యలను ఏమాత్రం సమర్థించలేం. చైనా 2016నాటి అంతర్జాతీయ కోర్టు తీర్పును పాటించాల్సిందే. అది కృత్రిమ ద్వీపాల నుంచి సైనిక దళాలను తొలగించాలి, మత్స్యకారులను వేధించడం ఆపాలి.

దక్షిణ చైనా సముద్రంలో డ్రాగన్ కృత్రిమ దీవులను నిర్మించి, వాటిని సైనిక స్థావరాలుగా మార్చడం, పొరుగు దేశాల మత్స్యకారుల పడవలను అడ్డుకోవడం వంటి కార్యకలాపాలకు పాల్పడుతోంది. ఈ చర్యలు అంతర్జాతీయ చట్టాన్ని ఉల్లంఘించడమే కాకుండా, లక్షలాది మంది జీవనోపాధిని దెబ్బతీస్తున్నాయి. పాశ్చాత్య దేశాలకు ఈ సముద్రంలో అంతర్జాతీయ చట్టాన్ని కాపాడాలనే చిత్తశుద్ధి నిజంగానే ఉంటే, ముందు అవి ఐరాస సముద్రచట్ట ఒప్పందాన్ని ఆమోదించాలి. అమెరికా తాను పూర్తిగా ఆమోదించని నియమాలను ఇతరులు పాటించాలని కోరుతుండటం వల్లే సమస్య వస్తోంది. ఫిలిప్పీన్స్, వియత్నాం, ఇండోనేసియా వంటి వర్ధమాన దేశాలు చైనా వంటి బలమైన శక్తుల నుంచి రక్షణ కోసం అంతర్జాతీయ చట్టాలను ఆశ్రయిస్తాయి. కానీ శక్తిమంతమైన దేశాలు ఈ చట్టాలను ఉద్దేశపూర్వకంగా ఉల్లంఘిస్తూ వాటిని బలహీనపరుస్తున్నాయి.

### పాశ్చాత్య దేశాలను ప్రశ్నించాలి

భారత్ బలమైనదే కానీ, సైనిక బలంతోనే తన ప్రయోజనాలను నెరవేర్చుకోగలిగినంత శక్తిమంతమైనది కాదు. కాబట్టి భారత్‌కు అందరూ ఆచరించే న్యాయబద్ధమైన అంతర్జాతీయ చట్టం కావాలి. ఈ చట్టం కేవలం రాజకీయ శక్తి సాధనంగా మారిపోతే, అది తన అధికారాన్ని కోల్పోతుంది. కాబట్టి భారత్ కూడా 2016నాటి తీర్పునకు మద్దతు ఇవ్వాలి. ఆగ్నేయాసియా దేశాల పక్షాన నిలబడాలి. పాశ్చాత్య దేశాలను ప్రశ్నించాలి. అంతర్జాతీయ చట్టం నిజంగానే ముఖ్యమైతే, ఇరాక్ తదితర దండయాత్రల సమయంలో దాన్ని ఎందుకు విస్మరించారు? ఆ ప్రశ్నకు సంతృప్తికరమైన సమాధానం వచ్చేవరకు, అంతర్జాతీయ చట్టాన్ని పాటించాలనే పాశ్చాత్య దేశాల పిలుపు చైనాకే కాదు, ప్రపంచంలోని చాలా దేశాలకు అర్థరహితంగానే అనిపిస్తుంది!

# పుత్రోత్సాహము తండ్రికి...

**నాన్న- ఒక విచిత్రమైన జీవి. బాలుడిగా, భర్తగా మొదలయ్యే సర్దుబాటు విద్యాసాధన- వృద్ధుడయ్యేసరికి 'కళాప్రపూర్ణత'ను ప్రసాదిస్తుంది. పెళ్లికి భారీగా కొనుగోలు చేసిన రంగురంగుల పట్టుచీరల మధ్యలో- ఓ మూలకు ఒదిగిపోయే సాదాసీదా ఉదారంగు అంచు మల్లుపంచె- నాన్న! ఘుమఘుమల వేడివేడి బిరియానీల వరుసలో చివరెక్కడో ఒద్దికగా సర్దుకుపోయే చల్లని 'చెల్లని' పెరుగన్నం- నాన్న! 'కరగనిదే కొవ్వొత్తికి కాంతి ఎలా పుడుతుంది? మరగనిదే నీరు ఎలా మబ్బు రూపుకడుతుంది?' అనే ప్రపంచపదుల్లోని సినారె సిద్ధాంతాన్ని అనునిత్యం అనుష్ఠించే మహర్షి - నాన్న! పిల్లల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపేందుకు కరిగి మరిగి తరిగే నిరంతర శ్రామికుడు తండ్రి. నాన్నంటే- కొడుకు దూరమయ్యాడని, పొగిలిపొగిలి ఏడ్చిన దశరథ మహారాజు! శకుంతలను అత్తారింటికి పంపిస్తూ 'ఓ లేడికూనల్లారా! మీ చెలియ ఏగుచుండె' అంటూ కన్నీరు మున్నీరైన కణ్వముని! నాన్నంటే- శివుడి ఆకలి గుర్తొచ్చి 'ఆకలి తోడ నీకడుపున ఆరడి అచ్చట! చూడలేక నీ ఆకలి తీర్చలేక కడుపారడి ఇచ్చట' అంటూ తడి ఆరిన కళ్లలోంచి రక్తకన్నీరు కార్చిన భక్తకన్నప్ప! నాన్నంటే- రెండక్షరాలు కాదు, తొలిరోజు కొత్తపలకపై దిద్దిన ఓనమాలు. పిల్లల భవితవ్యపు హామీపత్రంపై ఆకుపచ్చని చేవ్రాలు!**

ఒక లాలన, ఒక దీవెన కలగలిస్తే అమ్మానాన్న! మొదటిది తేటతెల్లం. రెండోది గుంభనం. గారం అమ్మది, గాంభీర్యం నాన్నది. గారానికి వైశాల్యం, గాంభీర్యానికి లోతూ ఎక్కువ. మనిషికి బొజ్జ ముందు, వెన్నెముక వెనకాల కదా! కాబట్టి బొజ్జనింపే అమ్మకిచ్చే విలువ నిరంతరం శ్రమించి కుటుంబాన్ని పోషించే నాన్నకు దక్కదు. తనను తాను పట్టించుకోవడం చేతకాని నాన్నను కవులూ పెద్దగా పట్టించుకోలేదు. తనికెళ్ల భరణి పుణ్యమా అని పనసకర్ల ప్రకాష్ నాయుడి కవిత మన చెవిదాకా చేరిందికాని వాస్తవానికి కవిత్వంలోనూ 'నాన్నెందుకో బాగా వెనకబడ్డాడు'! పొట్టి బుడంకాయలాంటి బాల్యం రద్దీలో తప్పిపోరాదని తమ భుజాలపైకి ఎత్తుకున్న నాన్నలు మనకు తెలుసు. గుడిగంట అందలేదని బిక్కమొహం వేస్తే అమాంతం లేపి గంట కొట్టించి, సంతోషాన్ని పంచిన నాన్నలు మనకు తెలుసు. తాడెత్తు మనుషుల తలల మీదుగా మూలవిరాట్టును దర్శింపచేసినప్పుడు మురిసిపోయే మనకు తెలియందల్లా మనం ఇంతసేపూ ఉన్నదే దేవుడి భుజాలమీద అని! అది ఆ దేవుడికే తెలుసు!

అమ్మ జన్మదాత. నాన్న జీవదాత. పిల్లలు తండ్రి నుంచి సంస్కారాన్ని, ఆత్మాభిమానాన్ని, ఆభిజాత్యాన్ని అలవర్చుకుంటారని నిరూపించిన గొప్ప కావ్యం జాషువా 'పిరదౌసి'. ముఖ్యంగా ఆడపిల్లల్లో ఇది ఎక్కువ. 'నిక్కమ్ముగ తండ్రి చాయ గల కన్యలు ధన్యులుపో వసుంధరన్' అన్నాడు వసుచరిత్రలో భట్టుమూర్తి. దానికి 'ఎలక్ట్రా కాంప్లెక్స్' కారణమన్నాడు ఫ్రాయిడ్. 'చేయి పట్టి నాన్న నడక నేర్పినదే తెలుసుగాని, తన యాత్రకు శ్రీకారం చుడుతున్నది'... గ్రహించని కొడుకులే ఎక్కువ ఈ రోజుల్లో. ఇప్పట్లాగే సొంత కొడుకు శనీశ్వరుడు సూర్యుడికి 'సన్‌స్ట్రోక్'ను చవిచూపించాడన్నాయి పురాణాలు. ఈ నేపథ్యంలో భారతదేశపు తొలి ప్రైవేట్ రాకెట్ 'విక్రమ్ 1' సాధించిన అద్భుత విజయంలో ఆ పల్లకీని మోసిన ఒక బోయీ పవన్ కుమార్ సందేశం హృదయాన్ని కదిలించింది.



అనంత జనశక్తి
జనం కోసమే మా అక్షరం
ఆదివారం | అనంతపురం | 16.08.2026 | 01

## ఐ.అండ్.పీఆర్ డిఐపిఆర్ఓ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**-జాతీయ పతాకావిష్కరణ చేసిన డిఐపిఆర్ఓ ఏ.బాలకొండయ్య**

అనంతపురం, ఆగస్టు 15 :అనంత జనశక్తి న్యూస్

-అనంతపురం నగరంలోని ఆదిమూర్తినగర్ లో ఉన్న ఐ.అండ్. పీఆర్ డిఐపిఆర్ఓ కార్యాలయంలో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఐ.అండ్.పీఆర్ డిఐపిఆర్ఓ ఏ.బాలకొండయ్య జాతీయ పతాకావిష్కరణ చేసి.. జాతీయ గీతాలాపన చేశారు. అనంతరం కార్యాలయం అధికారులు, సిబ్బందితో గ్రూప్ ఫోటో దిగారు.ఈ కార్యక్రమంలో డిపిఆర్ఓ ప్రభాకర్, పిఆర్ఓ వి.



సూర్యనారాయణ రెడ్డి, ఏపిఆర్ఓ ఫక్రుద్దీన్, సీనియర్ అసిస్టెంట్ ప్రభావతి, కార్యాలయం సిబ్బంది చాంద్ భాష, సుహాసిని, కోటి, తాజుద్దీన్, భాస్కర్, కాసీం, నజీర్, రాజారావు, అమ్మన్ని, శైలజ, గంగ పాల్గొన్నారు

# మీ భవిష్యత్ లక్ష్యాలు దేశానికి ఉపయోగపడాలి



**- స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపు**
**- రామగిరి మండలంలో విద్యార్థులతో కలిసి వేడుకల్లో పాల్గొన్న సునీత**
**- పేరూరు జడ్.పి, నసనకోట ఎంజెపీ గురుకుల పాఠశాల సందర్శన**
**- విద్యార్థుల్లో క్రమశిక్షణ, దేశ భక్తి చాలా అవసరమన్న ఎమ్మెల్యే సునీత**

అనంతపురం ఆగస్ట్ 15, అనంత జనశక్తి న్యూస్

విద్యార్థులు నిర్దేశించుకునే భవిష్యత్ లక్ష్యాలు.. మనదేశానికి ఉపయోగపడేలా ఉండాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. రామగిరి మండలంలో జరిగిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. ముందుగా వెంకటాపురంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి వేడుకలు నిర్వహించుకున్నారు. జాతీయ జెండాలను అందజేస్తూ.. స్వాతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను గురించి వారికి వివరించారు. అనంతరం జాతీయ స్థాయి స్వారో డే సందర్భంగా కాకినాడ అటవీశాఖ వారు నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో వెంకటాపురం గ్రామానికి చెందిన మహేష్‌గంగమ్మ కుమారుడైన యశ్వంత్ 8వ స్థానం సాధించారు. ఈనేపథ్యంలో వారు ఎమ్మెల్యే సునీతను కలవగా.. విద్యార్థితో పాటు తల్లి దండ్రులను కూడా అభినందించారు. అనంతరం రామగిరి మండలం పేరూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. పాఠశాల చైర్మన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు 100 మీటర్ల జాతీయ జెండాతో ఎమ్మెల్యే సునీతకు స్వాగతం పలికారు. అనంతరం ఆమె జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మండల విద్యాధికారి శ్రీనివాసులు, ప్రధానోపాధ్యాయులు అరవింద్, ఇతర నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. 2025 26 విద్యా సంవత్సరానికి గాను పాఠశాలలో మొదటి మూడు స్థానాలు మార్కులు సంపాదించిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు తన సొంత నిధులతో నగదు బహుమతులను ఎమ్మెల్యే సునీత చేతుల మీదుగా అందజేశారు. విద్యార్థులందరికీ పెన్నులు, బుక్కులు పంపిణీ చేశారు. అనంతరం మధ్యాహ్నం భోజన పథకాన్ని పరిశీలించి పిల్లలకు స్వయంగా తానే భోజనం వడ్డించారు.



ఆ తర్వాత నసనకోట ఎంజేపీ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలను సందర్శించారు. ఎన్.సి.సి విద్యార్థులు ఘన స్వాగతం పలుకుతూ కళాశాల ప్రాంగణంలోకి ఆహ్వానించారు. అక్కడ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న అనంతరం.. విద్యార్థుల తల్లిదండ్రులతో ముచ్చటించారు. మీ పిల్లల భవిష్యత్తు కోసమే ఇక్కడ ఈ పాఠశాల నిర్మించామని.. ఇక్కడ ఏమైనా లోపాలుంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.
కొత్తగా ఏర్పాటైన జూనియర్ కళాశాలకు అవసరమైన డ్రైనేజీ, మరుగుదొడ్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు. పాఠశాల గదులు, వంటశాలను సందర్శించారు. విద్యార్థుల కోసం ఆమె బజ్జీలు వేశారు. విద్యార్థులకు భోజనం వడ్డిస్తూ.. తాను కూడా రుచి చూశారు. మెను ప్రకారం కచ్చితంగా విద్యార్థులకు భోజనం అందాలన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సునీత విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు.
ఎందరో మహనీయుల త్యాగాలు, పోరాటాల ఫలితంగానే మనకు స్వాతంత్రం వచ్చిందని.. వారిని ఎప్పటికీ మరువకూడదన్నారు. విద్యార్థులు, యువత చేతుల్లోనే మన దేశ భవిష్యత్తు ఉందని.. మీ కోసం ప్రభుత్వం ఎన్నో సౌకర్యాలు కల్పిస్తోందని.. వాటిని సద్వినియోగం చేసుకుని ముందుకెళ్లాలన్నారు. మీరు ఎంచుకునే లక్ష్యాలు మీ భవిష్యత్ కోసం మాత్రమే కాకుండా దేశానికి ఉపయోగపడేలా ఉండాలన్నారు. బాగా చదవడం, క్రమశిక్షణతో జీవించడం, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను గౌరవించడం అనేది
మనకు ప్రాథమిక సూత్రాలు కావాలన్నారు. కులం, మతం, ప్రాంతం, భాష అనే భేదాలకు అవకాశం లేకుండా మనం మెలగాలన్నారు. దేశం కోసం ఎంతో కొంత మనం సేవ చేయాలన్నది మీకు ఇప్పటి నుంచే మనసులో బలంగా నాటుకుపోవాలని ఎమ్మెల్యే సునీత సూచించారు...

## కలెక్టరేట్ లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**- జాతీయ పతాకావిష్కరణ చేసిన జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**

అనంతపురం, ఆగస్టు 15 :అనంత జనశక్తి న్యూస్



అనంతపురం కలెక్టరేట్ ప్రాంగణంలో 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ జాతీయ పతాకావిష్కరణ చేసి.. జాతీయ గీతాలాపన చేశారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అంతకుముందు అందరితో కలిసి జిల్లా కలెక్టర్ వందే మాతరం ఆలపించారు. ఆ తరువాత జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, అసిస్టెంట్ కలెక్టర్, డిఆర్ఓ, తదితరులు జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. గత 10 నెలల కాలంగా జిల్లా అధికారులు, కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది అందరూ బాగా పనిచేశారని వారి సేవలను కొనియాడారు. ఆ తరువాత అధికారులు, సిబ్బందితో జిల్లా కలెక్టర్ గ్రూప్ ఫోటో దిగారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, అసిస్టెంట్ కలెక్టర్ సుయాశ్ కుమార్, డిఆర్ఓ ఏ.మాలోల, ట్రెజరీ డిడి రమణయ్య, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు వసంతలత, రియాజుద్దీన్, యుగేశ్వరిదేవి, కలెక్టరేట్ ఏఓ అలెగ్జాండర్, డిఎస్ఓ శోభారాణి, ఎన్నికల విభాగం డిప్యూటీ తహసిల్దార్ కనకరాజ్, కలెక్టరేట్ కార్యాలయం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





## అర్బన్ బ్యాంక్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**- జాతీయ జెండా ఆవిష్కరించిన చైర్మన్ జె.ఎల్. మురళీధర్**

అనంతపురం, ఆగస్టు 15:అనంత జనశక్తి న్యూస్

80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని అనంతపురంలోని శ్రీకృష్ణదేవరాయ భవన్‌లోని అర్బన్ బ్యాంక్ ప్రాంగణంలో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. అర్బన్ బ్యాంక్ చైర్మన్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు జె.ఎల్. మురళీధర్ జాతీయ జెండాను ఆవిష్కరించి జాతికి వందనం చేశారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు.ఈ సందర్భంగా మురళీధర్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడానికి మహనీయులు చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. దేశ అభివృద్ధిలో ప్రతి పౌరుడు తన బాధ్యతను నిజాయితీగా నిర్వర్తించాలని, యువత దేశభక్తి, క్రమశిక్షణ, సేవాభావంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ప్రజలకు అర్బన్ బ్యాంక్ అందిస్తున్న సేవలను మరింత విస్తరించి, పారదర్శకమైన బ్యాంకింగ్ సేవలు అందించడమే తమ లక్ష్యమని తెలిపారు. సమాజ అభివృద్ధిలో బ్యాంకులు కీలక పాత్ర పోషిస్తాయని, ఖాతాదారుల విశ్వాసమే తమకు ప్రధాన బలమని పేర్కొన్నారు.స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దేశం మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని, ప్రతి భారతీయుడు దేశ గౌరవాన్ని ప్రపంచవ్యాప్తంగా మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు కృషి చేయాలని మురళీధర్ ఆకాంక్షించారు. అనంతరం పాల్గొన్న వారికి మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్లు చింతల భాస్కర్, జంగం శెట్టి రామాంజినేయులు, డైరెక్టర్లు బావిగడ్డ రమణయ్య, కృష్ణకుమార్, మాగిశెట్టి చంద్రశేఖర్, గోల్డ్ భాష, వెంకటాద్రి, రోళ్ల భాస్కర్, సుబ్రమణ్యం, అనీల్ నాయుడు, సీఈఓ నవీన్ కుమార్, మేనేజర్లు మేఘన, ఖాజా, సతీష్, రాధ, హేమా, బ్యాంక్ సిబ్బంది, ఖాతాదారులు పాల్గొన్నారు.

# జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం



**- పయ్యావుల కేశవ్**
**- రైతు సంక్షేమం, సాగునీరు, పరిశ్రమలు, ఉపాధికి ప్రాధాన్యం**

అనంతపురం, ఆగస్టు 15:అనంత జనశక్తి న్యూస్

అనంతపురం జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి బాటలో నడిపించేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం అనంతపురం నగరంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో ఘనంగా నిర్వహించారు. మంత్రి పయ్యావుల కేశవ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాలాపన అనంతరం పోలీస్ దళాల పరేడ్‌ను పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనీయులు చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల వల్లే నేడు స్వేచ్ఛను అనుభవిస్తున్నామని, వారి ఆశయాలకు అనుగుణంగా దేశ అభివృద్ధికి కృషి చేయడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. అనంతపురం జిల్లాకు చెందిన పప్పూరు రామాచార్యులు, కైప సుబ్రమణ్య శర్మ, గుత్తి కేశవ పిళ్లై, ఐదుకల్లు సదాశివన్, గుత్తి రామకృష్ణ తదితర స్వాతంత్ర్య సమరయోధులను ఈ సందర్భంగా స్మరించారు.ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణం దిశగా వేగంగా అడుగులు వేస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్లుగా భావించి ముందుకు సాగుతోందని చెప్పారు.

**రైతాంగానికి అండగా ప్రభుత్వం**

కరువుతో నిత్యం పోరాడే అనంతపురం జిల్లా రైతాంగానికి అండగా నిలవడమే ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని మంత్రి స్పష్టం చేశారు. ప్రతి పొలానికి నీరు అందించాలనే లక్ష్యంతో హంద్రీనీవా సుజల స్రవంతి ప్రాజెక్టు సామర్థ్యాన్ని రూ.3,850 కోట్లతో రెట్టింపు చేశామని తెలిపారు. రాగులపాడు పంప్‌హౌస్ వద్ద 6 నుంచి 12 మోటార్లు పనిచేసేలా చేసి రికార్డు స్థాయిలో 52 టీఎంసీలకు పైగా నీటిని జిల్లాకు తీసుకువచ్చామని చెప్పారు.తుంగభద్ర డ్యామ్ గేటు కొట్టుకుపోయిన సమయంలో ప్రభుత్వం తక్షణమే స్పందించి పంటలను కాపాడిందన్నారు. డ్యామ్‌లోని మొత్తం 33 గేట్లను ఒకే సీజన్‌లో మార్చి ప్రాజెక్టును బలోపేతం చేశామని తెలిపారు. హెచ్‌ఎల్‌సీ కాలువకు రూ.34 కోట్లతో అత్యవసర పనులు చేపట్టామని చెప్పారు. చెరువుల ఫీడర్ ఛానళ్ల పునరుద్ధరణకు రూ.149 కోట్లతో 209 చెరువుల్లో పనులు చేపట్టినట్లు వెల్లడించారు.

**పరిశ్రమలతో వేలాది ఉద్యోగాలు**

జిల్లాలో యువతకు స్థానికంగానే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు పరిశ్రమల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని మంత్రి తెలిపారు. పరిశ్రమల కోసం 1,537 ఎకరాల ల్యాండ్ బ్యాంక్ సిద్ధంగా ఉందన్నారు. ప్రతి నియోజకవర్గంలో MSME పార్క్ ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామని చెప్పారు.కళ్యాణదుర్గం పరిధిలోని తిమ్మసముద్రం వద్ద ఏవియేషన్, స్పేస్ టెక్నాలజీ రంగాలకు చెందిన పరిశ్రమలు ఏర్పాటు కానున్నాయని తెలిపారు. జిల్లాలో ఈ ఏడాది 2 వేలకు పైగా సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు ఏర్పాటై 7 వేల మందికి పైగా ఉపాధి లభించిందన్నారు. పరిశ్రమలకు మరింత పెట్టుబడులను ఆకర్షించేందుకు అక్టోబర్ 23న అనంతపురం జేఎన్‌టీయూలో పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్ 2026 రీజినల్ కాన్ఫరెన్స్ నిర్వహించనున్నట్లు తెలిపారు.

**సంక్షేమ పథకాల అమలు**

కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్6 సంక్షేమ పథకాల ద్వారా పేద, బలహీన వర్గాలకు అండగా నిలుస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. జిల్లాలో ప్రతి నెల 2.77 లక్షల మంది పింఛన్‌దారులకు సుమారు రూ.125 కోట్ల పింఛన్లు అందిస్తున్నామని తెలిపారు. తల్లికి వందనం పథకం కింద 3.45 లక్షల మంది విద్యార్థులకు రూ.517 కోట్ల మేర ఆర్థిక సహాయం అందించామన్నారు.అన్నదాత సుఖీభవపీఎం కిసాన్ కింద 2.75 లక్షల మంది రైతులకు రూ.189 కోట్లు జమ చేశామని, స్త్రీశక్తి పథకం కింద మహిళలు, బాలికలు, ట్రాన్స్‌జెండర్లు, దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నామని తెలిపారు. నేతన్న సేవ కింద చేనేత కుటుంబాలకు ఏడాదికి రూ.25 వేల ఆర్థిక సహాయం, ఆటో డ్రైవర్లకు రూ.15 వేల సాయం అందిస్తున్నామని చెప్పారు. పేదల కోసం జిల్లాలో 11 అన్న క్యాంటీన్లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

**రోడ్లు, తాగునీరు, విద్యుత్‌కు ప్రాధాన్యం**

జిల్లాలో గుంతలు లేని రహదారులే లక్ష్యంగా రూ.83 కోట్లతో రహదారి మరమ్మతులు చేపడుతున్నామని మంత్రి తెలిపారు. రోడ్లు, వంతెనలు, ఇతర మౌలిక వసతుల కోసం రూ.227 కోట్లతో పనులు చేపట్టామని చెప్పారు. ప్రతి గ్రామంలో సిమెంట్ రోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.జల్ జీవన్ మిషన్ కింద రూ.254 కోట్లతో 798 పనులు చేపట్టి 3.62 లక్షల ఇళ్లకు కుళాయి కనెక్షన్లు అందించామని చెప్పారు. విద్యుత్ వ్యవస్థలో పాత వైర్లు, స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లను మార్చేందుకు ఆర్డీఎస్ఎస్ పథకం కింద పనులు చేపడుతున్నామని, రైతులకు 9 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ అందిస్తున్నామని తెలిపారు.యువతకు ఉపాధి కల్పనలో భాగంగా జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా 27 వేల మందికి శిక్షణ ఇచ్చి 5,375 మందికి ఉద్యోగాలు కల్పించామని చెప్పారు. జాబ్ మేళాల ద్వారా మరో 10 వేల మందికి పైగా ఉపాధి అవకాశాలు కల్పించామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్, జిల్లా ఎస్పీ పి. జగదీష్, జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్, అసిస్టెంట్ కలెక్టర్ సుయాశ్ కుమార్, డీఆర్వో ఏ. మాలోల, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

## పాఠశాలలో అర్ధాంతరంగా ఆగిపోయిన మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి

శెట్టూరు ఆగస్టు 15 అనంత జనశక్తి న్యూస్

కళ్యాణదుర్గం నియోజకవర్గంలో మేమందిస్తున్న సేవల్లో విద్యాభివృద్ధి కే తొలి ప్రాధాన్యతనిస్తున్నామని ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్అన్నారు. ఇందులో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల కష్టాలను గుర్తించి, వారికి స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించేందుకు ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ (Infinity Charitable Trust)చైర్మన్ బద్దే నాయక్ ముందుకొచ్చింది. శెట్టూరు మండలం లీగదీర్ల పల్లి ప్రాథమిక పాఠశాలలో గత కొంతకాలంగా అర్ధాంతరంగా నిలిచిపోయిన మరుగుదొడ్ల (టాయిలెట్స్ ) నిర్మాణాన్ని ట్రస్ట్ బాధ్యతగా తీసుకుని విజయవంతంగా పూర్తి చేసింది.కేవలం లీగదీర్ల పల్లి పాఠశాలకే పరిమితం కాకుండా, శెట్టూరు మండల పరిధిలోని పలు పాఠశాలల్లో నిధుల లేమి తదితర కారణాలతో ఆగిపోయిన మరుగుదొడ్ల నిర్మాణాలను సైతం ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ పూర్తి చేసింది. పాఠశాలల్లో మరుగుదొడ్లు లేక విద్యార్థులు, ముఖ్యంగా బాలికలు పడుతున్న ఇబ్బందులను తొలగించాలన్న ట్రస్ట్ సంకల్పం పట్ల సర్వత్రా ప్రశంసలువ్యక్తమవుతున్నాయి.విద్యార్థుల పట్ల ట్రస్ట్ చూపిన ఈ ఉదార స్వభావానికి కృతజ్ఞతగా, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా లీగదీర్ల పల్లి గ్రామస్తులు, ఉపాధ్యాయులు ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సేవా కార్యక్రమాలను ముందుండి నడిపించిన ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ ని గ్రామ ప్రజల సమక్షంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ, ఉపాధ్యాయులు మారెప్ప శాలువాతో ఘనంగా సత్కరించి తమ ఆత్మీయతను చాటుకున్నారు.ప్రభుత్వ పాఠశాలల మౌలిక సదుపాయాల కల్పనలో దాతలు, స్వచ్ఛంద సంస్థలు ఇలా ముందుకు రావడం సమాజానికి ఎంతో ఆదర్శనీయమని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. ఈ సత్కార కార్యక్రమంలో ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# టీడీపీ జిల్లా కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ.

పుట్టపర్తి రూరల్ ఆగష్టు అనంత జన శక్తి న్యూస్.

శ్రీసత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం ముందు జిల్లా నాయకులు కార్యకర్తలు జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి హాజరయ్యారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దార్శనిక నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందన్నారు. ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి, యువతకు ఉపాధి అవకాశాలు, మహిళా సాధికారత, రైతు సంక్షేమం వంటి అంశాలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.ప్రజలకు పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన సుపరిపాలన అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి హనుమప్ప, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక




కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఎల్ఐసీ నరసింహులు, కాళహస్తి ఆలయ కమిటీ సభ్యులు లక్ష్మీనారాయణ,అంబులెన్స్ రమేష్, టీడీపీ కన్వీనర్ విజయకుమార్ ,గంగన్న ,గంగాధర్ నాయుడు,టీడీపీ నాయకులు, సుధాకర్, మారుతి, బీడిపల్లి రాము కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**- జాతీయ పతాకం ఎగురవేసి 80 వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన ఎస్పీ**

**అనంతపురం ఆగస్టు 15, అనంత జనశక్తి న్యూస్**



దేశం కోసం పోరాడి ప్రాణ త్యాగం చేసిన మహనీయుల ఆశయాలను స్ఫూర్తిగా చేసుకుని విధుల్లో పునరంకితమై ప్రజలకు మెరుగైన సేవలు అందిద్దామని జిల్లా ఎస్పీ పి.జగదీష్ పిలుపునిచ్చారు. 80 వ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని ఆయన శనివారం జిల్లా ఎస్పీ గారి క్యాంపు కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి స్వీట్స్ పంచిపెట్టారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనీయులు ప్రాణాలు త్యాగం చేశారని గుర్తు చేశారు. త్యాగధనుల ఆశయాలు కొనసాగిద్దామన్నారు. దేశ భక్తి, జాతీయ సమైక్యత కోసం అహర్నిశలు పాటు పడదామన్నారు. ఈకార్యక్రమంలో ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాస్ బాషా, ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి, ఆర్ ఐ మధు, ఎస్పీ సి.సి ఆంజనేయ ప్రసాద్ మరియు జిల్లా స్పెషల్ బ్రాంచి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీసు కార్యాలయంలో 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**- జాతీయ పతాకం ఎగురవేసిన అదనపు ఎస్పీ**

**అనంతపురం ఆగస్టు 15 అనంత జనశక్తి న్యూస్**

జిల్లా పోలీసు కార్యాలయంలో ఈరోజు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు అదనపు ఎస్పీ ఎం.నాగభూషణం ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం సిబ్బందికి స్వీట్స్ పంచి పెట్టి 80 వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనీయులు ప్రాణాలు త్యాగం చేశారని తెలిపారు. త్యాగధనుల ఆశయాలు కొనసాగిద్దామన్నారు. దేశ భక్తి, జాతీయ సమైక్యత కోసం అహర్నిశలు పాటు పడదామన్నారు. ఈకార్యక్రమంలో ఆర్ ఐ పవన్ కుమార్ మరియు పలువురు ఎస్సైలు, ఆర్ ఎస్ ఐ లు, జిల్లా పోలీసు కార్యాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ విద్యుత్ లైన్ మాన్ అవార్డుకు ఎంపికైన లింగప్ప



**శెట్టూరు ఆగస్టు 15. అనంత జనశక్తి న్యూస్**

లక్ష్మంపల్లి గ్రామంలో విద్యుత్ లైన్ మెన్ గా పనిచేస్తున్న లింగప్ప ఆగస్టు 15వ తేదీ విడుదల చేసిన ఉత్తమ లైన్మెన్ జాబితాలో స్థానం సంపాదించి. శనివారం అవార్డు తీసుకోవడం జరిగింది తాను ఉద్యోగంలో చేరి నాలుగు సంవత్సరాలు అయిందని ఈ నాలుగు సంవత్సరాలు ప్రజలకు ఎల్లవేళలా విద్యుత్ సమస్యలు లేకుండా నిరంతరాయంగా సేవలు అందించిన కారణంగా మరియు ఎక్కడ విద్యుత్ బిల్లుల బకాయిలు లేకుండా వసూలు చేసినందుకుగాను ఈరోజు తనకి ఈ బెస్ట్ లైన్ మాన్ అవార్డు ఇవ్వడం జరిగిందని ఇందుకు కారణమైన పంచాయితీలోని ప్రతి ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు

# విద్యార్థుల శారీరక నైపుణ్యాలకు వాసుదేవ చేయూత

**- రాంనగర్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లలిత.**

**ధర్మవరం ఆగస్టు 15, అనంత జనశక్తి న్యూస్:**

రాంనగర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల అభివృద్ధికి నిరంతరం సహాయ సహకారాలు అందిస్తూ పాఠశాల ప్రాంగణాన్ని జేసీబీతో పరిశుభ్రం చేయించి, విద్యార్థుల కోసం గ్రౌండ్‌ను సిద్ధం చేయించిన వాసుదేవను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు. విద్యార్థుల్లో శారీరక దృఢత్వంతో పాటు క్రీడా నైపుణ్యాలను పెంపొందించాలనే ఉద్దేశంతో వాసుదేవ నిస్వార్థంగా ముందడుగు వేశారు. పాఠశాల ప్రాంగణాన్ని శుభ్రపరిచి, ఆటలకు అనువుగా గ్రౌండ్‌ను తీర్చిదిద్దడం పట్ల పాఠశాల సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని సమాజంలోని ప్రతి ఒక్కరూ ఇలాంటి సహాయ సహకారాలు అందించాలని వారు కోరారు.ఈ సందర్భంగా పాఠశాల తరపున ప్రధానోపాధ్యాయురాలు లలిత, ఉపాధ్యాయులు వెంకటేష్, టిడిపి నాయకులు వాసుదేవ ను చిరు సన్మానంతో అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు శీలా మూర్తి, వంట రమేష్, మనోహర ఆచారి, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# స్వర్ణ శ్రీకాకుళం సాధనే అందరి ధ్యేయం

**- రైతు సంక్షేమం, సాగునీరు, మౌలిక వసతులకు పెద్దపీట: మంత్రి అచ్చెన్నాయుడు**

**శ్రీకాకుళం, ఆగస్టు 15:అనంత జనశక్తి న్యూస్**

సుపరిపాలనతో సంక్షేమానికి స్వర్ణయుగాన్ని తీసుకురావడంతో పాటు శ్రీకాకుళం జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. 2047 నాటికి స్వర్ణ ఆంధ్ర-స్వర్ణ శ్రీకాకుళం లక్ష్యాన్ని సాధించేందుకు ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా పనిచేస్తోందని తెలిపారు.శ్రీకాకుళం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పురుషుల కళాశాల మైదానంలో శనివారం నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మంత్రి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. వారు కన్న కలల భారతదేశ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని పిలుపునిచ్చారు.జిల్లాలో సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన ప్రజలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని మంత్రి తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ల కింద 3,04,352 మందికి ప్రతి నెలా రూ.129.99 కోట్లు అందిస్తున్నామని చెప్పారు. తల్లికి వందనం పథకం కింద 2,54,456 మంది విద్యార్థులకు రూ.381.684 కోట్లు తల్లుల ఖాతాల్లో జమ చేశామని, బడిబయట ఉన్న 8,654 మంది పిల్లలను తిరిగి పాఠశాలల్లో చేర్పించామని వివరించారు.రైతుల ఆదాయాన్ని పెంచడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్న మంత్రి, ఖరీఫ్2026లో ఇప్పటివరకు 1,35,059 హెక్టార్లలో పంటలు సాగయ్యాయని తెలిపారు. అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ కింద 2,79,100 మంది రైతులకు రూ.183.61 కోట్లు జమ చేశామని చెప్పారు. వ్యవసాయ యాంత్రీకరణ, బిందు, తుంపర సేద్యానికి ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు.నాగావళి, వంశధార, బహుదా నదుల జలాలను సమర్థంగా వినియోగించి ప్రతి ఎకరాను సస్యశ్యామలం చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. రూ.641.10 కోట్లతో నేరడి బ్యారేజీ నిర్మాణానికి పరిపాలనా అనుమతులు మంజూరయ్యాయని చెప్పారు. మహేంద్రతనయ ఆఫ్‌షోర్ ప్రాజెక్టు పనులు సుమారు 55 శాతం పూర్తయ్యాయని, 2027 జూన్ నాటికి పూర్తి చేసి 26 వేల ఎకరాలకు సాగునీరు అందించడమే లక్ష్యమని స్పష్టం చేశారు.రహదారుల అభివృద్ధిలో భాగంగా రెండేళ్లలో రూ.240 కోట్లతో 551 కిలోమీటర్ల మేర 3,300 సీసీ రహదారులు, మరో రూ.107 కోట్లతో 104 కిలోమీటర్ల మేర 39 బీటీ రహదారులు పూర్తి చేశామని మంత్రి వివరించారు. మూలపేట గ్రీన్‌ఫీల్డ్ పోర్టు పనులు 76 శాతం పూర్తయ్యాయని, పోర్టు అందుబాటులోకి వస్తే శ్రీకాకుళం ఉత్తరాంధ్ర వాణిజ్య హబ్‌గా ఎదుగుతుందని అన్నారు. పలాస పరిధిలో విమానాశ్రయం ఏర్పాటుకు కూడా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, వేట నిషేధ భృతిగా 16,738 మంది మత్స్యకారులకు రూ.32.38 కోట్లు అందించామని చెప్పారు. 2026 27లో రూ.108.20 కోట్ల పెట్టుబడితో 3,617 ఎంఎస్ఎంఈల ద్వారా 13,313 మందికి ఉపాధి కల్పించినట్లు తెలిపారు. పొందూరు ఖాదీకి జీఐ ట్యాగ్ గుర్తింపు తీసుకురావడంతో పాటు నేత కార్మికులకు రాయితీలు, ఆధునిక మార్కెటింగ్ సదుపాయాలు కల్పిస్తున్నామని చెప్పారు.జలజీవన్ మిషన్ ద్వారా జిల్లాలో రూ.2,077 కోట్లతో 4,286 పనులు మంజూరు కాగా, 1,191 పనులు పూర్తయ్యాయని, 2,38,440 గృహాలకు కుళాయి నీటి సౌకర్యం కల్పించామని మంత్రి వివరించారు."స్వర్ణ ఆంధ్ర@2047-స్వర్ణ శ్రీకాకుళం" కేవలం అభివృద్ధి కార్యక్రమం కాదని, పేదరిక నిర్మూలన, నైపుణ్యం-ఉపాధి, మానవ వనరుల అభివృద్ధి, నీటి భద్రత, రైతు-వ్యవసాయ సాంకేతికత, లాజిస్టిక్స్, శక్తి, ఉత్పత్తి నాణ్యత, స్వచ్ఛ ఆంధ్ర, డీప్‌టెక్ వంటి పది ప్రాధాన్యతా రంగాలపై దృష్టి సారిస్తున్నామని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. 2047 నాటికి శ్రీకాకుళాన్ని పేదరిక రహిత, స్వయం సమృద్ధి, సాంకేతికత ఆధారిత, పెట్టుబడులకు అనుకూల జిల్లాగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు.జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, మీడియా సమష్టిగా కృషి చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, అసిస్టెంట్ కలెక్టర్ హరి ఓం పాండియా, స్థానిక ఎమ్మెల్యే గొండు శంకర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర దిశగా అడుగులు వేద్దాం



**- మంత్రి కందుల దుర్గేష్**

**రాజమహేంద్రవరం ఆర్ట్స్ కళాశాలలో వైభవంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.. జాతీయ జెండాను ఆవిష్కరించి, గౌరవ వందనం స్వీకరించిన మంత్రి దుర్గేష్**

**రాజమహేంద్రవరం: ఆగస్టు 15,అనంత జనశక్తి న్యూస్**

పరాయి పాలన దాస్య శృంఖలాలను తెంచి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను మనకు అపురూప కానుకలుగా అందించిన త్యాగధనులకు కృతజ్ఞతాంజలి ఘటిస్తూ, దేశ సమగ్రతకు, ప్రగతికి ప్రతి ఒక్కరం పునరంకితం కావాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ పిలుపునిచ్చారు .80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలోని ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో మంత్రి కందుల దుర్గేష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అంతకుముందు శకటాల ప్రదర్శనను తిలకించి, పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ తెలుగు సాహితీ, సంస్కృతుల వికాసానికి, సంఘసంస్కరణ ఉద్యమాలకు పట్టుగొమ్మ అయిన తూర్పుగోదావరి జిల్లా దేశ స్వాతంత్ర్యోద్యమంలో ప్రముఖ పాత్ర పోషించిందని, ఎందరో మహనీయుల నేతృత్వంలో జిల్లా ప్రజలు స్వేచ్ఛా సమరంలో కదంతొక్కారని మంత్రి దుర్గేష్ స్మరించుకున్నారు. సుస్థిరాభివృద్ధి లక్ష్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర దిశగా అడుగులు వేస్తున్నాయంటూ.. ప్రజలను ఉద్దేశించి కేంద్ర సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలోని కూటమి ప్రభుత్వ పాలనలో తూర్పుగోదావరి జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను తన సుదీర్ఘ ప్రసంగం ద్వారా వివరించారు.అన్నదాత సుఖీభవ ద్వారా వ్యవసాయ రంగంలో 1,33,056 రైతుల కుటుంబాలకు రూ.66.58 కోట్ల లబ్ధి చేకూర్చామన్నారు. వ్యవసాయ యాంత్రీకరణ పథకం క్రింద రైతులకు డ్రోన్లతో పాటు కౌలు రైతులకు రుణాలు పంపిణీ చేశామన్నారు. ఎల్ నినో ప్రభావాన్ని అధిగమించేందుకు రైతాంగానికి అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఉద్యానశాఖ ద్వారా ఆయిల్ ఫామ్ తోటలు, పండ్ల తోటల విస్తరణకు చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. పశుసంవర్ధక శాఖ ద్వారా మెరుగైన పశుపోషణ సదుపాయాల కల్పనకు జిల్లాలో 1587 గోకులం షెడ్డులు కేటాయించి 1072 నిర్మాణాలు పూర్తి చేశామన్నారు. ఆక్వా రైతులకు యూనిట్ విద్యుత్ ను రూ.1.50 కే అందిస్తున్నామని చెప్పారు.తల్లికి వందనం క్రింద 2,62,218 మంది పాఠశాల విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.341 కోట్లు జమ చేశామన్నారు.డొక్కా సీతమ బడి భోజన పథకం ద్వారా ఇంటర్మీడియట్ విద్యార్థుల వరకు నాణ్యమైన, పౌష్టికాహారం అందిస్తున్నామని వెల్లడించారు. డాక్టర్ సర్వేపల్లి విద్యామిత్ర క్రింద రూ.20.89 కోట్ల విలువైన కిట్లను పంపిణీ చేశామన్నారు.డా.ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా పేదలకు ఉచితంగా వైద్య సేవలను అందిస్తున్నామని అన్నారు.డ్వాక్రా మహిళల ఆదాయం పెంపొందించేందుకు సాయం చేస్తున్నామని, సీఎస్ఆర్ నిధులతో సంక్షేమ వసతిగృహాల్లో అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. మైనార్టీ సంక్షేమంలో భాగంగా ఇమామ్ లు, మౌజమ్ లకు ఫాస్టర్ లకు గౌరవవేతనంతో పాటు విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి చర్యలు తీసుకున్నామన్నారు. అంగన్ వాడీల ద్వారా చిన్నారుల విద్యకు, గర్భిణులు, బాలింతల పోషణకు పోషకాహారం అందిస్తున్నామన్నారు. నేతన్నల సేవలో పథకం ద్వారా చేనేతకు అండగా నిలుస్తున్నామని తెలిపారు.గృహనిర్మాణం ద్వారా జిల్లాలో 63031 గృహాల నిర్మాణం చేపట్టగా అందులో 38,837 పూర్తయ్యాయని అన్నారు.ఇప్పటికే 12,199 మంది లబ్ధిదారులకు ఇళ్లను అప్పగించామని స్పష్టం చేశారు.రాజమహేంద్రవరం, కొవ్వూరు, మండపేట, నిడదవోలు పట్టణాల్లో గృహాల నిర్మాణం పూర్తి చేశామన్నారు.నిడదవోలు పట్టణంలో 1152 ఇళ్లు నిర్మించి మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు వెల్లడించారు. జిల్లాలో 6 లక్షలకు పై రేషన్ కార్డుదారులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్నామన్నారు. దాదాపు 20 లక్షలకు పైగా ఉచిత సిలిండర్లను పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. ఎన్టీఆర్ భరోసా ద్వారా జిల్లాలో 2,67,217 మందికి ప్రతి నెలా ఒకటో తేదీనే రూ.118 కోట్ల విలువైన సామాజిక భద్రతా పెన్షన్లను అందిస్తున్నట్లు తెలిపారు. విబిజిరామ్ జీ, ఉపాధి కల్పన పనులను సమర్థవంతంగా నిర్వహిస్తున్నామన్నారు.స్త్రీశక్తి ద్వారా 2 కోట్ల 89 లక్షల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణాన్ని వినియోగించారని తద్వారా రూ.46.43 లక్షల లబ్ధి జరిగినట్లు చెప్పారు. జిల్లాలో 308 కి.మీల పొడవునా ఆర్ అండ్ బి రోడ్లు వేశామన్నారు. మరిన్ని రోడ్ల పనులు పురోగతిలో ఉన్నాయని పేర్కొన్నారు. పంచాయతీ రాజ్ ద్వారా పల్లె పండుగ 1.0, 2.0ల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో రూ.262 కోట్లతో 655 కి.మీల సీసీ రహదారులు నిర్మించాలని లక్ష్యం పెట్టుకోగా రూ.198 కోట్లతో 496 కి.మీల రహదారి పనులు పూర్తయ్యాయని, మిగిలిన పనులు పురోగతిలో ఉన్నాయని పేర్కొన్నారు.జల్ జీవన్ మిషన్ ద్వారా రూ.128 కోట్లతో 66,744 గృహాలకు కుళాయిలు ఏర్పాటు చేసి మంచినీరును అందించాం.. ప్రస్తుతం రూ.3050 కోట్లతో ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో వాటర్ గ్రిడ్ ప్రాజెక్టు ఫేజ్ 1 పనులు పురోగతిలో ఉన్నాయని స్పష్టం చేశారు. ఇవేగాక రుడా నిధులతో రాజమహేంద్రవరంలో అభివృద్ధి పనులు చేపట్టామని, నెడ్ క్యాప్, గనులు,భూగర్భ,పరిశ్రమలు, విద్యుత్, రెవెన్యూ, ప్రజారోగ్యశాఖల ద్వారా ప్రజలకు మేలు చేస్తున్నామన్నారు. జిల్లాలో శాంతి భద్రతలకు పెద్దపీట వేస్తున్నామన్నారు. క్రీడారంగ అభివృద్ధికి ఇండోర్ స్టేడియంల నిర్మాణం చేపడుతున్నామన్నారు.కూటమి ప్రభుత్వం 2027 జూన్ 26 నుండి జులై 7 వరకు జరిగే గోదావరి పుష్కరాలను ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, ఇప్పటికే స్పష్టమైన కార్యాచరణతో ముందుకు సాగుతున్నామన్నారు. గోదావరి పుష్కర ఏర్పాట్లకు రూ.2643 కోట్లతో 1612 పనులు ప్రతిపాదించగా ఇప్పటికే రూ. 428 కోట్ల విలువైన 362 పనులు పురోగతిలో ఉన్నాయని వెల్లడించారు.తూర్పుగోదావరి జిల్లాను ప్రపంచ పర్యాటక పటంలో నిలపాలన్న సంకల్పంతో కేంద్ర ప్రభుత్వ సహకారంతో రూ.94.44 కోట్లతో అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్టును చేపట్టామని తద్వారా 125 ఏళ్ల చరిత్ర గలిగిన హేవలాక్ వంతెనను పర్యాటక హబ్ గా తీర్చిదిద్దుతున్నామన్నారు. అదే విధంగా పుష్కర్ ఘాట్ కు ఆధ్యాత్మిక శోభ, కడియం నర్సరీ ఎక్స్ పీరియన్స్ సెంటర్, నిడదవోలులో కోట సత్తెమ్మ ఆలయ యాత్రికులకు సౌకర్యాల కల్పన, శెట్టిపేట వద్ద బోటింగ్ యాక్టివిటీ, రెస్టారెంట్, వాష్ రూమ్స్, చిల్డ్రన్ ప్లే ఏరియా తదితర వే సైడ్ ఎమినిటీస్, చినకాశీరేవు వద్ద హారతి ఘాట్ అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. తద్వారా ప్రత్యక్షంగా వెయ్యి మందికి, పరోక్షంగా మరో 8 వేల మందికి ఉద్యోగాలు చేకూరనున్నట్లు మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు.

స్వర్ణాంధ్ర 2047 లక్ష్య సాధనకు గత వారంగా సాగిన చైతన్య కార్యక్రమాలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ మంత్రి దుర్గేష్ అభినందనలు తెలిపారు. జిల్లా వికాసానికి కృషి చేస్తున్న ప్రజాప్రతినిధులకు, అధికారులకు, పోలీసు సిబ్బందికి, బ్యాంకు అధికారులకు, పీ4 మార్గదర్శకులకు, ప్రశంసా పత్రాలు పొందిన వారికి మరియు సామాజిక బాధ్యతతో సహకరిస్తున్న ప్రైవేట్ సంస్థలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ప్రత్యేకించి గత వారం రోజులుగా వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాల సాకారానికి విస్తృత స్థాయిలో పలు కార్యక్రమాల ద్వారా ప్రజలందరినీ చైతన్యపరిచామని, ఈ కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ మంత్రి దుర్గేష్ అభినందనలు తెలిపారు.

అందరం కలసికట్టుగా తూర్పుగోదావరి జిల్లాను అన్ని రంగాల్లో ముందుకు నడిపి 'స్వర్ణాంధ్ర ప్రదేశ్' సాధన దిశగా పురోగమిద్దామని మంత్రి కందుల దుర్గేష్ పిలుపునిచ్చారు.వేడుకల్లో స్థానిక ప్రజాప్రతినిధులతో పాటు జిల్లా కలెక్టర్, ఎస్పీ, మున్సిపల్ కమిషనర్ , వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో 'మహా గజాలు – వాటి పరిణామ గాథ' గ్రంథావిష్కరణ




**- పర్యావరణంపై విశేష కృషికి భూమిపుత్ర శ్రీహరి మూర్తికి సన్మానం**

**అనంతపురం, ఆగస్టు 15:అనంత జనశక్తి న్యూస్**

పర్యావరణ పరిరక్షణ, జీవవైవిధ్య సంరక్షణ, వన్యప్రాణుల పరిరక్షణపై విశేష కృషి చేస్తున్న రచయిత, పర్యావరణవేత్త, పర్యావరణ హక్కుల కార్యకర్త, జర్నలిస్టు, శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థి భూమిపుత్ర శ్రీహరి మూర్తిని విశ్వవిద్యాలయ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రత్యేక అతిథిగా ఆహ్వానించి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన రచించిన "మహా గజాలు - వాటి పరిణామ గాథ" పరిశోధనాత్మక గ్రంథాన్ని విశ్వవిద్యాలయ ఉపకులపతి ఎన్.వి.జ్యోతికుమార్ ఆవిష్కరించారు. గ్రంథాన్ని ఆవిష్కరించిన అనంతరం ఉపకులపతి గారు శ్రీహరి మూర్తి పర్యావరణ రచనా కృషిని అభినందించి, ప్రకృతి, జీవవైవిధ్యం, వన్యప్రాణుల సంరక్షణ వంటి అంశాలపై ఆయన చేస్తున్న పరిశోధనాత్మక కృషిని మరింతగా కొనసాగించాలని ఆకాంక్షించారు."మహా గజాలు - వాటి పరిణామ గాథ" పుస్తకంలో ఏనుగుల పరిణామ చరిత్ర, జీవశాస్త్రం, సామాజిక జీవనం, జ్ఞాపకశక్తి, సమాచార మార్పిడి, పర్యావరణ పాత్ర, విత్తన వ్యాప్తి, నీటి వనరులతో అనుబంధం, "ప్రకృతి ఇంజనీర్"గా వాటి ప్రాధాన్యత, ఏనుగు కారిడార్లు, ecological connectivity, మానవ-ఏనుగు సహజీవనం, Project Elephant, ఆవాస పునరుద్ధరణ, వాతావరణ మార్పులు, భవిష్యత్ సంరక్షణ విధానాలు వంటి అంశాలను సమగ్ర పరిశోధనాత్మక దృక్పథంతో విశ్లేషించారు."ఏనుగు అడుగులు - అడవి భవిష్యత్తు" అనే అంతర్లీన పర్యావరణ సందేశంతో రూపొందిన ఈ గ్రంథం, ఏనుగును ఒక వన్యప్రాణిగా మాత్రమే కాకుండా అడవి పర్యావరణ వ్యవస్థ, జీవవైవిధ్యం, ప్రకృతి సమతుల్యతతో విడదీయరాని జీవిగా ఆవిష్కరిస్తుంది. ఏనుగు సంరక్షణ ఒక జాతి పరిరక్షణను దాటి మొత్తం పర్యావరణ వ్యవస్థ సంరక్షణకు దారితీసే బాధ్యతగా గ్రంథం ప్రతిపాదిస్తుంది.ఈ సందర్భంగా భూమిపుత్ర శ్రీహరి మూర్తి మాట్లాడుతూ, "ఏనుగు అడవిలో వేసే ప్రతి అడుగు వెనుక కోట్ల సంవత్సరాల పరిణామ చరిత్ర దాగి ఉంది. ఆ అడుగు అడవి ఆరోగ్యానికి, జీవవైవిధ్యానికి, ప్రకృతి సమతుల్యతకు ఒక జీవస్పందన. ఏనుగును అర్థం చేసుకోవడం అంటే ఒక జంతు జాతిని తెలుసుకోవడంతో పాటు, దాని వెనుక ఉన్న సంపూర్ణ పర్యావరణ వ్యవస్థను అర్థం చేసుకోవడం" అని అన్నారు."పర్యావరణంపై రచనలు చేయడం ద్వారా ప్రకృతి పట్ల సమాజంలో అవగాహన, బాధ్యతను పెంపొందించే ఒక సామాజిక బాధ్యతగా భావిస్తున్నానని, మనకు లభించిన ప్రకృతి సంపద మన సొంతం మాత్రమే కాదని భవిష్యత్ తరాల నుంచి మనం స్వీకరించిన బాధ్యతని దానిని మరింత సమృద్ధిగా వారికి అందించడమే నిజమైన సంరక్షణ" అని ఆయన పేర్కొన్నారు.శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థి అయిన శ్రీహరి మూర్తి, ప్రకృతి-పర్యావరణ అంశాలపై ఇప్పటివరకు 25కు పైగా పుస్తకాలు రచించారు. Biosphere Reserves, Ramsar Sites, Project Elephant, Project Tiger, National Parks, The Great Green Wall of Andhra Pradesh, Nature Conservation Day, El Ni□o వంటి విభిన్న పర్యావరణ అంశాలపై సమగ్ర పరిశోధనాత్మక గ్రంథాలను రచించారు.అభయారణ్యాల పరిధిలో నివసించే ఆదివాసీ సమాజాల జీవన విధానం, ప్రకృతితో వారి అనుబంధం, సంప్రదాయ పర్యావరణ జ్ఞానం, జీవనోపాధి, సంరక్షణలో వారి పాత్ర వంటి అంశాలపై ప్రత్యేక పరిశోధన నిర్వహించి మరో గ్రంథాన్ని రూపొందించారు. ఈ గ్రంథాన్ని గౌరవనీయులైన భారత రాష్ట్రపతికి సమర్పించేందుకు పంపుతున్నట్లు తెలిపారు.ఒకప్పుడు విద్యార్థిగా ఈ విశ్వవిద్యాలయంలో విద్యను అభ్యసించిన శ్రీహరి మూర్తిని, అదే విశ్వవిద్యాలయ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పర్యావరణంపై ఆయన చేస్తున్న విశేష కృషికి ప్రత్యేక అతిథిగా ఆహ్వానించి సన్మానించడం విశేషంగా నిలిచింది. అదే వేదికపై ఆయన పరిశోధనాత్మక గ్రంథాన్ని ఉపకులపతి ఆవిష్కరించడం ఈ కార్యక్రమానికి మరింత ప్రత్యేకతను చేకూర్చింది.తనను ప్రత్యేక అతిథిగా ఆహ్వానించి, పర్యావరణ కృషికి గుర్తింపునిస్తూ సన్మానించి, తన గ్రంథాన్ని ఆవిష్కరించిన విశ్వవిద్యాలయ ఉపకులపతి కి శ్రీహరి మూర్తి కృతజ్ఞతలు తెలిపారు. ఉపకులపతి అందించిన ప్రోత్సాహం తన పర్యావరణ రచనా ప్రయాణాన్ని మరింత బాధ్యతతో కొనసాగించేందుకు స్ఫూర్తినిస్తుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ ఇ. రమేష్‌బాబు , రెక్టార్ బి.అనిత , ప్రిన్సిపాల్ డి.అంజనేయులు , ఆచార్యులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విశ్వవిద్యాలయ అధికారులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొని శ్రీహరి మూర్తిని అభినందించారు."ఏనుగు అడుగులు అడవిలో కొనసాగినంతకాలం, ప్రకృతి తన జీవన గీతాన్ని కొనసాగిస్తుంది" అనే సందేశంతో రూపొందిన "మహా గజాలు - వాటి పరిణామ గాథ" గ్రంథం పర్యావరణ పరిరక్షణ, జీవవైవిధ్య సంరక్షణ పట్ల ప్రజల్లో మరింత చైతన్యాన్ని కలిగిస్తుందని రచయిత పేర్కొన్నారు.

# నేడు(ఆదివారం) సర్దార్ గౌతు లచ్చన్న జయంతి

**- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**

**- విజయవాడలో రాష్ట్ర స్థాయి జయంతి**

**అమరావతి ఆగస్టు 15,అనంత జనశక్తి న్యూస్**

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, స్వాతంత్ర్య సమరయోధుడు సర్దార్ గౌతు లచ్చన్న 117వ జయంతిని ఆదివారం కూటమి ప్రభుత్వం ఘనంగా, రాష్ట్ర పండుగగా నిర్వహించనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్. సవిత తెలిపారు. రాష్ట్ర స్థాయి జయంతిని విజయవాడలో నిర్వహించనున్నట్లు శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆమె తెలిపారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి సర్దార్ గౌతు లచ్చన్న విశేష కృషి చేసిన మహనీయుడని కొనియాడారు. స్వాతంత్ర్య సంగ్రామంలో కీలక పాత్ర పోషించారన్నారు. ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొని జైలు జీవితం సైతం అనుభవించారన్నారు. జమీందారీ వ్యవస్థ రద్దుకు, రైతులు, వెనుకబడిన తరగతుల హక్కులకు తుది శ్వాస విడిచిపెట్టే వరకూ పోరాటం చేసి, ప్రజల మనస్సుల్లో చెరగని ముద్ర వేశారన్నారు. ఎమ్మెల్యేగా, మంత్రిగా బలహీన వర్గాల అభ్యున్నతికి విశేష కృషి చేసిన సర్దార్ గౌతు లచ్చన్న పోరాట స్ఫూర్తి నేటి యువతకు ఎంతో అవసరమన్నారు. దేశ సేవతో బలహీన వర్గాల అభ్యున్నతికి గౌతు లచ్చన్న చేసిన సేవలు భావితరాలకు తెలియజేయాలన్న సంకల్పంతో గౌతు లచ్చన్న జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహిస్తున్నామన్నారు. విజయవాడ నగరంలోకి తుమ్మల పల్లి కళాక్షేత్రంలో సర్దార్ గౌతు లచ్చన్న రాష్ట్ర స్థాయి జయంతిని నిర్వహించనున్నట్లు వెల్లడించారు. జిల్లా కలెక్టరేట్లు, ఇతర కార్యాలయాల్లోనూ ఆయన జయంతిని నిర్వహించనున్నామని మంత్రి సవిత ఆ ప్రకటనలో తెలిపారు.



# స్త్రీశక్తి పథకంతో మహిళలకు ఆత్మగౌరవం – మంత్రి సవిత

- మహిళల సాధికారతే కూటమి ప్రభుత్వ లక్ష్యం
- మహిళల ఆర్థిక స్వావలంబనకు స్త్రీశక్తి తోడ్పాటు
- పుట్టపర్తి నుంచి కదిరికి ఆర్టీసీ బస్సులో ప్రయాణించిన మంత్రి సవిత



**కదిరి ఆగస్టు 15, అనంత జనశక్తి న్యూస్**

"మహిళలకు ఆర్థిక భారం తగ్గించి, ఆత్మగౌరవంతో స్వేచ్ఛగా ప్రయాణించే అవకాశం కల్పించడమే స్త్రీశక్తి పథకం లక్ష్యం మని ,ఈ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఎంతో ప్రయోజనం చేకూరుతోంది" అని రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖల మంత్రి సవిత అన్నారు.పుట్టపర్తి నుంచి కదిరికి ఆర్టీసీ బస్సులో మహిళలతో కలిసి ప్రయాణించిన అనంతరం కదిరిలో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ,ఆర్టీసీ రీజినల్ చైర్మన్ పూల నాగరాజు తో కలిసి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి సవిత మాట్లాడారు. ఈ సందర్భంగా స్త్రీశక్తి పథకం ఏడాది పూర్తయిన సందర్భంగా మహిళలకు కలుగుతున్న ప్రయోజనాలను వివరించారు. మంత్రి సవిత మాట్లాడుతూ "స్త్రీశక్తి పథకం మహిళల జీవితాల్లో ఎంతో మార్పు తీసుకొచ్చింది. గతంలో బస్సు చార్జీల భారం కారణంగా అవసరమైన పనుల కోసం బయటకు వెళ్లేందుకు ఇబ్బందులు పడిన మహిళలు ఇప్పుడు ఉచితంగా ప్రయాణిస్తున్నారు. ఉద్యోగాలు, విద్య, వైద్యం, మార్కెట్లు, కుటుంబ అవసరాలతో పాటు దేవాలయాలకు వెళ్లేందుకు కూడా మహిళలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకుంటున్నారు" అని తెలిపారు."ఒక మహిళకు నెలకు సుమారు రూ.3 వేల వరకు ప్రయాణ ఖర్చు ఆదా అవుతోంది. ఆ మొత్తాన్ని కుటుంబ అవసరాలకు వినియోగించుకునే అవకాశం కలుగుతోంది. మహిళల ఆర్థిక స్వావలంబనతో పాటు వారి ఆత్మగౌరవాన్ని పెంపొందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం" అని మంత్రి పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని మంత్రి సవిత తెలిపారు. "దీపం-1, దీపం-2 వంటి పథకాలను అమలు చేయడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. తల్లికి వందనం వంటి పథకాల ద్వారా కూడా అర్హులైన కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోంది. ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా అర్హత ఉన్న తల్లులకు తల్లికి వందనం అందించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది" అన్నారు. స్త్రీశక్తి పథకానికి రాష్ట్రవ్యాప్తంగా మహిళల నుంచి మంచి స్పందన లభిస్తోందని మంత్రి తెలిపారు. "రాష్ట్రవ్యాప్తంగా కోట్లాది మంది మహిళలు స్త్రీశక్తి పథకాన్ని వినియోగించుకున్నారు. ఏడాది కాలంలో ప్రభుత్వం సుమారు రూ.3,095 కోట్లను ఈ పథకం కోసం ఖర్చు చేసింది. గత ప్రభుత్వం ఆర్టీసీ చార్జీలు తొమ్మిది సార్లు పెంచిందని గుర్తు చేశారు.మహిళల ముఖాల్లో కనిపిస్తున్న ఆనందమే స్త్రీశక్తి పథకం విజయానికి నిదర్శనం. మహిళల కోసం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోంది. మహిళల సంక్షేమం, సాధికారత కోసం రానున్న రోజుల్లో మరిన్ని కార్యక్రమాలను అమలు చేస్తాం"

అని మంత్రి సవిత స్పష్టం చేశారు.అంతకుముందు పుట్టపర్తి నుంచి కదిరికి మంత్రి సవిత మహిళలతో కలిసి ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు. ప్రయాణంలో మహిళలతో ముచ్చటించి, స్త్రీశక్తి ఉచిత బస్సు ప్రయాణం ద్వారా వారికి కలుగుతున్న ప్రయోజనాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు పలువురు కూటమి నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు...

# తెదేపా ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

- మహనీయుల త్యాగాల ఫలితమే భారతీయులకు స్వేచ్ఛ స్వతంత్రం.
- ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో భారత్ మరింత బలోపేతం.
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రంలో సుపరిపాలన.




**ధర్మవరం ఆగస్టు 15, అనంత జనశక్తి న్యూస్:**

ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను తెదేపా నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ధర్మవరం పట్టణం గాంధీనగర్ సర్కిల్ లోగల తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద జెండా వందనం చేసి పార్టీ కార్యాలయంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేశారు.అనంతరం తెదేపా నాయకులు జాతీయ గీతం ఆలపించారు. అదేవిధంగా గాంధీనగర్ సర్కిల్ లోగల మహాత్మా గాంధీ విగ్రహానికి తెదేపా నాయకులు పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెదేపా నాయకులు మాట్లాడుతూ..... దేశవ్యాప్తంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను దేశ ప్రజలు ఘనంగా జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. అదేవిధంగా భారతదేశానికి స్వాతంత్రం రావాలని ఎంతోమంది మహనీయులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా బ్రిటిష్ వారిపై పోరాటాలు చేసి విజయం సాధించారని,ఈ విజయం వెనుక ఎంతోమంది మహనీయుల కృషి, త్యాగాలు ఫలితమే మనకు స్వాతంత్ర ఫలితమని తెదేపా నాయకులు స్వాతంత్రంలో పోరాటం చేసిన మహనీయులను గుర్తు చేసుకున్నారు. అదేవిధంగా స్వాతంత్ర సమరవీరుల పోరాట త్యాగాల ఫలితాలను భారతదేశంలో ప్రధానమంత్రి మోడీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశాలలో ముందు వరుసలో ఉందని, మోడీ నాయకత్వంలో భారత దేశంలో ఉన్న ప్రజలు సుభిక్షంగా ఉన్నారని తెదేపా నాయకులు అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సహకారంతో రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ లో సంక్షేమము,అభివృద్ధి సమపాళ్లలో ముందుకు వెళుతోందని కొత్తగా ఏర్పడ్డ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి రాజధానిగా అమరావతి నిర్మాణం,ఆంధ్రప్రదేశ్ జీవనాడి అయినటువంటి పోలవరం ప్రాజెక్టు మరో ఏడాదిలో పూర్తికానున్నాయని తెదేపా నాయకులు అన్నారు ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు తెదేపా నాయకులు 80వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

# జెండా ఎగరేసిన సేవా చేతులు



- స్వాతంత్ర్య వేడుకలకు కొత్త సందేశం....
- పారిశుద్ధ్య కార్మికురాలి చేతుల మీదుగా జాతీయ పతాకావిష్కరణ....
- హరీష్ బాబు వినూత్న నిర్ణయం....

**ధర్మవరం ఆగస్టు 15 అనంత జనశక్తి న్యూస్ :**

ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో ధర్మవరం మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికురాలు నాగమణి చేతుల మీదుగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరింపజేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సమాజంలో హోదాలు, పదవులు కంటే ప్రజల కోసం చేసే సేవే గొప్పదని చాటిచెప్పేలా ఈ నిర్ణయం తీసుకున్నామని హరీష్ బాబు తెలిపారు. సరిహద్దుల్లో సైనికులు దేశాన్ని కాపాడుతుంటే.. మన నగరాలు, గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకు పారిశుద్ధ్య కార్మికులు నిరంతరం శ్రమిస్తున్నారని అన్నారు. వారి సేవకు గౌరవం ఇవ్వడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.

అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ అభివృద్ధికి ప్రతి పౌరుడు తన వంతు బాధ్యత నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన, శక్తివంతమైన దేశంగా నిలపడం ప్రతి భారతీయుడి సంకల్పం కావాలని అన్నారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో వికసిత్ భారత్ 2047 లక్ష్యంతో దేశం ముందుకు సాగుతోందని, సెమీకండక్టర్, అంతరిక్షం, అణుశక్తి, జెట్ ఇంజిన్ వంటి కీలక రంగాల్లో స్వావలంబన సాధించే దిశగా భారత్ అడుగులు వేస్తోందని తెలిపారు.

**ధర్మవరం అభివృద్ధికి కొత్త అధ్యాయం....**

మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ధర్మవరం అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని హరీష్ బాబు తెలిపారు. ₹40 కోట్ల మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్, ₹70 కోట్ల ఆయుర్వేదిక్ మెడికల్ కళాశాల వంటి ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులు ధర్మవరం భవిష్యత్తుకు బలమైన పునాదులు వేస్తాయని అన్నారు.

**యువతకు ఉద్యోగమే లక్ష్యం...**

నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఆగస్టు 28న ధర్మవరంలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అర్హత కలిగిన ప్రతి యువతీ యువకుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని హరీష్ బాబు కోరారు.

సేవకు గౌరవం.. యువతకు అవకాశాలు.. ధర్మవరం అభివృద్ధికి కొత్త దిశ ఇదే ఎన్డీఏ సంకల్పమని ఆయన పేర్కొన్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవ కానుకగా 40 మంది మెప్మా మహిళలకు ఎగ్ కార్ట్స్

- మహిళలకు ఉపాధి.. కుటుంబాలకు ఆర్థిక భరోసా: మంత్రి నారాయణ
- "ఒక కుటుంబం–ఒక వ్యాపారవేత్త" లక్ష్యంతో కూటమి ప్రభుత్వం
- నెల్లూరు జిల్లాలో రెండు విడతల్లో 47 ఎగ్ కార్ట్స్ పంపిణీ

**నెల్లూరు:ఆగస్టు 15 :అనంత జనశక్తి న్యూస్**



శనివారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నెల్లూరు నగరంలోని మెప్మా మహిళలకు కూటమి ప్రభుత్వం స్వయం ఉపాధి కానుక అందించింది. గోమతినగర్ క్యాంపు కార్యాలయంలో శనివారం రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ 40 మంది మెప్మా మహిళలకు ఎగ్ కార్ట్ బండ్లను పంపిణీ చేశారు. ఎగ్ కార్ట్స్ అందుకున్న మహిళలు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్దేశించిన "ఒక కుటుంబం-ఒక వ్యాపారవేత్త" లక్ష్యంలో భాగంగా మెప్మా-నేషనల్ ఎగ్ కోఆర్డినేషన్ కమిటీ (NECC) మధ్య కుదిరిన ఒప్పందం ద్వారా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు మంత్రి నారాయణ తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎగ్ కార్ట్ అనేది కేవలం ఒక బండి పంపిణీ కార్యక్రమం కాదని, ఒక మహిళ చేతిలో ఉపాధి సాధనం పెట్టి ఒక కుటుంబానికి ఆదాయ మార్గం చూపించే కార్యక్రమమని పేర్కొన్నారు.ఒక్కో SHG మహిళకు సుమారు రూ.50 వేల విలువైన ఎగ్ కార్ట్‌ను ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని చిన్న వ్యాపారంగా ప్రారంభించి, కష్టపడి పనిచేస్తే ప్రతిరోజూ ఆదాయం పొందే అవకాశం ఉంటుందన్నారు.

మహిళ చేతిలో సంపాదన ఉంటే కుటుంబం ఆర్థికంగా బలపడుతుంది. కుటుంబం బలపడితే సమాజం బలపడుతుంది. అందుకే మహిళా సాధికారతే కుటుంబ సాధికారత" అని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే 300 మంది మహిళలకు ఎగ్ కార్ట్స్ పంపిణీ చేశామని మంత్రి వెల్లడించారు. నెల్లూరు జిల్లాలో తొలి విడతలో ఏడు ఎగ్ కార్ట్స్ పంపిణీ చేయగా, రెండో విడతలో భాగంగా శనివారం 40 మందికి అందించినట్లు తెలిపారు. రెండు విడతల్లో కలిపి జిల్లాలో మొత్తం 47 ఎగ్ కార్ట్స్ పంపిణీ చేసినట్లు చెప్పారు. నెల్లూరు నగరానికి చెందిన 20 మంది మహిళలకు ఈ రోజు ఎగ్ కార్ట్స్ అందించడం జరిగిందన్నారు. మహిళలను కేవలం సంక్షేమ పథకాల లబ్ధిదారులుగా కాకుండా వ్యాపారవేత్తలుగా, ఆర్థికంగా స్వావలంబన కలిగిన శక్తిగా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు.

SHG మహిళలకు ఇప్పటికే పొదుపు, ఆర్థిక నిర్వహణ, బ్యాంకింగ్ వంటి అంశాల్లో అనుభవం ఉందని, ఇప్పుడు ఆ అనుభవానికి వ్యాపార నైపుణ్యాన్ని జోడిస్తున్నామని చెప్పారు.ప్రతి ఇంట్లో ఒక ఉద్యోగి అనే ఆలోచనను దాటి ప్రతి కుటుంబంలో ఒక వ్యాపారవేత్త ఉండాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళ్తోందని తెలిపారు.స్వాతంత్ర్య దినోత్సవం రోజున మహిళలకు స్వయం ఉపాధి కల్పించే కార్యక్రమాన్ని చేపట్టడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. దేశానికి రాజకీయ స్వాతంత్ర్యం వచ్చినట్లే ప్రతి కుటుంబం, ప్రతి మహిళ ఆర్థికంగా స్వతంత్రంగా నిలబడే పరిస్థితి రావాలని ఆకాంక్షించారు.చంద్రబాబు నాయుడు ప్రభుత్వం సంక్షేమంతో పాటు అభివృద్ధి, ఉపాధి, సంపద సృష్టికి ప్రాధాన్యత ఇస్తోందన్నారు. మహిళా సంఘాలను మరింత బలోపేతం చేసి వారికి మార్కెట్, బ్యాంకు రుణాలు, శిక్షణ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు.మహిళలకు పంపిణీ చేసిన ఎగ్ కార్ట్‌స్‌ను కేవలం ప్రభుత్వ కానుకగా భావించవద్దని మంత్రి సూచించారు."మీ చేతిలోకి వచ్చిన ఎగ్ కార్ట్ మీ కుటుంబ భవిష్యత్తుకు పెట్టుబడి. దీన్ని సద్వినియోగం చేసుకుని మీ ఆదాయాన్ని పెంచుకోవాలి. మీ పిల్లల చదువుకు, కుటుంబ అవసరాలకు అండగా నిలవాలి" అని మహిళలకు సూచించారు.ఈ రోజు ఎగ్ కార్ట్‌తో ప్రారంభించిన ప్రయాణం రేపు సొంత దుకాణం, సొంత వ్యాపారంగా ఎదగాలని, భవిష్యత్తులో మరింత మంది మహిళలకు ఉపాధి కల్పించే స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం మీకు చేయూత ఇస్తుంది.. మీరు మీ కష్టంతో విజయాన్ని సాధించాలని మంత్రి నారాయణ పిలుపునిచ్చారు.

MEPMA, NECC, SHG మహిళలు సమన్వయంతో పనిచేస్తే ఈ కార్యక్రమం మరింత విజయవంతమై, రాష్ట్రవ్యాప్తంగా వేలాది కుటుంబాలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేలా విస్తరించగలదని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మెప్మా పీడీ కిరణ్,డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్,మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తాళ్ళపాక అనూరాధ,మాజీ జెడ్పిటిసి విజేతా రెడ్డి,నగర పార్టీ అధ్యక్షులు మామిడాల మధు,టీడీపీ ముఖ్యనేతలు పాల్గొన్నారు.

# గత ఐదేళ్లలో కనీసం రోడ్లపై గుంతలు పూడ్చిన పాపాన పోలేదు

- మేము వచ్చాక నగరంలో రోడ్ల సమస్యలు పరిష్కరిస్తున్నాం.. ఎమ్మెల్యే దగ్గుపాటి
- 2.50 కోట్లతో చేపట్టిన 3.9కి.మీల రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే
- రెండేళ్లలో రూ.200కోట్లతో రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం చేపట్టాం

**అనంతపురం ఆగస్ట్ 15,అనంత జనశక్తి న్యూస్**

గత ఐదేళ్ల వైసీపీ పాలనలో కనీసం రోడ్లపై గుంతలు పూడ్చిన పాపాన పోలేదని..అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విమర్శలు చేశారు. నగరంలోని మున్సిపల్ కార్యాలయం ప్రక్కన ఉన్న కెఎస్ఎన్ పాఠశాల వద్ద నూతన రోడ్లను ఆయన ప్రారంభించారు. 2.50 కోట్ల రూపాయలతో నిర్మించిన 3.9కిలోమీటర్ల రోడ్డును ఆయన స్థానిక అధికారులు, టీడీపీ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ సహకారంతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసినట్టు తెలిపారు. సప్తగిరి సర్కిల్ నుంచి నిర్మించిన ఈ రోడ్డు వలన నగర వాసులకు ఎంతో ఉపశమనం కల్గిందన్నారు. సప్తగిరి సర్కిల్ నుంచి రుద్రంపేట, సంగమేష్‌సర్కిల్ నుంచి గాంధీబజార్ మార్గాల్లో రోడ్డు వేశామని.. అలాగే కొన్ని మరమ్మతులు కూడా చేశామన్నారు. గత ఐదేళ్ల లోఎక్కడా రోడ్ల గురించి పట్టించుకోలేదని..చిన్న చిన్న మరమ్మతులు కూడా చేయలేకపోయారన్నారు. మేము వచ్చాక రూ.200కోట్లతో రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం



చేపట్టామన్నారు. రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

# స్వాతంత్ర్యపు యోధుల స్ఫూర్తితో మెలగాలి.




- విద్యార్థులు మంచి క్రమశిక్షణతో ముందుకు సాగాలి.
- కరెస్పాండెంట్ మల్లికార్జున.

**ధర్మవరం ఆగస్టు 15, అనంత జనశక్తి న్యూస్:**

విద్యార్థులు మంచి క్రమశిక్షణతో మెలగాలని కరెస్పాండెంట్ మల్లికార్జున తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని యశోద కాన్సెప్ట్ స్కూల్లో 80 స్వాతంత్ర దినోత్సవ వేడుకలను విద్యార్థులు, ఉపాధ్యాయులు నడుమ ఘనంగా నిర్వహించుకున్నారు. అనంతరం కరెస్పాండెంట్ మల్లికార్జున, డైరెక్టర్ పృథ్వీరాజ్ ,ప్రిన్సిపాల్ అనూప్ కుమార్ మాట్లాడుతూ..... విద్యార్థులు చిన్న వయసు నుంచే దేశభక్తితో పాటు క్రమశిక్షణ అలవర్చుకుంటే భవిష్యత్తు బంగారు భవిష్యత్తు అవుతుందని తెలిపారు. స్వాతంత్ర్య సమర వీరుల త్యాగం ఫలితంగానే మనకు స్వాతంత్రం వచ్చిందని వారు తెలిపారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కష్టానికి తగిన గుర్తింపు....



- లైన్మెన్ కొండారెడ్డికి పుట్టపర్తిలో ఉత్తమ లైన్మెన్ గా అవార్డ్.

**ధర్మవరం ఆగస్టు 15, అనంత జనశక్తి న్యూస్:**

విధుల్లో నిబద్ధత.. సేవల్లో ప్రతిభ.. కష్టానికి తగిన గుర్తింపు లభించింది. పుట్టపర్తి విద్యుత్ కార్యాలయంలో ఎస్.ఈ మోసెస్ చేతుల మీదుగా ధర్మవరం డివన్ విద్యుత్ లైన్మెన్ చిట్టిబాల కొండారెడ్డి అవార్డు అందుకున్నారు. విధి నిర్వహణలో చూపిన అంకితభావం, ప్రతిభతో పాటు వినియోగదారులకు అందించిన మెరుగైన సేవలను గుర్తించిన అధికారులు ఆయనను ఉత్తమ లైన్మెన్‌గా ఎంపిక చేశారు. నిత్యం క్షేత్రస్థాయిలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, బాధ్యతలను త్రికరణ శుద్ధితో నిర్వహించిన చిట్టిబాల కొండారెడ్డి కి ఈ పురస్కారం దక్కడం పట్ల సహచరులు అభినందనలు తెలిపారు.

# దేశభక్తి నినాదాలతో మార్మోగిన రిషి విద్యాలయ.



- పాఠశాల ప్రిన్సిపల్ భాస్కర్ రెడ్డి.

**ధర్మవరం ఆగస్టు 15, అనంత జనశక్తి న్యూస్:**

రిషి విద్యాలయలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా మార్చ్‌ఫాస్ట్ నిర్వహించి, జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వ్యాసరచన, డ్రాయింగ్, ఫ్యాన్సీ డ్రెస్ పోటీలను నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు.

విద్యార్థులు దేశభక్తి గీతాలకు నృత్యాలు, స్కిట్లు, పిరమిడ్లు మరియు యోగా ప్రదర్శనలు ఇచ్చి అందరినీ ఆకట్టుకున్నారు. విద్యార్థుల అద్భుతమైన ప్రదర్శనలను తల్లిదండ్రులు ఎంతో ఆనందంగా వీక్షించి, కార్యక్రమాన్ని అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ...... స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను విద్యార్థులు ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలని, చెప్పారు. ఏ జీ ఎం లిడియా మాట్లాడుతూ....., విద్యార్థుల్లో చిన్ననాటి నుంచే దేశభక్తి, సేవాభావం మరియు క్రమశిక్షణను పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. సీఈవో రవీంద్ర మాట్లాడుతూ...., స్వాతంత్ర్యం మనకు అందించిన హక్కులతో పాటు బాధ్యతలను కూడా గుర్తుంచుకోవాలని, విద్యార్థులు కష్టపడి చదివి దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని అన్నారు. వైస్ ప్రిన్సిపాల్ కల్యాణి మాట్లాడుతూ.., స్వాతంత్ర్య దినోత్సవం ప్రతి భారతీయుడిలో దేశభక్తిని, ఐక్యతను మరియు బాధ్యతా భావాన్ని పెంపొందించే రోజు అని తెలిపారు. ఏవో రంగారెడ్డి మరియు ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంపై తల్లిదండ్రులు, విద్యార్థులు మరియు పాఠశాల సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

# ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**అనంతగిరి ,ఆగస్టు 15:అనంత జనశక్తి న్యూస్**



80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అనంతగిరి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఎంపీడీవో కె. ప్రభాకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు తడ బారికి మితుల జాతీయ జెండాను ఎగుర వేశారు.ఈ సందర్భంగా ఎంపీపీ మితుల మాట్లాడుతూ... భారతీయ పౌరులుగా దేశభక్తిని చాటుకునే అవకాశం ప్రతి ఒక్కరికీ ఉందన్నారు. దేశ సమగ్రత, అభి వృద్ధి కోసం ప్రతి ఒక్కరూ తమకు నచ్చిన వృత్తిని ఎంచుకుని బాధ్యతాయుతంగా పనిచేయడంతో పాటు, ఒకరికొకరు సహాయ సహకారాలు అందించుకోవాలని సూచించారు. దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని, ముఖ్యంగా విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు .ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ దిసరి గంగరాజు,అనంతగిరి ఎంపీటీసీ నీలవేణి,ఎంఈవోలు బాలాజీ, నాగేశ్వరరావు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది,వి.బి.జి. రామ్ సిబ్బంది, పోలీసు సిబ్బంది, విద్యార్థులు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ ఎల్ ఎన్ అకాడమీ మహా రక్తదాన శిబిరం



**కళ్యాణదుర్గం ఆగస్ట్ 15, అనంత జనశక్తి న్యూస్**

80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంటున్న సందర్భంగా కళ్యాణదుర్గం మండలం ఒంటిమిద్ది గ్రామంలోని ఎస్ ఎల్ ఎన్ డిఫెన్స్ అకాడమీ ఆధ్వర్యంలో మహా రక్తదాన శిబిరాన్ని ఘనంగా ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సైనికులు, మాజీ సైనికులు హాజరయ్యారు. ఈ సందర్భంగా దేశ రక్షణ కోసం సేవలందించిన సైనికులు, మాజీ సైనికులను ఘనంగా సన్మానించారు. దేశానికి స్వాతంత్ర్యం లభించిన ఈ గొప్ప రోజున.. మాజీ సైనికుల సూచన మేరకు ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో ఈ మహా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. రక్తదానం చేసి ఆపదలో ఉన్నవారి ప్రాణాలను కాపాడటం కంటే గొప్ప సేవ మరొకటి లేదని నిర్వాహకులు పేర్కొన్నారు. యువత, ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. దేశభక్తికి ప్రతీకగా.. మానవత్వానికి నిదర్శనంగా.. స్వాతంత్ర్య దినోత్సవం రోజున నిర్వహించిన ఈ మహా రక్తదాన శిబిరం అందరి ప్రశంసలు అందుకుంది.

# విద్యార్థిని విద్యార్థులకు పుస్తకాలు స్వీట్స్ పంపిణీ



**కళ్యాణదుర్గం ఆగస్టు 15 జనశక్తి న్యూస్**

80 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా పట్టణంలోని స్థానిక ప్రభుత్వ పాఠశాల (నార్త్) నందు ఒకటవ తరగతి నుండి 5వ తరగతి చదివే విద్యార్థిని విద్యార్థులకు చాంద్ ఫుట్ వేర్ యజమాని చాంద్ బాషా తాను చదివిన పాఠశాల కు గతంలో మౌలిక వస్తువులకు విద్యార్థుల కు సహాయం చేసేవారు స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా పుస్తకాలు పెన్సిల్ బాక్సులు పంపిణీ చేసి ఉపాధ్యాయులకు విద్యార్థిని విద్యార్థులకు స్వతంత్ర దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చాంద్ బాషాను ఉపాధ్యాయ సిబ్బంది సన్మానించడం జరిగింది.

# ఉత్తమ సేవలకు వైద్య సిబ్బందికి అవార్డులు



**రాప్తాడు ఆగస్టు 15 అనంత జనశక్తి న్యూస్**

**స్వాతంత్ర్యదినోత్సవ వేడుకల సందర్భంగా ఉత్తమ సేవలు అందించిన రాప్తాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందికి అవార్డులు అందజేశారు. ఉత్తమ సేవలకు గుర్తింపుగా రాప్తాడు పీహెచ్‌సీకి చెందిన డాక్టర్ శివకృష్ణ, ఏఎన్ఎం పి. ఝాన్సీలకు డీఎంహెచ్ఓ చేతుల మీదుగా అవార్డులు ప్రదానం చేశారు. ప్రజలకు వైద్య సేవలు అందించడంలో చూపిన అంకితభావం, ఉత్తమ సేవలను గుర్తించి ఈ అవార్డులు అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీ సిబ్బంది అవార్డు గ్రహీతలు డాక్టర్ శివకృష్ణ, ఏఎన్ఎం పి. ఝాన్సీలను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.**

# అభివృద్ధి బాటలో శ్రీ సత్యసాయి జిల్లా



- **మహిళల ప్రగతికి 'స్త్రీ శక్తి' ప్రోత్సాహం**
- **సమృద్ధిగా నీరు - పచ్చని పొలాలు**
- **పెట్టుబడుల కేంద్రీకరణ – భారీగా ఉపాధి**
- **నేతన్నకు అండగా ప్రభుత్వం**
- **స్వాతంత్ర్య దినోత్సవ ప్రదర్శనలో ఉత్తమ శకటాల విజేతలు**
- **80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సత్యసాయి జిల్లా ప్రగతి నివేదికను సమర్పించిన రాష్ట్ర మంత్రి ఎస్. సవిత**

**పుట్టపర్తి, ఆగస్టు 15:అనంత జనశక్తి న్యూస్**

శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర బీసీ సంక్షేమం, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సంక్షేమం, చేనేత మరియు జౌళి శాఖల మంత్రివర్యులు శ్రీమతి ఎస్. సవిత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆర్మ్‌డ్ రిజర్వు, సివిల్ పోలీసు దళాల గౌరవ వందనం స్వీకరించి జిల్లా ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ సందేశాన్ని అందించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో 'స్వర్ణాంధ్ర 2047' విజన్ సాధన దిశగా జిల్లాలో ఏటా 15 శాతం వృద్ధి రేటు సాధించేలా కార్యాచరణ రూపొందించినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్, జాయింట్ కలెక్టర్ ఎం. మౌర్య భరద్వాజ్ నేతృత్వంలో జిల్లా యంత్రాంగం అందిస్తున్న సేవలను కొనియాడారు.స్త్రీ శక్తి ఉచిత బస్సు ప్రయాణం... జిల్లాలోని 196 పల్లెవెలుగు, 14 అల్ట్రా పల్లెవెలుగు, 105 ఎక్స్‌ప్రెస్ (మొత్తం 315) బస్సుల ద్వారా ఇప్పటివరకు 2.41 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని వినియోగించుకున్నారు. దివ్యాంగుల శక్తి పథకం...2.91 లక్షల మంది దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం అందించారు.తల్లికి వందనం...జిల్లాలోని 2,27,728 మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ. 341.59 కోట్లు జమ చేశారు.దీపం 2.0... 3,62,251 మంది లబ్ధిదారులకు రూ. 138.76 కోట్ల విలువైన ఉచిత గ్యాస్ సిలిండర్ల సాయం అందించగా, PM ఉజ్వల యోజన కింద 38,036 మందికి ఉచిత LPG కనెక్షన్లు ఇచ్చారు. అన్నదాత సుఖీభవ (PM కిసాన్)... 2,65,040 రైతు కుటుంబాలకు రూ. 179.35 కోట్ల పెట్టుబడి సాయాన్ని విడుదల చేశారు.మనమిత్ర వాట్సాప్ Governance... ఆఫీసుల చుట్టూ తిరిగే పనిలేకుండా వాట్సాప్ నంబర్ 95523 00009 ద్వారా 700కు పైగా పౌర సేవలను అందుబాటులోకి తెచ్చారు. జిల్లాలో 8 అన్న క్యాంటీన్ల ద్వారా రూ. 5లకే నాణ్యమైన భోజనం అందిస్తున్నారు.వ్యవసాయ, ఉద్యాన & నీటిపారుదల రంగాలు... జలధార - జలహారతి: 1,659 జలసంరక్షణ పనులు పూర్తి చేసి, మైనర్ ఇరిగేషన్ చెరువుల్లో 4.75 మిలియన్ క్యూబిక్ ఫీట్ల (Mcft) నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచారు. 1,020.50 కిలోమీటర్ల మేర వంకలు, కాలువల పునరుద్ధరణ పనులు పూర్తయ్యాయి.హంద్రీనీవా సుజల స్రవంతి... జిల్లేడుబండ జలాశయం పనులు 50% పూర్తికాగా, పుట్టపర్తి నియోజకవర్గంలోని 195 మైనర్ ఇరిగేషన్ చెరువులను కృష్ణా నీటితో నింపే పనులు వేగవంతంగా జరుగుతున్నాయి.ఆధునిక వ్యవసాయం... 80% సబ్సిడీపై (రూ. 188.16 లక్షల వ్యయంతో) 24 గ్రూపులకు డ్రోన్లను సరఫరా చేయగా, 12,545 ఎకరాల్లో పిచికారీ చేశారు.ఉద్యాన పంటలు...జిల్లాను 'ఫ్రూట్ అండ్ వెజిటబుల్ బాస్కెట్'గా తీర్చిదిద్దే లక్ష్యంతో 71,222 హెక్టార్లలో ఉద్యాన పంటల ద్వారా 13.73 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి సాధించారు.పరిశ్రమల స్థాపన...రూ. 2,140.81 కోట్ల పెట్టుబడితో 14,318 సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల ద్వారా 79,249 మందికి ఉపాధి కల్పించారు. అంతేకాకుండా రూ. 18,240 కోట్ల భారీ పెట్టుబడులతో రక్షణ, ఏరోస్పేస్ ప్రాజెక్టుల ద్వారా మరో 9,235 మందికి కొత్తగా ఉపాధి లభించనుంది.గృహ నిర్మాణం... రూ. 673 కోట్ల వ్యయంతో 28,037 గృహాల నిర్మాణం పూర్తయింది.తాగునీరు (జలజీవన్ మిషన్)... 1,524 పనులకు గాను 1,100 పనులు పూర్తి చేసి, ఇప్పటివరకు 3,09,272 కుళాయి కనెక్షన్లు ఇచ్చారు.చేనేత, బిసి సంక్షేమం & పింఛన్లు...NTR భరోసా పింఛన్లు: 2,58,822 మంది పింఛనుదారులకు రూ. 458.95 కోట్లు పంపిణీ చేశారు. చేనేత కార్మికులకు సాయం: 50 ఏళ్లు దాటిన 12,712 మంది చేనేత కార్మికులకు రూ. 4,000 చొప్పున పింఛను ఇస్తున్నారు. నేతన్నల సేవలో భాగంగా 12,000 చేనేత కుటుంబాలకు రూ. 25,000 ఆర్థిక సాయం అందించారు. ధర్మవరం మెగా చేనేత క్లస్టర్: రూ. 35 కోట్ల నివేదన పంపగా, వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రొడక్ట్ (ODOP) కింద జాతీయ గుర్తింపు తెచ్చారు.ఈ వేడుకల్లో బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవితతో పాటు జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్, జాయింట్ కలెక్టర్ ఎం. మౌర్య భరద్వాజ్, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, అడిషనల్ ఎస్పీ అంకిత సురానా, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, స్వాతంత్ర్య సమర యోధులు, విద్యావేత్తలు మరియు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.



# ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు







**శ్రీ సత్యసాయి జిల్లా ప్రతినిధి, ఆగస్టు 15, అనంత జనశక్తి న్యూస్:**

దేశభక్తి, జాతీయ స్ఫూర్తి వెల్లివిరిసేలా ధర్మవరం పట్టణంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, పోలీస్‌స్టేషన్లలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. సబ్‌జైల్‌లో సీనియర్ జడ్జి వెంకటేశ్వర్లు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో రాంభూపాల్‌రెడ్డి, ఎమ్మార్వో కార్యాలయంలో దేవరాజ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం అధికారులు, సిబ్బంది జాతీయ గీతాన్ని ఆలపిస్తూ దేశభక్తిని చాటుకున్నారు. డీఎస్పీ అందుబాటులో లేకపోవడంతో డీఎస్పీ కార్యాలయంలో వన్‌టౌన్ సీఐ రెడ్డప్ప ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో సీఐ రెడ్డప్ప జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో సీఐ జయ నాయక్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.... స్వాతంత్ర్యం అనేది కేవలం పండుగ కాదని, ఎందరో మహనీయుల త్యాగాల ఫలితమని పేర్కొన్నారు. దేశ సమగ్రత, ప్రజాస్వామ్య విలువలు, జాతీయ ఐక్యతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ త్రికరణ శుద్ధితో తమ బాధ్యతలను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. ఆయా కార్యాలయాల అధికారులు, సిబ్బంది వేడుకల్లో పాల్గొని జాతీయ పతాకానికి గౌరవ వందనం సమర్పించారు.

# వికసిత్ భారత్, వికసిత్ ఏపీ, స్వచ్ఛ అనంతే మా లక్ష్యం

- **80వ స్వాతంత్ర్యం దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే దగ్గుపాటి**
- **అర్బన్ టీడీపీ, మున్సిపల్ కార్యాలయాలు, పరేడ్ మైదానం జరిగిన వేడుకల్లో పాల్గొన్న దగ్గుపాటి**
- **రెండేళ్లలో జరిగిన అభివృద్ధిని వివరించిన ఎమ్మెల్యే దగ్గుపాటి**
- **అనంత నగరాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేస్తానన్న ఎమ్మెల్యే**

**అనంతపురం ఆగస్ట్ 15 అనంత జనశక్తి న్యూస్**





వికసిత్ భారత్, వికసిత్ ఆంధ్రప్రదేశ్ లో భాగస్వామ్యమవుతూ.. అనంతపురం అర్బన్ నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. శనివారం జరిగిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ముందుగా అర్బన్ టీడీపీ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఆ తర్వాత నగరపాలక సంస్థ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో పాల్గొన్నారు. ప్రధాన గేట్ వద్ద ఉన్న గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ జస్వంత్ కుమార్ తో పాటు నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు. అక్కడి నుంచి పోలీస్ పరేడ్ మైదానంలో జరిగిన వేడుకల్లో పాల్గొన్నారు. అక్కడ ప్రభుత్వ శకటాల ప్రదర్శనను వీక్షించారు. మంత్రి పయ్యావులతో పాటు కలెక్టర్, ఎస్పీ, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధుల పలుకరిస్తూ చాలా సేపు అక్కడే గడిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ 80ఏళ్ల స్వాతంత్ర్యం సందర్భంగా ఎంతో మంది సమరయోధుల త్యాగల ఫలితం మనకు ఈ స్వాతంత్ర్యమని.. మన త్రివర్ణ పతాకం ఈ రోజు దేశ వ్యాప్తంగా రెపరెపలాడుతోందంటే వారే కారణమన్నారు. అలాంటి మహనీయులను మనం ఎప్పటికీ మరువకూడదన్నారు. వారి స్ఫూర్తితోనే ప్రధాని మోదీ వికసిత్ భారత్ లక్ష్యంగా ముందుకు వెళ్తుంటే... ముఖ్యమంత్రి చంద్రబాబు వికసిత్ ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా ముందుకు సాగుతున్నారన్నారు. 20ఏళ్లు వెనుకబడిన రాష్ట్రాన్ని రెండేళ్లలో సీఎం చంద్రబాబు ప్రగతి పథంలో నిలబెట్టారన్నారు. గతంలో మన రాజధాని ఏది అంటే చెప్పలేని పరిస్థితి ఉండేదని.. అందుకే రాష్ట్రానికి ఒకే రాజధాని ఉండాలని.. అమరావతే రాజధాని అని చట్టం చేశారన్నారు. ఇప్పటికే అమరావతిలో ఎమ్మెల్యే క్వార్టర్స్ తో పాటు అనేక నిర్మాణాలు పూర్తయ్యాయన్నారు. గోదవారి పుష్కరాల్లోగా పోలవరాన్ని పూర్తి చేసి.. రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేస్తారన్నారు. రాష్ట్రానికి 25లక్షల కోట్లు పెట్టుబడులు తీసుకొచ్చారన్నారు. గత ఏడాది ఇదే ఆగష్టు 15న స్త్రీ శక్తి పథకాన్ని ప్రారంభించగా.. జిల్లాలోని 322బస్సుల్లో ఇప్పటి వరకు 2.80కోట్ల ఉచిత ప్రయాణాలు చేశారని.. ఇందుకోసం 132కోట్ల రూపాయలు ఖర్చు చేశారన్నారు. అర్బన్ నియోజకవర్గంలో రెండేళ్లలో 200కోట్లతో అభివృద్ధి పనులు చేశామన్నారు. 100కోట్లతో డ్రైన్లు, 160కోట్లతో రోడ్ల నిర్మాణాలు త్వరలోనే చేపడుతామన్నారు. స్వచ్ఛ అనంత నగరంగా తీర్చిదిద్దేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. అందరి సహకారంతో రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు..

# జనగణమన.....

**యల్లనూరు, ఆగస్టు 15, అనంత జనశక్తి న్యూస్ ;**

శనివారం స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలతో పాటు ప్రజలు స్వచ్ఛందంగా త్రివర్ణ పతాకాన్ని వారి వారి ఇళ్లపై ఎగురవేసి తమ దేశభక్తిని చాటారు. మండల వ్యాప్తంగా ప్రతి పాఠశాలలో, ప్రభుత్వ కార్యాలయాల్లో జనగణమన జాతీయ గీతం మార్మోగింది.

**పాఠశాలల్లో సాంస్కృతిక కార్యక్రమాలు....**

స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. యల్లనూరులోని కోట పాఠశాలలో చిన్నారులచే భారతమాత, అమరవీరుల వేషధారణతో సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహించడంతో పాటు,, గ్రామంలో ర్యాలీని నిర్వహించారు. అలాగే యల్లనూరు, వెన్నపూస పల్లి, తిమ్మంపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, వక్తల ప్రసంగాలు ఆకట్టుకున్నాయి.



# అభివృద్ధికి గుర్తింపు.. ఉత్తమ అవార్డు

**- అవార్డు గ్రహీత ధర్మవరం కమిషనర్ పి. వెంకట రమణయ్య.**

**శ్రీ సత్య సాయి జిల్లా ప్రతినిధి, ఆగస్టు 15, అనంత జనశక్తి న్యూస్:**

ధర్మవరం మున్సిపాలిటీ అభివృద్ధికి బాటలు వేస్తూ... పరిపాలనలో తనదైన ముద్ర వేసిన మున్సిపల్ కమిషనర్ పి. వెంకట రమణయ్యకు ఉత్తమ అవార్డు లభించింది. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రంలో నిర్వహించిన వేడుకల్లో రాష్ట్ర చేనేత జౌళి శాఖ మంత్రి శ్రీమతి సవితమ్మ చేతుల మీదుగా ఆయన ఈ పురస్కారాన్ని అందుకున్నారు.ధర్మవరం మున్సిపాలిటీలో పారిశుధ్యం, పట్టణ అభివృద్ధి, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడంలో కమిషనర్ వెంకట రమణయ్య క్షేత్రస్థాయిలో ప్రత్యేక శ్రద్ధ కనబరిచారు. ప్రజల అవసరాలను గుర్తించి, అధికార యంత్రాంగాన్ని సమన్వయం చేస్తూ అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్లడంలో ఆయన చూపిన చొరవకు ఈ అవార్డు గుర్తింపుగా నిలిచింది.విధి నిర్వహణలో నిబద్ధత, పరిపాలనలో పారదర్శకత, ప్రజా సమస్యల పరిష్కారంలో త్రికరణ శుద్ధితో పనిచేసినందుకు ఈ గౌరవం దక్కిందని పలువురు అభినందించారు. అవార్డు అందుకున్న కమిషనర్ వెంకట రమణయ్యకు మున్సిపల్ అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు.



# 'ఆరోగ్యాంధ్రప్రదేశ్' సాధనే లక్ష్యం

**- మంత్రి కందుల దుర్గేష్**
**- రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రిలో ఎంపీ పురందరేశ్వరితో కలిసి అధునాతన 'తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్' వాహనాలు ప్రారంభించిన మంత్రి కందుల దుర్గేష్**

**రాజమహేంద్రవరం ఆగస్టు 15, అనంత జనశక్తి న్యూస్**



ఏ తల్లీ ప్రసవానికి ముందు, ప్రసవం తర్వాత ఎలాంటి ఇబ్బందులు పడకూడదనే సదుద్దేశంతో ప్రభుత్వం అధునాతన "తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్" వాహనాలను ప్రవేశపెట్టిందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు.. శనివారం రాజమహేంద్రవరం గవర్నమెంట్ ఆస్పత్రి ప్రాంగణంలో తల్లీ బిడ్డ ఎక్స్ ప్రెస్ వాహనాలను కొబ్బరికాయ కొట్టి ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరితో కలిసి మంత్రి కందుల దుర్గేష్ ప్రారంభించారు.. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆసుపత్రి ప్రసవాలను ప్రోత్సహించడం మరియు మాతా, శిశు మరణాల రేటును గణనీయంగా తగ్గించడమే 'ఆరోగ్యాంధ్రప్రదేశ్' సాధనలో ప్రభుత్వ మూల ఉద్దేశమని అన్నారు... ప్రసవానంతరం బాలింతలను సురక్షితంగా ఇంటికి చేర్చడంతో పాటు, ప్రసవానికి ముందు చెకప్‌లు, హైరిస్క్ ప్రెగ్నెన్సీ కేసులు, మరియు తీవ్ర రక్తహీనతతో ఐరన్/సుక్రోజ్ ఇంజెక్షన్లు అవసరమైన గర్భిణులను ఆస్పత్రికి తీసుకురావడానికి ఈ వాహనాలు ఉపయోగపడతాయని వివరించారు. ఇవి పూర్తిగా బ్రాండ్ న్యూ ఏసీ వాహనాలని, ప్రయాణికుల భద్రత కోసం 6 ఎయిర్ బ్యాగ్‌లు, జీపీఎస్ ట్రాకింగ్, అత్యవసర సమయాల్లో సహాయం కోసం SOS బటన్, 102 కాల్ సెంటర్ సదుపాయాలతో రూపొందించబడ్డాయని తెలిపారు. గర్భిణులు మరియు బాలింతలు 102 సంఖ్యకు కాల్ చేసి ఉచితంగా ఈ సేవలను పొందవచ్చని పేర్కొన్నారు.. ఏఎన్ఎం లు, పిహెచ్‌సి సిబ్బంది సమన్వయంతో గర్భిణులను ఆసుపత్రికి తీసుకువచ్చి, క్షేమంగా తిరిగి ఇంటికి చేరుస్తారని వెల్లడించారు. ఈ వాహనాలను ఇవాళ తూర్పుగోదావరి జిల్లాలో ప్రారంభించుకున్నామని.. సుదూర ప్రాంతాలు, గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఇవి ఎక్కువగా ఉపయోగపడతాయని,వీటిని సద్వినియోగం చేసుకొని సరైన చికిత్సలు పొందాలని సూచించారు.. ఈ కార్యక్రమానికి అటు అధికారులు, రాజకీయ నాయకులు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ వాహనాలనే ఎప్పటికప్పుడు వాహనాల నిర్వహణ సక్రమంగా చూసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.

## రెపరెపలాడిన ముువ్వన్నెల జాతీయ జెండా




**నల్లచెరువు ఆగస్ట్,15 అనంత జనశక్తి న్యూస్**

**మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ప్రభుత్వ ప్రైవేట్ కార్యాలయం అధికారులు పోలీస్ సిబ్బంది జాతీయ పతాకాలను ఆవిష్కరించి స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులర్పించారు అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించి దేశభక్తిని చాటుకున్నారు వివిధ స్వర్ణ గ్రామాల్లో జాతీయ పతాకాన్ని పంచాయతీ కార్యదర్శులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అన్ని ప్రభుత్వ శాఖల సిబ్బంది రాజకీయ నాయకులు తదితరులు పాల్గొని జాతీయ జెండాకు వందనం తెలిపారు.**

## పలువురు పోలీసు అధికారులకు విశిష్ట సేవా పథకాలు, ప్రశంస పత్రాలు.

**పుట్టపర్తి రూరల్ ఆగష్టు 15 అనంత జన శక్తి న్యూస్.**




శ్రీ సత్య సాయి జిల్లా లో విధినిర్వహణలో అత్యంత ప్రతిభ కనబరచిన పోలీసు అధికారులకు ,విశిష్ట సేవ పథకాలు,ప్రశంస పత్రాలను అందించారు. జిల్లాలోని 30 మంది పోలీస్ సిబ్బందికి ప్రశంస పత్రాలను సంక్షేమ శాఖ మంత్రి సవిత, శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, చేతుల మీదుగా పురస్కారాలను అందజేశారు. వారిలో ముఖ్యంగా శ్రీ సత్య సాయి జిల్లా ఆదనపు ఎస్పి అంకిత సురాన, హిందూపురం కేవీ మహేష్, ఎస్ బి సీఐ వెంకటేశ్వర్లు, పెనుగొండ రిటైర్డ్ డిఎస్పి నర్సింగప్ప, ఏ ఆర్ డి ఎస్ పి శ్రీనివాసులు, సిఐ ఇస్మాయిల్, నల్లమా డ సిఐ శ్రీనివాసులు, ఆరై వలి, గాండ్లపెంట ఎస్ఐ సుమతి, పెనుగొండ ఎస్సై వెంకటేశ్వర్లు, లేపాక్షి ఎస్ఐ నరేంద్ర, ఆర్ ఎస్ ఐ ప్రసాద్, రామగిరి ఎస్సై ప్రసాద్, జిల్లా ఎస్పీ కార్యాలయ కానిస్టేబుళ్ళు అంజి, పి జి ఆర్ ఎస్ పా లయ్య, సిఐ నారాయణరెడ్డి, పోలీస్ సిబ్బంది 30 మందికి పురస్కారాలను అందజేశారు. జిల్లాలో పురస్కారాలను అందుకున్న పోలీస్ సిబ్బందిని శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, అదనపు ఎస్పీ అంకిత సురాన అభినందించారు.

# ఘనంగా ఆగస్టు 15 స్వతంత్ర దినోత్సవ కార్యక్రమం

**ఆమడగూరు ఆగస్టు :15 అనంత జనశక్తి న్యూస్**




ఆమడగూరు, మండలంలో అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో 80,వ స్వతంత్ర దినోత్సవ సందర్భంగా మువెన్నెల జెండా మండలంలో వాడవాడలా రెపరెపలాడింది. తొలిత,ఎంపీడీవో కార్యాలయంలో ఎం శకుంతల,, తహశీల్దార్ కార్యాలయంలో, మారుతి ప్రసాద్, వ్యవసాయ కార్యాలయంలో ఏవో, వెంకటరమణాచారి, జడ్పీ హెచ్ఎస్ స్కూల్లో, రమణారెడ్డి, ఎం ఆర్ సి భవనంలో ఎంఈఓ జిలాన్ భాష, పోలీస్ స్టేషన్లో,
జమిందార్, రాధాకృష్ణ గౌడ్, సనోటి,కార్యాలయంలో అధ్యక్షుడు ఓ గోపాల్ రెడ్డి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిణి, అపర్ణ, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కస్తూర్బా, ఆదర్శ పాఠశాల, ప్రభుత్వ పాఠశాలలు, ప్రవేట్ పాఠశాలలు, హాస్టల్లో, రవీంద్రనాథ్ రెడ్డి, అంగన్వాడి, గ్రామ సచివాయాలలో, కార్యదర్శి మమత, జాతీయ జెండాను ఎగరవేశారు. మండల కేంద్రంలో పాఠశాల విద్యార్థులు స్వాతంత్ర సమరయోధుల చిత్రపటాలను చేతుల బూని, సమరయోధుల వేషధరణంతో తమ దేశ భక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శకుంతల,మాట్లాడుతూ ఎంతోమంది త్యాగాల ఫలితంగా నేడు స్వేచ్ఛగా జీవిస్తున్నామని ఆయన గుర్తు చేశారు. స్వాతంత్ర సమరయోధుల ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకుని దేశ సముగ్రా భివృద్ధికి తోడ్పాటు అందించి భారత దేశ కీర్తి ప్రతిష్టలను మరింత ముందుకు తీసుకెళ్ళేందుకు అందరు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. తహసిల్దార్ మారుతి ప్రసాద్,మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుల
త్యాగాలు వెలకట్ట లేని వన్నారు. నేటి యువత దేశ భక్తిని చాటుకుని సమరయోధుల ఆశయాలు కు అనుగుణంగా కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల వేళ నగరంలో వైసీపీకి షాక్

**- 48వ డివిజన్ వైసీపీ ఇన్ ఛార్జ్ సంగాల సురేష్ సహా పలువురు టిడిపిలో చేరిక**
**- సాదరంగా పార్టీలోకి ఆహ్వానించిన అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి**
**- 48వ డివిజన్ రజక నగర్ లో ఇంటింటికి కూటమి ప్రభుత్వం**
**- 5డివిజన్లు,14కాలనీలకు ముంపు నుంచి పరిష్కారం చూపించామన్న ఎమ్మెల్యే**

**అనంతపురం ఆగస్టు 15,అనంత జనశక్తి న్యూస్**




స్థానిక సంస్థల ఎన్నికల వేళ అనంతపురం నగరంలో వైసీపీకి షాక్ తగిలింది. 48వ డివిజన్ ఇన్ ఛార్జ్ సంగాల సురేష్‌తో పాటు వైసిపి సోషల్ మీడియా నగర ప్రధాన కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి తో పాటు 20 కుటుంబాల వారు తెలుగుదేశం పార్టీలో చేరారు. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వీరికి కండువాలు వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. శనివారం సాయంత్రం ఆయన 48వ డివిజన్లోని రజక నగర్లో ఇంటింటికి కూటమి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే దగ్గుపాటికి ఘన స్వాగతం పలికారు. అలాగే టిడిపిలోకి చేరిన వారంతా కూడా ఎమ్మెల్యే వెంట వచ్చారు. ఆయన ఇంటింటికి వెళ్తూ కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. రజక్ నగర్‌లో చేసిన అభివృద్ధి గురించి స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ
రెండేళ్లలో కూటమి ప్రభుత్వం చూసిన అభివృద్ధి చూసి వైసిపి వారు పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారన్నారు. కొత్తగా వచ్చిన వారికి పార్టీలో కచ్చితంగా ప్రాధాన్యమిస్తామని.. తాము చేసే అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలని సూచించారు. 48వ డివిజన్లో గత ఐదేళ్లపాటు వైసీపీ కార్పొరేటర్ ఉన్నప్పటికీ కూడా ఇక్కడ ఎలాంటి అభివృద్ధి చేయలేదని దగ్గుపాటి విమర్శలు చేశారు. ఈ రెండేళ్లలోనే రెండు కోట్ల రూపాయలతో ఇక్కడ అభివృద్ధి చేసినట్లు వివరించారు శాంతినగర్ బోర్డు నుంచి తపోవనం వరకు నూతన రోడ్డు నిర్మించమన్నారు. మరోవైపు గతంలో వర్షం వస్తే రజక నగర్ ప్రాంతం ముంపుకు గురయ్యేదన్నారు. దీనికి కారణాలను ఆరా తీస్తే ఇక్కడ కొందరు స్థలాన్ని కబ్జా చేయడం వలన వర్షం
వస్తే నీటి ప్రవాహం ముందుకు వెళ్లక కాలనీలోకి వస్తున్నట్లు గుర్తించామన్నారు. అందుకే రెవెన్యూ అధికారులతో కలిసి ఆ స్థలాన్ని కబ్జా కోరల్లో నుంచి బయటికి తీసుకొచ్చామన్నారు. 5డివిజన్లు, 14 కాలనీల్లో వారికి ఉన్న ముంపు సమస్య తీరిందన్నారు. అలాగే నడిమి వంక, మరువవంక ప్రొటెక్షన్ వాల్స్ కి 78 కోట్ల రూపాయలతో పనులు త్వరలోనే చేపడతామని చెప్పారు. వైసిపిని ప్రజలు ఎవరూ నమ్మే పరిస్థితిలో లేరని అందుకే ఆ పార్టీ నాయకులు కూడా తెలుగుదేశం పార్టీలోకి వస్తున్నట్లు చెప్పారు. కచ్చితంగా స్థానిక సంస్థలు ఎన్నికల్లో తాము చేసిన అభివృద్ధికి ప్రజలు పట్టడం కడతారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు.

## ఉత్తమ సేవ అవార్డు,అందుకున్న ఏ ఈ, చంద్ర నాయక్

**అమడగూరు ఆగష్టు 15 అనంత జనశక్తి న్యూస్**



అమడగూరు,మండల కేంద్రంలో ఏపీఎస్పీడీసీఎల్ ట్రాన్స్కో ఏఈగా, విధులు నిర్వహిస్తున్న చంద్ర నాయక్,, మరియు లైన్మెన్లుగా విధులు నిర్వహిస్తున్న శివాజీ, హరి, విశ్వనాథ్ రెడ్డి, ఆపరేటర్ హరిబాబు, కదిరి డిఇ, కృష్ణదేవ,ఆగస్టు 15, స్వతంత్ర దినోత్సవ సందర్భంగా, ఈ సంవత్సరం,ఉత్తమ అవార్డు గ్రహీతలుగా ఎంపికయ్యారు అనంతరం పుట్టపర్తి, ఫెరేడ్ గ్రౌండ్లో స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా కదిరి డి ఈ కృష్ణదేవ, చేతుల మీదుగా ట్రాన్స్కో ఏ ఈ చంద్ర నాయక్, ఉత్తమ సేవ పురస్కారం అవార్డును అందుకున్నారు
మండల స్థాయిలో ప్రభుత్వ కార్యక్రమాల అమలు,అభివృద్ధి పనుల పర్యవేక్షణ,ప్రజలకు ప్రభుత్వ సేవలు సమర్థవంతంగా అందేలా అధికార యంత్రాంగాన్ని సమన్వయం చేయడంలో చంద్ర, నాయక్, నిర్వహించిన సేవలకు ఈ గుర్తింపు లభించిందని ప్రజా సేవలో మరింత బాధ్యతను పెంచే గుర్తింపుగా నిలిచిందని తోటి సిబ్బంది మండల ప్రజలు అభినందిచారు.

## ఎస్సై సుమతి కి ఉత్తమ సేవ లకుఅవార్డు



**గాండ్లపెంట, ఆగస్ట్ 15, అనంత జనశక్తి న్యూస్,**

స్వతంత్ర వేడుకలు ఈ సందర్భంగా పోలీస్ వీధులలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఎస్సై సుమతి నీ ప్రభుత్వం ఘనంగా సత్కరించింది వీధిలలో నిర్వహణలో చూపిన ప్రతిభకు గుర్తింపుగా మంత్రి సవిత ఎస్పీ సతీష్ కుమార్ జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ చేతులు మీదుగా ఉత్తమ సేవా అవార్డును అందుకున్నారు పోలీస్ అధికారులు ఎస్సై సుమతి కి అభినందించారు

## బీసీ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తే కూటమి ప్రభుత్వ లక్ష్యం .



**- ఎంజేపీ గురుకులాల్లో మెరుగైన వసతులు .**
**- కదిరిలో ఎంజేపీ బాలుర నూతన గురుకుల పాఠశాల ప్రారంభించిన మంత్రి సవిత**

**కదిరి ఆగస్టు 15 అనంత జనశక్తి న్యూస్**

విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తే కూటమి ప్రభుత్వ లక్ష్యంమని ,ఎంజేపీ గురుకులాల్లో మెరుగైన వసతులు కల్పిస్తామని మంత్రి సవిత తెలిపారు..
కదిరి నియోజకవర్గం కదిరి మండలంలో మహాత్మా జ్యోతిరావు పూలే (ఎంజేపీ) బీసీ బాలుర నూతన గురుకుల పాఠశాలను రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి సవిత, స్థానిక ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్, ఆర్టీసీ కడప రీజియన్ చైర్మన్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ.. బీసీ, పేద, వెనుకబడిన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు కల్పించి, వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. విద్య ద్వారానే సామాజిక, ఆర్థిక సాధికారత సాధ్యమని, ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి ఎదగాలన్నదే ప్రభుత్వ సంకల్పమని తెలిపారు..
మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలల ద్వారా బీసీ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు వసతి, భోజనం, క్రీడలు, డిజిటల్ విద్య వంటి సౌకర్యాలను అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం బీసీ సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ విద్య, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి, స్వయం ఉపాధి, ఆర్థిక సాధికారత రంగాల్లో అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు.బీసీ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని గురుకుల విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేస్తున్నామని మంత్రి తెలిపారు. ఎంజేపీ గురుకుల పాఠశాలల్లో మౌలిక వసతుల మెరుగుదల, నాణ్యమైన భోజనం, పరిశుభ్రమైన వాతావరణం, అవసరమైన విద్యా సౌకర్యాల కల్పనపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉత్తమ ఎంఐఏఓ అవార్డు అందుకున్న మల్లేష్



**కళ్యాణదుర్గం, ఆగస్టు 15 అనంత జనశక్తి న్యూస్**

కళ్యాణదుర్గం, కంబదూరు, గడప మండలాలకు ఎంఐఏఓగా పనిచేస్తున్న మల్లేష్‌కు ఉత్తమ ఎంఐఏఓ అవార్డు లభించింది.అనంతపురంలో శనివారం నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఏపీఎంఐపీ కేటగిరీలో ఉత్తమ ఎంఐఏఓగా ఎంపికైన మల్లేష్‌కు రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ చేతుల మీదుగా అవార్డు అందజేశారు.ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ తన సేవలను గుర్తించి అవార్డుకు ఎంపిక చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులోనూ రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

## ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు..

**గాండ్లపెంట, ఆగస్ట్,15, అనంత జనశక్తి న్యూస్,**

మండల వ్యాప్తంగా శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు స్వర్ణ గ్రామంలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, ప్రభుత్వ ఆసుపత్రి, పోలీస్‌స్టేషన్‌లో అధికారులు, సిబ్బంది జాతీయ పతాకాలను ఆవిష్కరించి స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులర్పించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించి దేశభక్తిని చాటుకున్నారు. హసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నరసింహులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రామకృష్ణ జెండా ఎగురవేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యాధికారి బావా పక్రుద్దీన్, పశువైద్యశాలలో చెన్నకేశవులు నాయక్, వ్యవసాయ కార్యాలయంలో వ్యవసాయ అధికారి షాదాబ్, ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ కృష్ణనాయక్, శ్రీనివాసులు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌హెచ్ఓ రామ్మోహన్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ప్రసాద్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. స్వర్ణ గ్రామంలోని వివిధ కార్యాలయాల్లో పంచాయతీ కార్యదర్శులు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు.



# ఉత్తమ సేవలకు అందించిన డిప్యూటీ ఎంపీడీవోకు పురస్కారం

**- డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి**

**తలుపులఆగస్టు15 అనంత జనశక్తి న్యూస్**



పుట్టపర్తి పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో శనివారం నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వివిధ శాఖల్లో ఉత్తమ సేవలు అందించిన అధికారులు, ఉద్యోగులను గుర్తించి పురస్కారాలు అందజేశారు.
ఇందులో తలుపుల (డిప్యూటీఎంపీడీవో) శ్రీనివాస్ రెడ్డి ఉత్తమ సేవలకు గాను అవార్డుకు ఎంపికయ్యారు. మంత్రి శ్రీ సబితా చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని అందుకున్నారు. మండల స్థాయిలో ప్రభుత్వ కార్యక్రమాల అమలు, అభివృద్ధి పనుల పర్యవేక్షణ, ప్రజలకు ప్రభుత్వ సేవలు సమర్థవంతంగా అందేలా అధికార యంత్రాంగాన్ని సమన్వయం చేయడంలో డిప్యూటీ ఎంపీడీవోగా శ్రీనివాస్ రెడ్డి నిర్వహించిన సేవలకు ఈ గుర్తింపు లభించింది. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల వేదికగా ఉత్తమ సేవలకు అవార్డు అందుకోవడం తలుపుల మండలానికి కూడా ప్రత్యేక గుర్తింపుగా నిలిచింది. విద్యార్థులు దేశభక్తిని పెంపొందించుకోవాలి.

# విద్యార్థులు దేశభక్తిని పెంపొందించుకోవాలి.




**- లయన్స్ క్లబ్ అధ్యక్షులు గవ్వల రాధాకృష్ణ.**

**ధర్మవరం ఆగస్టు 15, అనంత జనశక్తి న్యూస్:**

విద్యార్థులు దేశభక్తిని పెంపొందించుకోవాలని లయన్స్ క్లబ్ అధ్యక్షులు గవ్వల రాధాకృష్ణ, కార్యదర్శి కొత్త శ్రీరాములు, కోశాధికారి విజయ్ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఇందిరమ్మ మున్సిపల్ హై స్కూల్ పాఠశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు. తొలుత గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు. తదుపరి స్వాతంత్రం యొక్క వేడుకల ప్రాధాన్యతను వారు వివరించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు మోహన్ దాస్, పల్లె వేణుగోపాల్, ఉట్టి శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వ సేవల్లో ప్రతిభకు లభించిన ఈ పురస్కారం శ్రీనివాస్ రెడ్డి సేవలకు గుర్తింపుగా నిలవడంతో పాటు, ప్రజా సేవలో మరింత బాధ్యతను పెంచే గుర్తింపుగా నిలిచింది.

# ఉత్తమ సేవ అవార్డు అందుకున్న తహసీల్దార్ రవినాయక్



**నల్లచెరువు ఆగస్టు 15 అనంత జనశక్తి న్యూస్**

మండల కేంద్రమైన నల్లచెరువు తహసిల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న తహసిల్దార్ రవి నాయక్ కు అనంతపురం పోలీస్ ఫెరేడ్ గ్రౌండ్లో స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా మంత్రి సవితమ్మ చేతుల మీదుగా ఉత్తమ సేవ పురస్కారం అవార్డును అందుకున్నారు మండల స్థాయిలో ప్రభుత్వ కార్యక్రమాల అమలు,అభివృద్ధి పనుల పర్యవేక్షణ,ప్రజలకు ప్రభుత్వ సేవలు సమర్థవంతంగా అందేలా అధికార యంత్రాంగాన్ని సమన్వయం చేయడంలో తహసిల్దార్ రవి నాయక్ నిర్వహించిన సేవలకు ఈ గుర్తింపు లభించిందని ప్రజా సేవలో మరింత బాధ్యతను పెంచే గుర్తింపుగా నిలిచిందని తోటి సిబ్బంది మండల ప్రజలు అభినందిచారు.

# ఐసిడిఎస్ సూపర్వైజర్ కు ప్రశంస పత్రం.

**పుట్టపర్తి రూరల్ ఆగష్టు 15 అనంత జన శక్తి న్యూస్.**

**పుట్టపర్తిలో ఐసీడీఎస్ సూపర్ వైజర్ గా పని చేస్తున్న రజితకు ఉత్తమ అవార్డు లభించింది. శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో శనివారం నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేదికపై బీసీ శాఖ మంత్రి సవితమ్మ చేతుల మీదుగా రజిత అవార్డు అందుకున్నారు. కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, ఎస్పీ సతీష్ కుమార్, అదనపు ఎస్పీ అంకిత సురన, ఐసీడీఎస్ పీడీ కటారి ప్రమీల సమక్షంలో రజిత అవార్డు అందుకున్నారు. విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన మరి కొంతమంది ఎస్సీడీఎస్ అధికారులకు వర్షం శపత్రాలను అందజేశారు. నీతి, నిజాయతీగా అందించిన సేవలకు గుర్తింపుగా వారికి అవార్డులు దక్కాయి.**



# బాలుడి కోరికకు పార్కుతో బదులిచ్చిన మంత్రి నారాయణ

- **రూ.1.40 కోట్లతో రేబాల పార్కు,ఏసీ కమ్యూనిటీ హాల్, జిమ్ ప్రారంభం**
- **మాది మాటల ప్రభుత్వం కాదు.-చేతల ప్రభుత్వం-మంత్రి నారాయణ**
- **పార్కులో చిన్నారులతో సరదాగా గడిపిన మంత్రి.**
- **కోలాటంతో స్వాగతం పలికిన పిల్లలు**

**నెల్లూరు:ఆగస్టు 15:అనంత జనశక్తి న్యూస్**



ఎన్నికల ప్రచారంలో ఓ చిన్నారి చేసిన విజ్ఞప్తిని గుర్తుపెట్టుకుని అధికారంలోకి వచ్చిన వెంటనే పార్కును ఏర్పాటు చేసి మాటనిలబెట్టుకొన్నారు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ. తన మాటకు కట్టుబడి నిలిచారు. నెల్లూరు సిటీ నియోజకవర్గంలో కొనసాగుతున్న "పార్కుల పండుగ"లో భాగంగా 8వ డివిజన్‌లో రూ.1.40 కోట్లతో అభివృద్ధి చేసిన రేబాల పార్కు, ఏసీ కమ్యూనిటీ హాల్, ఏసీ జిమ్‌ను శనివారం ప్రారంభించారు.
స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పార్కు వద్ద ఏర్పాటు చేసిన కేక్‌ను మంత్రి కట్ చేశారు. అనంతరం చిన్నారులతో కలిసి ఆటలాడుతూ, వారికి చాక్లెట్లు పంచుతూ సరదాగా గడిపారు. తమ ప్రాంతంలో పార్కు ఏర్పాటు చేయాలన్న కోరికను నెరవేర్చిన మంత్రికి చిన్నారులు కోలాటంతో ఘన స్వాగతం పలికారు. స్థానిక మహిళలు బూడిద గుమ్మడికాయలతో మంత్రికి దిష్టి తీసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ.. ఎన్నికలకు ముందు సర్వేపల్లి కాలువ కట్టపై ప్రచారం నిర్వహించిన సమయంలో పండు అనే బాలుడు శిథిలావస్థలో ఉన్న రేబాల చిన్నపిల్లల ఆసుపత్రి స్థానంలో పార్కు ఏర్పాటు చేయాలని కోరాడని గుర్తు చేసుకున్నారు.
ఆ బాలుడి కోరికను అప్పుడే మనసులో పెట్టుకున్నాను. అధికారంలోకి వచ్చిన వెంటనే పార్కు ఏర్పాటుకు శ్రీకారం చుట్టాను. ఊహించని విధంగా అధికారులు, సిబ్బంది ఈ ప్రాంతాన్ని అద్భుతమైన పార్కుగా తీర్చిదిద్దారని తెలిపారు. పార్కు ఏర్పాటు చేయాలని కోరిన చిన్నారి చేతుల మీదుగానే పార్కును ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు.నెల్లూరు నగరంలో 46 పార్కుల అభివృద్ధికి శ్రీకారం చుట్టామని, ఇప్పటికే 35 పార్కులను ప్రారంభించామని మంత్రి వెల్లడించారు. నగర ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడంతో పాటు పిల్లలు, యువత, వృద్ధులు ఆరోగ్యంగా ఉండేలా పార్కుల్లో అన్ని వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. పార్కులతో పాటు ఏసీ కమ్యూనిటీ హాళ్లు, ఏసీ జిమ్‌లు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. తక్కువ ఖర్చుతో పేద, మధ్యతరగతి కుటుంబాలు తమ పిల్లల పుట్టినరోజులు, చిన్న చిన్న వేడుకలు నిర్వహించుకునేందుకు కమ్యూనిటీ హాళ్లు ఉపయోగపడతాయని తెలిపారు.ప్రజల ఆరోగ్యం మెరుగుపడాలంటే నగరంలో పచ్చదనం పెరగాల్సిన అవసరం ఉందని మంత్రి అన్నారు. 50 శాతం గ్రీనరీ ఉండాలన్నది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంకల్పమని, అందుకు అనుగుణంగా నెల్లూరు నగరంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టామని తెలిపారు.తొలి దశలో 12,500 చెట్లను నాటామని, రెండో దశలో మరో 12 వేల చెట్లను నాటనున్నట్లు చెప్పారు.నెల్లూరు నగరాన్ని మరింత ఆహ్లాదకరంగా, ఆరోగ్యకరంగా తీర్చిదిద్దేందుకు అడ్వెంచర్, వాటర్ స్పోర్ట్స్ పార్కులు, ఐస్‌ల్యాండ్‌లను కూడా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.నగర అభివృద్ధిలో భాగంగా రూ.50 కోట్లతో నెక్సస్ రోడ్డును అభివృద్ధి చేస్తున్నామని మంత్రి తెలిపారు. అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులను కూడా వేగవంతం చేశామని చెప్పారు."అభివృద్ధి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం సమాన ప్రాధాన్యత ఇస్తోందని,నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తమ లక్ష్యం" అని స్పష్టం చేశారు.

**వైసీపీపై నారాయణ ఫైర్**

నెల్లూరు నగరం అభివృద్ధి చెందుతుంటే ఓర్వలేక కొందరు వైసీపీ నాయకులు విషం చిమ్ముతున్నారని మంత్రి విమర్శించారు. సీఎస్ఆర్ నిధులతో నగరంలో చెట్లు నాటిస్తుంటే అవగాహన లేకుండా ఆరోపణలు చేశారని మండిపడ్డారు.
ప్రభుత్వానికి ప్రజల నుంచి వస్తున్న ఆదరణ చూసి ఈర్ష్య పడుతున్నారన్నారు .రాజకీయంగా తమ ఉనికిని కాపాడుకునేందుకు కుతంత్రాలు చేస్తున్నారని,వారు ఎన్ని కుట్రలు చేసినా నెల్లూరు అభివృద్ధి ఆగదని తేల్చి చెప్పారు.మాది మాటల ప్రభుత్వం కాదని,చేతల ప్రభుత్వం అని చెప్పారు.ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తామన్నారు ప్రజలు కొంత ఓపిక పడితే అభివృద్ధి ఫలాలను పూర్తిగా అందిస్తామని మంత్రి నారాయణ పేర్కొన్నారు. డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో నారాయణ సార్‌ను కలిసి ఈ ప్రాంతంలో పార్కు ఏర్పాటు చేయాలని ఓ చిన్నారి కోరాడని తెలిపారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన మాట ప్రకారం అద్భుతమైన పార్కును నిర్మించి ప్రారంభించారని అన్నారు. పార్కులో పిల్లలు, పెద్దలకు అవసరమైన అన్ని హంగులు ఏర్పాటు చేశారని, ముఖ్యంగా పార్కు కోరిన బాలుడితోనే పార్కును ప్రారంభింపజేయడం మంత్రి నారాయణ ప్రత్యేకతకు నిదర్శనమన్నారు.ఈ కార్యక్రమంలో మేయర్ దేవరకొండ సుజాత, కమిషనర్ నందన్, డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్లపాక అనూరాధ, మాజీ జెడ్పీటీసీ విజేతా రెడ్డి, నగర పార్టీ అధ్యక్షుడు మామిడాల మధు, డివిజన్ నాయకులు తిరుమల నాయుడు, హేమంత్ కుమార్, బీసీ బాబు తదితరులు పాల్గొన్నారు.

# 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆకట్టుకున్న పోలీసు జాగిలాల విన్యాసాలు

- **తిలకించిన రాష్ట్ర ఆర్థిక & ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు, కలెక్టర్, ఎస్పీ లు**

**అనంతపురం ఆగస్టు 15 అనంత జనశక్తి న్యూస్**



స్థానిక పోలీసు పరేడ్ మైదానంలో శనివారం నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పోలీసు జాగిలాల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. పోలీసు జాగిలాలైన లియో, టైగర్, షైనీ, విక్కీలు ముందుగా ఈ వేడుకలకు ముఖ్య అతిథి అయిన గౌరవ రాష్ట్ర ఆర్థిక & ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు శ్రీ పయ్యావుల కేశవ్ గారికి dog Leo పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికిన విధానం చాలా అద్భుతము. అనంతరం గౌరవ వందనం చేశాయి. విన్యాసాలులో భాగంగా... పేలుడు పదార్థాలు ఉంచిన బాక్సులను వెలికి తీశాయి. పెద్ద పెద్ద ప్రమాదాలను తప్పించడానికి ఈ నైపుణ్యం ఉపయోగపడుతుంది. ఆతర్వాత తన కర్తవ్య నిర్వహణలో భాగంగా ఎన్ని అడ్డంకులు ఎదురైనా దాటకుంటూ లక్ష్యాన్ని ఛేదించేందుకు ఉపయోగపడే హార్డిల్స్ జంపు విన్యాసాలను సులువుగా చేశాయి. అనంతరం... అపరిచిత వ్యక్తులు ఇచ్చే ఆహారాలను పోలీసు జాగిలాలు స్వీకరించకుండా తిరస్కరించే విన్యాసం వీక్షకులను ఆకట్టుకుంది. ఈ నాలుగు జాగిలాలు పేలుడు పదార్థాలు, మాదక ద్రవ్యాలను పసిగట్టడం మరియు హత్యలు, దొంగతనాలు జరిగిన సందర్భాలలో నిందితులను గుర్తించడం కోసం మంగళగిరి ప్రత్యేకంగా శిక్షణ కూడా పొందాయి. హత్య దొంగతనం వంటి నేరాలు జరిగినప్పుడు నిందితులను ఏ విధంగా డాగ్sqiad టీమ్స్ పట్టుకుంటాయి అనే విషయాన్ని డెమో ద్వారా అద్భుతంగా చూపించారు. ఈ డెమో అందరినీ అద్భుతంగా ఆకట్టుకున్నది ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాస్ బాషా పర్యవేక్షణలో ఆర్ ఎస్ ఐ జాఫర్ ఆధ్వర్యంలో డాగ్ హ్యాండ్లర్స్ సూర్యనారాయణ, మనోహర్, భీమ్లా నాయక్, పెద్దన్న లు జాగిలాల విన్యాసాలకు మంచి తర్ఫీదునిచ్చారు.

# ఘనంగా శ్రావణమాస బ్రహ్మోత్సవాలు

**నల్లచెరువు ఆగస్టు 15 అనంత జనశక్తి న్యూస్**



నల్లచెరువు మండల పరిధిలోని పాత రైల్వే స్టేషన్ పరిధిలో వెలసిన పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ పాలపాటి దిన్నే ఆంజనేయ స్వామి వారి శ్రావణమాస బ్రహ్మోత్సవాల సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆదేశాల మేరకు మండల కన్వీనర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించారు ఈ బ్రహ్మోత్సవాలకు విచ్చేసిన భక్తులకు ఎటువంటి ఆటంకాలు జరగకుండా చూసేలే ఆలయ ఈవో సిబ్బందిని ఏర్పాటు చేసారు శ్రీ పాలపాటి దిన్నే ప్రయానికుల సౌకర్యార్థం ఏపీఎస్ఆర్టీసీ డిపో మేనేజర్ రమణయ్య సీనియర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పెద్దన్న ఎం ఎఫ్ రామకృష్ణ ఆధ్వర్యంలో స్పెషల్ బస్సులను ఏర్పాటు చేశారు. కదిరి డిపో కండక్టర్ ఎన్.పి కుంట వెంకటరమణ వారి దంపతుల కుమార్తెకు ఉద్యోగం వస్తే మొదటి జీతం స్వామివారికి సమర్పిస్తామని ముక్కోవడంతో ఉద్యోగం వచ్చిన వెంటనే 53,116 రూపాయలు మరియు మూడు బియ్యం బస్తాలు స్వామి వారికి సమర్పించారు వీరిని ఆలయ సిబ్బంది సన్మానించి స్వామి వారి చిత్రపటాన్ని అందజేశారు. ఈ బ్రహ్మోత్సవాలకు అధిక భక్తులు సంఖ్యలో వచ్చి స్వామివారి తీర్థ ప్రసాదం ప్రసాదాలు స్వీకరించారు అనంతరం ఆలయ సిబ్బంది అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఘనంగా శ్రావణమాస బ్రహ్మోత్సవాలు

# అనంత మదర్స్ మిల్క్ బ్యాంక్ కు జిల్లా స్థాయిలో మరో అవార్డు

**అనంతపురం ఆగస్ట్ 15,అనంత జనశక్తి న్యూస్**



అనంతపురంలోని ప్రభుత్వ సర్వజనాస్పత్రిలో ఏర్పాటు చేసిన అనంత మదర్స్ మిల్క్ బ్యాంక్ కు మరో అవార్డు దక్కింది. అనంతపురంలోని పోలీస్ పరేడ్ మైదానంలో శనివారం ఏర్పాటు చేసిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేదికపై రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ నుంచి అవార్డును ఆర్ఎంఓ డాక్టర్ గుజ్జుల హేమలత, అనంత మదర్స్ మిల్క్ బ్యాంక్ నోడల్ ఆఫీసర్, పీడియాట్రిక్ డాక్టర్ బండి హరిణి తమ సిబ్బందితో కలసి అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, కలెక్టర్ ఆనంద్ సమక్షంలో అందుకున్నారు. అనంతపురంలో 2025 ఏప్రిల్ 8న లాంఛనంగా ప్రారంభించిన అనంత మదర్స్ మిల్క్ బ్యాంక్ తొలి ఏడాదిలోనే రాష్ట్రంలోనే నెంబర్ 1 స్థాయికి ఎదిగిన సంగతి తెలిసిందే. వేలాది మంది తల్లులతో సేకరించిన వేలాది లీటర్ల పాలను భద్రపరచి, లక్షలాది మంది పాలు లేని పిల్లలకు ఉచితంగా అందజేస్తూ ఊపిరి పోస్తున్న అనంత మదర్స్ మిల్క్ బ్యాంక్ జాతీయ స్థాయి గుర్తింపు దిశగా అడుగులు వేస్తోంది. ఏపీలో మొత్తం మూడు మిల్క్ బ్యాంక్ లు ఉండగా, అనంత మదర్స్ మిల్క్ బ్యాంక్ ఇప్పుడు రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది. ఇప్పటికే ఎన్నో అవార్డులు, రివార్డులు సొంతం చేసుకున్న అనంత మదర్స్ మిల్క్ బ్యాంక్ నిస్వార్థ సేవలకు గుర్తింపుగా స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన స్టాల్ కు తొలి బహుమతి రావడం అందరిలో ఆనందం నింపింది. మదర్స్ మిల్క్ బ్యాంక్ రూపకర్త డాక్టర్ గుజ్జుల హేమలత, నోడల్ ఆఫీసర్ డాక్టర్ బండి హరిణి, స్టాఫ్ నర్సులు బోయ బళ్లారి సుకన్య, సునీత, మానస, హైమావతి, రమాదేవి, సిబ్బంది సాయి, సెక్యూరిటీ సిబ్బంది శోభ, సుగుణ, జుబేదా, సరోజ మంత్రి పయ్యావుల నుంచి అవార్డు అందుకున్నారు. మంత్రి పయ్యావుల సహా ఎమ్మెల్యే దగ్గుపాటి, కలెక్టర్ ఆనంద్ అభినందించారు. ఇదే స్ఫూర్తితో ముందుకు సాగి.. జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు.

# విద్యా వ్యవస్థలో లోపాలు

**న్యూఢిల్లీ, ఆగస్ట్ 15, అనంతజనశక్తి న్యూస్**



దేశంలో ఉద్యోగాల కోసం ఏళ్ల తరబడి కష్టపడుతూ, నోటిఫికేషన్ల కోసం ఎదురుచూసే కోట్లాది మంది నిరుద్యోగ యువతకు నిరాశే ఎదురవుతోంది. చదువు పూర్తి చేసి ఉద్యోగం సాధించాలనే పట్టుదలతో పగలు, రాత్రి తేడా లేకుండా శ్రమిస్తున్న యువతకు విద్యా వ్యవస్థలోని లోపాలు, పేపర్ లీకేజీలు, నియామకాలలో జరుగుతున్న అక్రమాలు పెద్ద శాపంగా మారాయి. అర్హత, ప్రతిభ ఉన్నప్పటికీ సరైన ఉద్యోగం దక్కక లక్షలాది మంది నిరుద్యోగులు మానసిక వేదనకు గురవుతున్నారు. కనీస సౌకర్యాలు లేని కళాశాలలు, ఆలస్యమవుతున్న నియామక ప్రక్రియలు వారి భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మారుస్తున్నాయి. ఉద్యోగం సాధించి తమ కుటుంబాలను ఆదుకోవాలనుకునే నిరుద్యోగుల ఆవేదన, వారి హక్కుల కోసం చేసే పోరాటాలు ఈనాడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. ఈ నేపథ్యంలో పతంజలి యోగపీఠంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో యోగా గురు స్వామి రామ్‌దేవ్ మాట్లాడారు. ప్రస్తుతం దేశంలో విద్యార్థులు రోడ్డెక్కి చేస్తున్న నిరసనలు విద్యా వ్యవస్థ, ఉద్యోగ నియామకాలలోని తీవ్రమైన సమస్యలకు అద్దం పడుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. జార్ఖండ్‌తో పాటు పలు ప్రాంతాల్లో పాఠశాలలు, కళాశాలల్లో ఉపాధ్యాయులు, పుస్తకాలు, విద్యుత్, మంచినీరు, మరుగుదొడ్లు వంటి కనీస వసతులు లేకపోవడం వల్లే విద్యార్థులు ఆందోళనలు చేస్తున్నారని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న పేపర్ లీకేజీలు, కాపీయింగ్ ఉదంతాలు నిరుద్యోగుల భవిష్యత్తును దెబ్బతీస్తున్నాయని వ్యాఖ్యానించారు. ప్రభుత్వ ఉద్యోగాల నియామకాలపై రామ్‌దేవ్ సంచలన ఆరోపణలు చేశారు. ముఖ్యంగా ఇంటర్వ్యూల సమయంలోనే అత్యధికంగా 90 శాతం వరకు అవినీతి జరుగుతోందని అన్నారు. కులం, సామాజిక వర్గం ఆధారంగా కొందరికి లబ్ధి చేకూరుస్తూ, అసలైన ప్రతిభావంతులకు అన్యాయం చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రజల ఆగ్రహం పెరిగి మరిన్ని ఆందోళనలకు దారితీయక ముందే ఈ వ్యవస్థను ప్రక్షాళన చేయాలని హెచ్చరించారు. నిరసనల పేరుతో హింస, అరాచకాలను తాను సమర్థించనని, అయితే అవినీతి ఆరోపణలను తేలిగ్గా తీసిపారేయకూడదని ఆయన స్పష్టం చేశారు. అలాగే అధికార, ప్రతిపక్షాలు ఒకరినొకరు శత్రువులుగా చూడకుండా పరస్పర గౌరవంతో వ్యవహరించాలని పిలుపునిచ్చారు.

అనంత జనశక్తి
జనం కోసమే మా అక్షరం



# పక్క రాష్ట్రాలు మనవైపు చూసేలా అభివృద్ధి సాధిద్దాం

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేసిన అనంతరం ఆయన ప్రసంగిస్తూ విద్యా రంగంలో తమ ప్రభుత్వం ఎన్నో సంస్కరణలు తీసుకొస్తోందన్నారు. పాఠ్యపుస్తకాలపై సీఎం ఫొటో, తన ఫొటో లేదని, ర్యాంకులు సాధించిన విద్యార్థుల ఫొటోలను వేశామన్నారు.

"విద్యను ఉపాధి రంగానికి అనుసంధానం చేస్తున్నాం. రాజధాని అమరావతికి కేంద్రం చట్టబద్ధత కల్పించింది. పోలవరం నిర్మాణం, విశాఖ స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ, రైల్వే జోన్ సాధించాం. అభివృద్ధి, సంక్షేమం మన ప్రభుత్వానికి జోడెద్దులు. పెద్ద పెద్ద పరిశ్రమలు వచ్చి రాష్ట్రానికి చిరునామాగా మారాయి. ఐదేళ్లలో యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. ఇంకా ఎన్నేళ్లు ఉద్యోగాలు, ఉపాధి కోసం పక్క రాష్ట్రాల వైపు చూస్తాం? అన్నిరంగాల్లో ఏపీని ముందువరుసలో ఉంచేందుకు కృషి చేస్తున్నాం. కులం, మతం, ప్రాంతాలకతీతంగా రాష్ట్రాభివృద్ధికి కృషి చేయాలని ప్రమాణం చేద్దాం. కసితో, పట్టుదలతో పనిచేద్దాం. పక్క రాష్ట్రాలు మనవైపు చూసేలా అభివృద్ధి చేద్దాం" అని మంత్రి లోకేశ్ పిలుపునిచ్చారు.

**యువత ఇతర రాష్ట్రాలకు వెళ్లొద్దు: లోకేశ్**

విజయవాడలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన జాతీయ పతాకం ప్రాధాన్యత, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, విద్యా రంగంలో సంస్కరణలు, ఉద్యోగాల కల్పన, అమరావతి, పోలవరం, విశాఖ స్టీల్ ప్లాంట్‌తో పాటు రాష్ట్ర భవిష్యత్ అభివృద్ధిపై కీలక వ్యాఖ్యలు చేశారు. 2047 నాటికి వికసిత



ఆంధ్రప్రదేశ్‌ను సాధించేందుకు ప్రతి ఒక్కరూ కసితో పనిచేయాలని పిలుపునిచ్చారు.

**కులమతాలకు అతీతమైన జెండా పండుగ**

కులం, మతం అనే భేదాలు లేని ఏకైక జాతీయ పండుగ స్వాతంత్ర్య దినోత్సవమని నారా లోకేష్ అన్నారు. విజయవాడలోని వేడుకల వాతావరణం చూసినప్పుడు తన స్కూల్ రోజులు గుర్తుకొచ్చాయని చెప్పారు. చిన్నతనంలో జెండాలు కట్టి, వివిధ పోటీల్లో పాల్గొని, జెండా పండుగ సందర్భంగా బహుమతులు అందుకునే వాళ్లమని గుర్తుచేసుకున్నారు. ప్రతి ఇంటిపైనా జాతీయ జెండా ఎగురవేయాలని ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపును ప్రతి ఒక్కరూ పాటించాలని కోరారు.

**ఎన్టీఆర్ జిల్లాలో జెండా ఎగురవేయడం ఆనందంగా ఉంది**

తన తాత, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు నడయాడిన జిల్లాలో జాతీయ పతాకాన్ని ఎగురవేయడం తనకు ఎంతో ఆనందంగా ఉందని నారా లోకేష్ అన్నారు. ఈ ప్రాంత అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. స్వర్ణాంధ్ర లక్ష్యాలకు అనుగుణంగా ఎన్టీఆర్ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని ఆకాంక్షించారు.

**విద్యా రంగంలో అనేక సంస్కరణలు**

విద్యాశాఖ మంత్రిగా పనిచేస్తున్న సమయంలో విద్యా రంగంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చామని లోకేష్ తెలిపారు. విద్యార్థులకు స్ఫూర్తినిచ్చేలా చాగంటి కోటేశ్వరరావు వంటి ప్రముఖులను నియమించామని చెప్పారు. "అమ్మకు చెప్పలేని పని చేయకండి" అనే చాగంటి కోటేశ్వరరావు మాటలు తనను ఎంతో ప్రభావితం చేశాయని పేర్కొన్నారు. విద్యార్థులు మంచి విలువలను అలవర్చుకోవాలని, ముఖ్యంగా మహిళలను గౌరవిస్తూ వారికి భరోసా కల్పించే విధంగా సమాజం ముందుకు సాగాలని సూచించారు.

# 'వందేమాతరం' గీతాలాపన

**- రాజకీయ దుమారం**

న్యూఢిల్లీ, ఆగస్ట్ 15, అనంతజనశక్తి న్యూస్

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఢిల్లీలోని కాంగ్రెస్ ప్రధాన కార్యాలయంలో జాతీయ పతాకావిష్కరణ అనంతరం జరిగిన 'వందేమాతరం' గీతాలాపన రాజకీయ దుమారానికి దారితీసింది. సాధారణంగా గీతంలోని మొదటి విభాగాన్ని మాత్రమే పాడటం ఆనవాయితీ కాగా, కాంగ్రెస్ కార్యకర్తలు ఆ తర్వాత కూడా ఆలపించడం కొనసాగించారు. ఈ సమయంలో రాహుల్ గాంధీ, సోనియా గాంధీలు పాటను నిలిపివేయాలని సైగలు చేసినప్పటికీ కార్యకర్తలు పాడుతూనే ఉన్నారు. పరిస్థితిని గమనించిన కాంగ్రెస్ సేవా దళ్ మాజీ అధ్యక్షుడు లాల్‌జీ దేశాయ్ జోక్యం చేసుకుని, గీతాన్ని పూర్తి చేయించారు. ఈ కార్యక్రమం పూర్తయిన తర్వాత రాహుల్, సోనియా ఇద్దరూ దేశాయ్‌తో ఈ విషయమై చర్చించడం కనిపించింది.

పాట నిగమనాన్ని అడ్డుకునేందుకు అధినేతలు ప్రయత్నించిన సమయంలో లాల్‌జీ దేశాయ్ వారికి నచ్చజెప్పి గీతాన్ని కొనసాగించేలా చూశారు. దీనికి సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో భారతీయ జనతా పార్టీ కాంగ్రెస్‌పై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించింది. కాంగ్రెస్ ప్రధాన కార్యాలయంలోనే జాతీయ గేయానికి అడ్డంకులు సృష్టించడం అత్యంత దురదృష్టకరమని బీజేపీ నాయకుడు షానవాజ్ హుస్సేన్ వ్యాఖ్యానిం



చారు. కాంగ్రెస్ హయాంలో కూడా వందేమాతరం విషయంలో ఇలాంటి వివాదాలు వచ్చాయని గుర్తుచేసిన ఆయన, ఎర్రకోటలో జరిగిన ప్రధాన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేలు గైర్హాజరు కావడంపైనా ప్రశ్నలు గుప్పించారు.

బీజేపీ ఆరోపణలను కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జైరాం రమేష్ గట్టిగా తిప్పికొట్టారు. అక్కడేమీ వివాదం జరగలేదని, చాలా సేపటి నుంచి నుంచుని ఉన్న కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కూర్చోమని మాత్రమే సోనియా గాంధీ సూచించారని ఆయన స్పష్టత ఇచ్చారు. బీజేపీ కావాలనే ఈ ఘటనను వక్రీకరిస్తోందని మండిపడ్డారు. ఈ సందర్భంగా 1937 అక్టోబర్ 28న కలకత్తాలో జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశాన్ని జైరాం రమేష్ ప్రస్తావించారు. నాటి సమావేశంలో గురుదేవ్ రవీంద్రనాథ్ ఠాగూర్ ఇచ్చిన సలహా మేరకు, కాంగ్రెస్ కార్యక్రమాల్లో వందేమాతరం ప్రారంభ పంక్తులను మాత్రమే ఆలపించాలని నిర్ణయించారని, దాన్నే ఒక సాంప్రదాయంగా పాటిస్తున్నామని గుర్తుచేశారు. ఇదే క్రమంలో ఎర్రకోటపై ప్రధాని చేసిన ప్రసంగాన్ని ఎద్దేవా చేస్తూ, 12 ఏళ్లు గడిచినా ఆయన మాటల్లో ఎలాంటి కొత్తదనం లేదని విమర్శించారు.

# తీవ్ర స్థాయిలోకి ఎల్‌నినో శాస్త్రవేత్తలు హెచ్చరిక

**- ఈ ఏడాది లోపు మరింత డేంజర్‌లోకి**

న్యూఢిల్లీ, ఆగస్ట్ 15, అనంతజనశక్తి న్యూస్

ఎల్‌నినో తీవ్రమవుతోందా? ఈ ఏడాది లోపు మరింత డేంజర్‌లోకి వెళ్లనుందా? అంటే అవుననే సమాధానం వస్తోంది. తాజాగా శాస్త్రవేత్తలు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. ఎల్‌నినో బలపడుతోందని.. 2026 చివరి నాటికి అత్యంత తీవ్ర స్థాయికి చేరే అవకాశం ఉందని వార్నింగ్ ఇచ్చారు. పసిఫిక్ మహాసముద్రంలో ఎల్‌నినో పరిస్థితులు క్రమంగా బలపడుతున్నాయి. 2026 ద్వితీయార్థం నాటికి ఇది అత్యంత తీవ్ర స్థాయికి చేరుకునే అవకాశం 90 శాతానికి పైగా ఉందని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు పెరగడం, గాలుల దిశలో మార్పులు వంటి పరిణామాలు ఎల్‌నినో మరింత బలపడేందుకు కారణమవుతున్నాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. అయితే దీని ప్రభావం ప్రతి ప్రాంతంలో ఒకే విధంగా ఉండకపోవచ్చని హెచ్చరిస్తున్నారు. అమెరికా నేషనల్ ఓషియానిక్ అండ్ అట్మాస్ఫెరిక్ అడ్మినిస్ట్రేషన్ తాజా అంచనా ప్రకారం.. తూర్పు పసిఫిక్ మహాసముద్రంలో సముద్ర ఉష్ణోగ్రతలు గత నెలలో మరింత పెరిగాయి. ఎల్‌నినో బలపడుతున్నదనడానికి ఇది కీలక సంకేతంగా పరిగణిస్తున్నారు. భూమధ్యరేఖకు సమీపంలోని పసిఫిక్ ప్రాంతాల్లో కొన్ని చోట్ల సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 డిగ్రీల సెల్సియస్‌కు పైగా నమోదవుతున్నాయి.

సముద్ర ఉపరితలంపై మాత్రమే కాకుండా.. సముద్రం లోతుల్లోనూ వెచ్చని నీరు విస్తరిస్తోంది. దీంతో రానున్న నెలల్లో ఎల్‌నినో మరింత తీవ్రంగా మారేందుకు అదనపు శక్తి లభించే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. పసిఫిక్ ప్రాంతంలో ఇప్పటికే ఎల్‌నినో ప్రభావానికి సంబంధించిన మార్పులు కనిపిస్తున్నాయి. మధ్య, తూర్పు పసిఫిక్ ప్రాంతాల్లో వర్షపాతం పెరుగుతుండగా.. ఇండోనేషియా వంటి ప్రాంతాల్లో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదవుతోంది. ఉష్ణమండల ప్రాంతాల్లో గాలుల నమూనాల్లోనూ గణనీయమైన మార్పులు చోటుచేసుకుంటున్నాయి.

అంతర్జాతీయ వాతావరణ అంచనా సంస్థలు ఉపయోగించే క్లైమేట్ మోడల్స్ ప్రకారం.. ప్రస్తుత ఎల్‌నినో పరిస్థితులు 2026 చివరి వరకు మరింత బలపడే అవకాశం ఉంది. 2026 ద్వితీయార్థం నుంచి 2027 ప్రారంభం వరకు ఇది అత్యంత బలమైన వాతావరణ పరిస్థితిగా మారే అవకాశం 90 శాతానికి పైగా ఉన్న



ట్లు అంచనాలు సూచిస్తున్నాయి. అంతేకాకుండా.. ప్రస్తుత ఎల్‌నినో చారిత్రాత్మక స్థాయికి చేరే అవకాశం 69 శాతం ఉందని అంచనా వేస్తున్నారు. అలా జరిగితే 1950 నుంచి ఆధునిక రికార్డులు అందుబాటులోకి వచ్చిన తర్వాత నమోదైన అత్యంత శక్తివంతమైన ఎల్‌నినో ఘటనల సరసన ఇది నిలిచే అవకాశం ఉంది.

**ఎల్‌నినో అంటే ఏమిటి?**

పసిఫిక్ మహాసముద్రంలోని మధ్య, తూర్పు ప్రాంతాల్లో సముద్ర జలాలు సాధారణం కంటే అసాధారణంగా వేడెక్కినప్పుడు ఏర్పడే సహజ వాతావరణ పరిస్థితినే ఎల్‌నినో అంటారు. ఇది ప్రపంచవ్యాప్తంగా వాతావరణ నమూనాలను ప్రభావితం చేయగలదు. ముఖ్యంగా వర్షపాతం, కరువులు, తీవ్ర ఉష్ణోగ్రతలు, వేడిగాలులు, తుఫానులపై దీని ప్రభావం ఉండొచ్చు.

అయితే ఎల్‌నినో బలపడినంత మాత్రాన ప్రతి ప్రాంతంలో ఒకే రకమైన వాతావరణ పరిస్థితులు ఏర్పడతాయని చెప్పలేమని శాస్త్రవేత్తలు స్పష్టం చేస్తున్నారు. ఎల్‌నినో ప్రభావం పెరిగే అవకాశాలు ఉన్నప్పటికీ.. స్థానిక వాతావరణ పరిస్థితుల ఆధారంగా ప్రాంతాల వారీగా మార్పులు

ఉండొచ్చని చెబుతున్నారు.

ప్రపంచవ్యాప్తంగా వాతావరణ శాస్త్రవేత్తలు ప్రస్తుతం పసిఫిక్ మహాసముద్రంలోని పరిస్థితులను నిశితంగా పరిశీలిస్తున్నారు. ముఖ్యంగా ఎల్‌నినో ప్రభావంతో కాలానుగుణ వర్షపాతం, ఉష్ణోగ్రతల్లో మార్పులు చోటుచేసుకునే దేశాలు ఈ పరిణామాలను ఆసక్తిగా గమనిస్తున్నాయి. సెప్టెంబర్‌లో వెలువడే తాజా అంచనాలతో ఎల్‌నినో ఎంత తీవ్ర స్థాయికి చేరుకుంటుందనే దానిపై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# అరుణాచల్‌ప్రదేశ్‌లో వరద బీభత్సం

**నలుగురి మృతి, ఆర్మీ సిబ్బంది గల్లంతు**

అరుణాచల్ ఆగస్ట్ 15, అనంతజనశక్తి న్యూస్

అరుణాచల్‌ప్రదేశ్‌లో భారీ వర్షాలు తీవ్ర విషాదాన్ని మిగిల్చాయి. ఎగువ సుబన్‌సిరి, దిబాంగ్ వ్యాలీ జిల్లాల్లో కొండచరియలు విరిగిపడటం, ఆకస్మిక వరదల కారణంగా నలుగురు ప్రాణాలు కోల్పోగా, ఐదుగురు ఆర్మీ సిబ్బంది గల్లంతైనట్లు అధికారులు వెల్లడించారు.

ఎగువ సుబన్‌సిరి జిల్లాలో భారీ వర్షాల కారణంగా కొండచరియలు విరిగిపడటంతో నలుగురు మృతి చెందారు. ఘటన జరిగిన ప్రాంతంలో సహాయక చర్యలు మొదలయ్యాయి. భారీ వర్షాలు, ప్రతికూల వాతావరణ పరిస్థితులు సహాయక బృందాలకు



సవాలుగా మారాయి. ఇక, దిబాంగ్ వ్యాలీ జిల్లాలో ఆకస్మిక వరదలు సంభవించడంతో ఐదుగురు ఆర్మీ సిబ్బంది గల్లంతైనట్లు సమాచారం. వారిని గుర్తించేందుకు సైన్యం, స్థానిక యంత్రాంగం గాలింపు చర్యలు చేపట్టాయి. వరద ప్రవాహం తీవ్రంగా ఉండటంతో పలు ప్రాంతాల్లో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది . వర్షాల కారణంగా నదులు, వాగుల్లో నీటిమట్టం పెరిగే అవకాశం ఉండటంతో అధికారులు అప్రమత్తమయ్యారు. ప్రభావిత ప్రాంతాల్లో పరిస్థితిని అధికారులు పర్యవేక్షిస్తున్నారు. గల్లంతైన సైనికుల కోసం గాలింపు కొనసాగుతోంది. భారీ వర్షాల నేపథ్యంలో కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉన్న ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

# పాకిస్తాన్‌లోని 4% హిందువులను సహిస్తున్నాం

**- పాకిస్థాన్ అధ్యక్షుడు ఆసిఫ్ అలీ జర్దారీ**
**- హిందువులపై వివాదాస్పద వ్యాఖ్యలు**
**- 2023 అధికారిక జనగణన ప్రకారం హిందువుల జనాభా 2.17%**

న్యూఢిల్లీ, ఆగస్ట్ 15, అనంతజనశక్తి న్యూస్

పాకిస్తాన్ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆ దేశాధ్యక్షుడు ఆసిఫ్ అలీ జర్దారీ కీలక వ్యాఖ్యలు చేశారు. పాకిస్తాన్‌లో ఉన్న హిందువులను ముస్లింలు "సహిస్తున్నారు" అని అన్నారు. పాక్‌లో 34 శాతం హిందువులు ఉన్నట్లుగా పేర్కొన్నారు. అయితే, పాకిస్తాన్ అధికారిక జనగణన ప్రకారం, పాక్‌లో 2.17 హిందువులు మాత్రమే ఉన్నారు. పాక్‌లో ప్రస్తుతం సుమారుగా 52 లక్షల మంది హిందువులు నివసిస్తున్నారు. వీరంతా ప్రధానంగా సింధ్ ప్రాంతాల్లో విస్తరించి ఉన్నారు.

ఆగస్టు 14న ఇస్లామాబాద్‌లో జరిగిన యాద్గార్ ఎఫతా కార్యక్రమంలో జర్దారీ ప్రసంగించారు. 2025లో భారత్‌తో జరిగిన స్వల్పకాలిక సైనిక ఘర్షణను పాకిస్థాన్ "మార్కాఎహక్"(సత్య యుద్ధం)గా పేర్కొంటోంది. భారత్ గురించి మాట్లాడుతూ.. భారతీయులు వేరే దృక్పథంతో ఉన్నారని, వారికి తమదైన ఎజెండా ఉందని, వారు అఖండ భారత్‌ను నమ్ముతారని, కానీ కొన్ని విషయాలను వారు మరిచిపోతున్నారని అన్నారు. ఇదే కాకుండా ముస్లింలు 34 శాతం హిందూ జనాభాను సహిస్తున్నారని, వారు పాకిస్తాన్‌లో చాలా మంచిగా ఉన్నారని, వారు భారత్ కన్నా పాకిస్తాన్‌లో ఉండేందుకే ఇష్టపడుతారని అన్నారు.

**మిస్టర్ 10% జర్దారీ:**

పాకిస్తాన్ అధ్యక్షుడు ఆసిఫ్ అలీ జర్దారీ గురించి సొంత దేశంలోనే ఒక విమర్శ ఉంది. అంతా అతడిని మిస్టర్ 10%గా పిలుస్తారు. ఏ పని చేయాలన్నా ఆయనకు 10 శాతం కమిషన్ ఇవ్వాల్సిందే అని అక్కడి వారు అనుకుంటారు. అంత అవినీతి చేసిన వ్యక్తిగా ఆయనకు పేరుంది. భార్య బెనజీర్ భుట్టో ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో ప్రభుత్వ కాంట్రాక్టులు, ప్రాజెక్టులు, అనుమతుల విషయంలో 10% కమీషన్ తీసుకుంటారనే ఆరోపణలు రావడంతో ఈ పేరు బాగా పాతుకుపోయింది.

**పాక్‌లో హిందువుల పరిస్థితి:**

పాకిస్థాన్ బ్యూరో ఆఫ్ స్టాటిస్టిక్స్ 2023 జనగణన ప్రకారం దేశంలో 52.1 లక్షల హిందువులు ఉన్నారు. ఇందులో దాదాపు 38.68 లక్షల మందిని "హిందూ జాతి"గా, 13.49 లక్షల మందిని షెడ్యూల్డ్ కాస్ట్‌స్‌గా నమోదు చేశారు. 1941 జనగణనలో ప్రస్తుత పాకిస్తాన్ ప్రాంతంలో 14.6 శాతం మంది హిందువులు ఉండేవారు. 1947 నుంచి 2023 నాటికి ఇది 2.17కు పడిపోయింది. ఆ సమయంలో పాక్‌లో తూర్పు పాకిస్తాన్‌గా బంగ్లాదేశ్ అంతర్భాగంగా ఉండేది. పాకిస్తాన్‌లో హిందూ, క్రైస్తవ బాలికలు, యువతుల బలవంతపు మత మార్పిడులు, అపహరణలు, బలవంతపు వివాహాలు నిత్యకృత్యంగా మారాయి. పంజాబ్, సింధ్ ప్రాంతాల్లో అనేక ఘటనలు చోటుచేసుకున్నాయి. హ్యూమన్ రైట్స్ కమిషన్ ఆఫ్ పాకిస్థాన్ కూడా మైనారిటీ మహిళలు, బాలికల పరిస్థితిపై ఆందోళనలు నమోదు చేసింది. యూఎస్ కమిషన్ ఆన్ ఇంటర్నేషనల్ రిలీజియస్ ఫ్రీడం కూడా మతపరమైన మైనారిటీలపై హింస, బలవంతపు మత



# నిరుపేదలకు రేషన్ కార్డుల్లో విప్లవాత్మక మార్పులు



(మొదటి పేజీ తరువాయి)

3.42 కోట్ల మందికి రూ.14800 కోట్లతో సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని చెప్పారు. BRS ప్రభుత్వంలో 89 లక్షల రేషన్ కార్డులు ఉంటే.. వాటిని 2.80 కోట్లకు పెంచామని తెలిపారు. రేషన్ కార్డుల మంజూరు.. నిరంతర ప్రక్రియ అని స్పష్టం చేశారు. BRS పార్టీలోని నేతలు పదే పదే అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు. మేడిగడ్డ, సుందిళ్ల నుంచి చుక్క నీరు తీసుకోకుండా దేశంలోనే ఎక్కువ ధాన్యాన్ని తెలంగాణలో పండించామన్నారు. వరి కొనుగోళ్లలో రూ.90 వేల కోట్లు.. రైతుల ఖాతాల్లో వేశామని అన్నారు. ఈరోజు సంగారెడ్డి చరిత్రలోనే కాదు, తెలంగాణ చరిత్రలోనే ప్రత్యేకమైన రోజుగా నిలిచిపోనుందన్నారు.

తెలంగాణ ఏర్పడ్డ తర్వాత పదేళ్లు అధికారంలో ఉన్నవాళ్లు రేషన్ కార్డులు ఇవ్వలేదని మంత్రి విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక నిరుపేదలకు రేషన్ కార్డుల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చిందని వెల్లడించారు. కొత్తగా 16 లక్షల మందికి రేషన్ కార్డులు ఇచ్చామని అన్నారు. BRS హయాంలో రేషన్ కింద దొడ్డు బియ్యం ఇచ్చారని.. అప్పుడు ఆ బియ్యాన్ని ఎవరూ తినకుండా కిలో రూ.10కి అమ్ముకునే వారని తెలిపారు. కాంగ్రెస్ వచ్చాక సన్న వడ్లకి రూ.500 బోనస్ ఇచ్చి కొనుగోలు చేసి వాటినే పంపిణీ చేస్తున్నామని చెప్పారు. నాణ్యత ఉన్న సన్న బియ్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పంపిణీ చేస్తోందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

# ఆర్టికల్ 370 రద్దు కాకుంటే.. పీఓకే కూడా కాశ్మీర్‌లో కలిసేదే..



**- పీఓకే పరిస్థితులు చాలా బాధిస్తున్నాయి..**
**- సీఎం ఒమర్ అబ్దుల్లా కీలక వ్యాఖ్యలు**

న్యూఢిల్లీ, ఆగస్ట్ 15, అనంతజనశక్తి న్యూస్

జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా కీలక వ్యాఖ్యలు చేశారు. 2019లో జమ్మూ కాశ్మీర్ పరిస్థితి మారకుంటే , పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ (పీఓకే) ప్రజలు కూడా భారత్‌లో తిరిగి కలవాలని కోరుతూ ఈ రోజు వీధుల్లో నిరసన చేసేవారని అన్నారు. శ్రీనగర్‌లోని బక్షీ స్టేడియంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఈ వ్యాఖ్యలు చేశారు. పీఓకేలో ప్రజాస్వామ్య హక్కుల కోసం నిరసనలు చేపట్టిన ప్రజలు ప్రాణాలు కోల్పోవడం, మరికొందరు గాయపడటం, అరెస్టు కావడం తనను బాధించిందని తెలిపారు.

1947లో పాకిస్తాన్ నుంచి వచ్చిన గిరిజన ఆక్రమనదారుల దాడుల్ని ఎదురించి భారత్‌లో విలీనం కావాలని నిర్ణయించుకున్న కాశ్మీరీల నిర్ణయం సరైనదే అని నేడు పీఓకే పరిస్థితిని చూస్తే అర్థమవుతోందని అన్నారు. ఆ సమయంలో భారత్ సైన్యం కాశ్మీర్ చేరుకునే ముందే స్థానికులు ఆక్రమణదారులపై దాడికి సిద్ధమయ్యారని అన్నారు. జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీలో పీఓకే ప్రాంతానికి సంబంధించిన కొన్ని స్థానాలు ఖాళీగా ఉన్నాయని, ఏదో రోజు ఆ ప్రాంతం కూడా భారత్‌లో కలుస్తుందనే ఆశ ఉందని అన్నారు. జమ్మూ కశ్మీర్‌కు రాష్ట్ర హోదా, రాజ్యాంగపరమైన హామీల పునరుద్ధరణ కోసం తన ప్రభుత్వం పోరాటం కొనసాగిస్తుందని ఒమర్ అబ్దుల్లా స్పష్టం చేశారు.

2019లో కేంద్రంలోని బీజేపీ సర్కార్ జమ్మూ కాశ్మీర్ స్వయంప్రతిపత్తిని రద్దు చేసింది. ఆర్టికల్ 370 రద్దు చేయడంతో పాటు జమ్మూ కాశ్మీర్‌ను లడఖ్, జమ్మూకాశ్మీర్‌గా విభజించింది. అయితే, ఒమర్ అబ్దుల్లా చేసిన వ్యాఖ్యలపై బీజేపీ మండిపడుతోంది. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి రాజకీయ వ్యాఖ్యలు చేయడం సరికాదని ప్రతిపక్ష నేత సునీల్ శర్మ విమర్శించారు. సీఎం వ్యాఖ్యలు బాధ్యతారహితమైందిగా పేర్కొన్నారు.

# అది మా గొంతును అణచివేసే ప్రయత్నమే

**– సీజేపీ ఇన్‌స్టాగ్రామ్ ఖాతా నిలిపివేత**
**– కొద్దిసేపు అంతరాయం**
**– సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ ఆగ్రహం**

న్యూఢిల్లీ, ఆగస్ట్ 15, అనంతజనశక్తి న్యూస్

కాక్రోచ్ జనతా పార్టీ అధికారిక ఇన్‌స్టాగ్రామ్ ఖాతా శనివారం ఉదయం కొద్ది సేపు నిలిచిపోయింది. స్వాతంత్ర్య దినోత్సవం రోజున తమ గొంతును అణచివేసే ప్రయత్నం జరిగిందని ఆ పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే ఆరోపించారు. ఉదయం 6.16 గంటలకు ఖాతా తొలగించారని ఎక్స్‌లో ఆయన పోస్టు చేశారు. 6.45 గంటలకు ఖాతాను పునరుద్ధరించినట్లు మరో పోస్టులో తెలిపారు. ఇలాంటి చర్యలకు తాము భయపడమని దీప్కే పేర్కొన్నారు. తమను అడ్డుకోవాలనుకునేవారు స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఎంచుకోవడం సిగ్గుచేటని విమర్శించారు. ప్రధాని మోదీ ఎర్రకోట నుంచి జాతినుద్దేశించి ప్రసంగించడానికి ముందు ఈ ఘటన చోటుచేసుకోవడం గమనార్హం.

''స్కూల్ ఠీక్ కరో'' ప్రారంభం

దేశవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి ఏ పార్టీ అధికారంలో ఉన్నా మారడం లేదని దీప్కే అన్నారు. మహారాష్ట్రలోని హింగోలి జిల్లాలోని తన సొంత గ్రామమైన సంతుక్ పింప్రీ నుంచి ''స్కూల్ ఠీక్ కరో'' ప్రచారాన్ని ఆయన ప్రారంభించారు. పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనపై తల్లిదండ్రులు, గ్రామస్థులు, సర్పంచ్‌లు సామాజిక తనిఖీలు చేసి నిలదీయాల్సిన సమయం వచ్చిందని పిలుపునిచ్చారు. భారీ ప్రచారాలకు ఖర్చు చేసే డబ్బును గ్రామీణ పాఠశాలలు, విద్యార్థుల కోసం వెచ్చిస్తే మరింత ప్రయోజనం ఉంటుందని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమం కోసం తాము బృందాలను ఏర్పాటు చేశామని, వారు గ్రామాలను సందర్శించి ప్రజల్లో చైతన్యం తీసుకువస్తారని తెలిపారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 80 ఏళ్లు అవుతున్నా గ్రామీణ విద్యార్థులు పాఠశాలల్లో కనీస సౌకర్యాల కోసం ఇంకా ఎదురుచూసే పరిస్థితి ఉండకూడదని దీప్కే పేర్కొన్నారు.

# హద్దులు దాటొద్దు.. నా పరువు తీయొద్దు: భార్యకు గోవిందా హెచ్చరిక



ప్రముఖ బాలీవుడ్ నటుడు గోవిందా(, ఆయన భార్య సునీతా ఆహుజా మధ్య కొంతకాలంగా విభేదాలు కొనసాగుతున్న సంగతి తెలిసిందే. గోవిందా పలువురు కథానాయికలతో సంబంధాలు పెట్టుకొని తనను మోసం చేశారంటూ ఇటీవల సునీత సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం గోవిందాతో కలసి 'రూప' సినిమాలో నటిస్తున్న కోమల్ రాణి స్వర్ణకార్‌తోనూ ఆయనకు సంబంధం ఉందంటూ సునీత వ్యాఖ్యానించారు. దీనిపై తాజాగా గోవిందా స్పందించారు. తన పరువుప్రతిష్ఠలకు భంగం కలిగించే వ్యాఖ్యలు చేయకుండా హద్దుల్లో ఉండాలంటూ హెచ్చరించారు.

"చాలా కాలం తరువాత నేను ఓ సినిమా చేస్తున్నాను. ఇలాంటి సమయంలో నువ్వు నా పరువు తీసేందుకు, నాకు అభిమానుల మద్దతు లేకుండా చేయడానికి, ఈ సినిమాతో నేను నష్టపోయేలా చేయడానికి ప్రయత్నిస్తున్నావు. నువ్వు ఫుడ్ షో చేస్తున్నప్పుడు నా సపోర్ట్ కోసం నన్ను ఆ కార్యక్రమానికి ఆహ్వానించావు. అది నీ హక్కు. కానీ నేను ఓ ప్రాజెక్టును మొదలుపెట్టిన సమయంలో ఇలా చేయడం సరికాదు. సామాన్య కుటుంబం నుంచి ఇండస్ట్రీకి వచ్చినవారిని(కోమల్‌రాణి స్వర్ణకార్‌ను ఉద్దేశించి) ఇలా అవమానపరిచి, భయపెట్టి వారు బలవంతంగా ఇక్కడి నుంచి వెళ్లిపోయేలా చేయొద్దు. నీ వెనుక ఓ గ్యాంగ్ ఉంది. వాళ్ల అండతో నువ్వు రెచ్చిపోయి మాట్లాడొద్దు. నీకు మళ్లీ నా మద్దతు అవసరమయ్యే రోజు రావొచ్చు. కాబట్టి దయచేసి పాడ్‌కాస్ట్‌లలో ఇలా బహిరంగంగా హద్దుమీరి వ్యాఖ్యలు చేయొద్దు సునీతాజీ! థ్యాంక్యూ" అని గోవిందా పేర్కొన్నారు.

# పోతురాజు వీరంగం



దివంగత నటుడు శ్రీహరి తనయుడు మేఘాంశ్ శ్రీహరి హీరోగా లెల్లా రోహిత్ దర్శకత్వంలో ఓ చిత్రం రూపొందుతోంది. లెల్లా రాహుల్ నిర్మిస్తున్నారు. ఈ రోజు శ్రీహరి జయంతి సందర్భంగా శుక్రవారం ఈ సినిమా నుంచి మేఘాంశ్ ఫస్ట్‌లుక్‌ని విడుదల చేశారు. అందులో తెలంగాణ సంస్కృతిలో భాగమైన పోతురాజు ఆహార్యంలో మేఘాంశ్ కనిపించిన తీరు..

ఆయన వెనక అదే గెటప్‌లో శ్రీహరిని చూపించడం ఆసక్తి రేకెత్తించింది. "అన్ని వర్గాల ప్రేక్షకుల్ని మెప్పించే ఆసక్తికర కథతో రూపొందుతున్న చిత్రమిది. ఇప్పటికే 50శాతం చిత్రీకరణ పూర్తయింది. త్వరలోనే టైటిల్‌తో పాటు మరిన్ని వివరాల్ని ప్రకటిస్తాం" అని చిత్ర బృందం తెలిపింది.

# అప్పుడు బెదిరించారు.. నంబర్ లీక్ చేశారు: విక్రాంత్ మాస్సే



సోషల్ మీడియాలో వచ్చే ట్రోలింగ్, అసభ్య కామెంట్స్ తన మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపాయని నటుడు విక్రాంత్ మాస్సే తెలిపారు. 'ది సబర్మతి రిపోర్ట్' సినిమా విడుదలైన తర్వాత తాను ఎదుర్కొన్న చేదు అనుభవాలను ఓ టాక్ షోలో పంచుకున్నారు. "నేను ది సబర్మతి రిపోర్ట్ చేసినందుకు గర్వపడుతున్నాను. చాలామంది ఈ చిత్రంపై విమర్శలు గుప్పించారు. నన్ను అసభ్యంగా తిట్టారు. నా వాట్సాప్ నంబర్, కారు నంబర్ లీక్ చేశారు. కొందరు బహిరంగంగానే నన్ను బెదిరించారు. అప్పటికి మాకు బాబు పుట్టి ఆరు నెలలే. ఆ బెదిరింపులతో తీవ్రంగా ప్రభావితమయ్యాను. అలా బెదిరించే వారంతా పిరికివారని తర్వాత అర్థం చేసుకున్నాను. జనాలు నా గురించి ఏం మాట్లాడుకుంటున్నారనేది నాకు అనవసరం. నా కుటుంబం, నా అనుకున్న వారి బాధ్యతే నాకు ముఖ్యం. వారికి మాత్రమే నేను జవాబుదారీ" అని విక్రాంత్ తెలిపారు. 2002 గోద్రా రైలు ఘటన ఆధారంగా తెరకెక్కిన పొలిటికల్ థ్రిల్లర్ 'ది సబర్మతి రిపోర్ట్' 2024 నవంబర్‌లో విడుదలైంది. ప్రస్తుతం విక్రాంత్ మాస్సే నటించిన 'ముసాఫిర్ కేఫ్' సీజన్ 2 నెట్‌ఫ్లిక్స్‌లో అందుబాటులో ఉంది.

# స్వాతంత్ర్య దినోత్సవం.. నాకు పండగలాంటిది: రకుల్



స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రముఖ నటి రకుల్ ప్రీత్ సింగ్ తన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఆర్మీ కుటుం బంలో జన్మించిన తనకు ఆగస్టు 15 అంటే ఎనలేని అభిమానమని తెలిపారు. రకుల్ తండ్రి కుల్విందర్ సింగ్.. భారత సైన్యంలో కల్నల్‌గా విధులు నిర్వర్తించి పదవీ విరమణ పొందారు. ఆయన బదిలీల కారణంగా రకుల్ బాల్యమంతా బోర్డర్ ఏరియాల్లో, ఆర్మీ వాతావరణంలోనే గడిచింది. "ఆర్మీ కుటుంబంలో పుట్టిన నాకు స్వాతంత్ర్య దినోత్సవం అంటే సాధారణ సెలవురోజు కాదు.. అదో పెద్ద పండగ. నేను దిల్లీలోని ఆర్మీ పబ్లిక్ స్కూల్‌లో చదువుకున్నాను. ఆగస్టు 15న.. మా పాఠశాలలో జరిగిన వేడుకలు నా జీవితంలో అత్యుత్తమ జ్ఞాపకాలుగా నిలిచిపోయాయి. పాఠశాల రోజుల్లో దేశభక్తి గీతాల పోటీల్లో ఎంతో ఉత్సాహంగా పాల్గొనేదాన్ని. దేశం కోసం పాటలు పాడడం ఎంతో గర్వంగా అనిపిం చేది " అని రకుల్ ఓ ఇంట ర్వ్యూలో గుర్తుచేసుకున్నారు. రకుల్ సినిమాల విషయానికొస్తే.. దర్శకుడు నితేశ్ తివారీ భారీ బడ్జెట్‌తో తెరకెక్కిస్తోన్న 'రామాయణ' చిత్రంలో ఓ పాత్ర పోషిస్తున్నారు. ఇందులో ఆమె 'శూర్పణఖ'గా కనిపించనున్నారు.

# హాకీ ప్రపంచ కప్.. తొలి మ్యాచ్‌లో అదరగొట్టిన భారత్



నెదర్లాండ్స్‌లో జరుగుతున్న హాకీ ప్రపంచ కప్‌లో భారత పురుషుల జట్టు శుభారంభం చేసింది. పూల్ డిలో వేల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో హర్మన్‌ప్రీత్‌సేన 3-1 తేడాతో విజయం సాధించింది. భారత్‌కు మొత్తం ఐదు పెనాల్టీ కార్నర్‌లు లభించగా.. మూడింటిని గోల్స్‌గా మార్చింది. తొలి క్వార్టర్‌లో సంజయ్ (8వ నిమిషం) గోల్ చేయడంతో భారత్ ఖాతా తెరిచింది. తర్వాత హర్మన్‌ప్రీత్ గోల్‌తో (11వ నిమిషం) భారత్ మరింత ఆధిక్యంలోకి వెళ్లింది. రెండో క్వార్టర్‌లో ఇరుజట్లూ ఒక్క గోల్ చేయలేకపోయాయి. మూడో క్వార్టర్‌లో హర్మన్‌ప్రీత్ తన రెండో గోల్ (43వ నిమిషం) చేయడంతో భారత్ తిరుగులేని ఆధిక్యం సంపాదించింది. వేల్స్ తరఫున 56వ నిమిషంలో సామ్ వెల్ష్ గోల్ చేశాడు. ఆగస్టు 17న ఇంగ్లాండ్‌తో భారత్ తలపడనుంది.

# బంగ్లాతో టెస్టు.. రెండో ఇన్నింగ్స్‌లోనూ ఆస్ట్రేలియాకు కష్టాలే




సొంత మైదానంలో బంగ్లాదేశ్‌ను కట్టడి చేద్దామని భావించిన ఆస్ట్రేలియా చివరికి కష్టాల్లో పడింది. మొదటి ఇన్నింగ్స్‌లో 198 పరుగులకే కుప్పకూలిన ఆ జట్టు.. బౌలింగ్‌లోనూ విఫలమై నిరాశపరిచింది. తన్జిద్ హసన్ (101) సెంచరీ, నజ్ముల్ శాంటో (84), మెహిదీ హసన్ మిరాజ్ (65) అర్ధశతకాలు సాధించడంతో బంగ్లా తొలి ఇన్నింగ్స్‌లో 426 పరుగులు చేసింది. మూడో రోజు ఆట ముగిసే సమయానికి ఆసీస్ రెండో ఇన్నింగ్స్ స్కోరు 161/4. ఇంకా 67 పరుగులు వెనుకబడే ఉంది. ప్రస్తుతం క్రీజ్‌లో కామెరూన్ గ్రీన్ (43*), అలెక్స్ కేరీ (19*) ఉన్నారు. బంగ్లా బౌలర్ల దెబ్బకు నిలవలేక.. బంగ్లాదేశ్ బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో ఆస్ట్రేలియా బ్యాటర్లు ఇబ్బంది పడ్డారు. 228 పరుగుల భారీ లోటుతో రెండో ఇన్నింగ్స్‌ను ప్రారంభించిన ఆస్ట్రేలియా అప్పడే నాలుగు వికెట్లను కోల్పోయి కష్టాల్లో పడింది. జేక్ వెదర్లాండ్ (0) డకౌట్ కాగా.. ట్రావిస్ హెడ్ (17), మార్నస్ లబుషేన్ (31), స్టీవ్ స్మిత్ (44) పరుగులు చేశారు. హసన్ మహ్మూద్ 2.. తైజుల్ ఇస్లామ్, మెహిదీ చెరో వికెట్ తీశారు. ఓవర్‌నైట్ 351/6 స్కో రుతో మూడో రోజు ఆటను ప్రా రం భించిన బంగ్లా 400 పరుగులు దాటడంలో మెహిదీ హసన్ కీలక పాత్ర పోషించాడు. ఆసీస్ బౌలర్లలో జోష్ హేజిల్ వుడ్ (6/89) కాస్త ప్రభావం చూపించాడు. బంగ్లాపై ఫైఫర్ తీసిన తొలి ఆస్ట్రేలియా ఫాస్ట్ బౌలర్‌గా ఘనత సాధించాడు. ఆసీస్ తరఫున 300 అంతకంటే ఎక్కువ వికెట్లు తీసిన తొమ్మి దో బౌలర్‌గానూ హేజిల్‌వుడ్ నిలిచాడు.

# అదీ ధోని స్పెషల్.. చడీచప్పుడు లేకుండా '7' జెర్సీ రిటైర్మెంట్

మూడు ఐసీసీ ట్రోఫీలను నెగ్గిన సారథి.. భారత జట్టును ఉన్నత స్థాయికి తీసుకెళ్లిన కెప్టెన్. వికెట్ కీపర్‌గానూ చురుకైన పాత్ర. మరి ఇలాంటి ప్లేయర్‌కు ఎంతటి ఘనమైన వీడ్కోలు అందాలి. కానీ, అవేవీ తనకు అవసరం లేదని భావించాడీ 'కెప్టెన్ కూల్'. అంతర్జాతీయంగా తన '7'వ నంబర్ జెర్సీకి చడీచప్పుడు లేకుండా గుడ్‌బై చెప్పేసి ఆరేళ్లైనా ఇప్పటికీ 'ధోని' ఘనతలను మరువలేం. అదీనూ భారత స్వాతంత్ర్య దినోత్సవం రోజునే వీడ్కోలు చెప్పడం విశేషం.

**వైవిధ్యంగా ప్రకటన..**

ఇటీవల అజింక్య రహానే తన రిటైర్మెంట్‌పై సోషల్ మీడియా వేదికగా ఓ పోస్టు పెట్టాడు. ఆటకు వీడ్కోలు పలుకుతున్నానని చెప్పాడు. అంతకుముందు కూడా కొందరు ప్లేయర్లు ఇలానే చెప్పారు. విరాట్, రోహిత్ అయితే టీ20, టెస్టులకు గుడ్‌బై చెప్పేశారు. కానీ, పెద్దగా ప్రచారం కోరుకోని ధోని మాత్రం ఓ ఆసక్తికరమైన పోస్టుతో తన నిర్ణయాన్ని ప్రకటించాడు. అమితాబ్ బచ్చన్ నటించిన కభికభీ సినిమాలోని సాంగ్‌ను బ్యాక్‌గ్రౌండ్‌లో పెట్టాడు. "ఇవాళ రాత్రి 19:29 గంటల నుంచి అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తీసుకున్నట్లు పరిగణనలోకి తీసుకోండి" అని 2020 ఆగస్టు 15న అభిమానుల కోసం పోస్టు పెట్టాడు. డిసెంబర్ 2019లో బోరియా మజుందార్‌తో ఓ షోలో ధోని ఆ పాటను రెండు లైన్లు పాడటం విశేషం.

**ఫేర్‌వెల్ లేకుండానే..**

సాధారణంగా ఎవరైనా ప్లేయర్ తాము అంతర్జాతీయ క్రికెట్ నుంచి వైదొలుగుతున్నామని జట్టు మేనేజ్‌మెంట్‌కు చెప్పడం సహజం. ఫేర్‌వెల్ మ్యాచ్‌ను ఆడించి ఘనమైన వీడ్కోలు పలకడం ఆనవాయితీ. కానీ, ధోని మాత్రం ఇలాంటివి కోరుకోలేదు. భారత్ తరఫున తన చివరి మ్యాచ్‌ను 2019 జులైలో ఆడాడు. దాదాపు 13 నెలల తర్వాత అంటే 2020 ఆగస్టు 15న ఆటకు గుడ్‌బై చెప్పి అందర్నీ ఆశ్చర్యపరిచాడు. "మాట కాదు.. పనే మాట్లాడాలి' అన్నట్లుగా ధోని సాధించిన ఘనతలు ఎప్పటికీ నిలిచిపోతాయి. ధోనితోపాటు సురేశ్ రైనా కూడా ఇదే రోజున ఆటకు వీడ్కోలు పలకడం గమనార్హం. అయితే, అప్పటికే అతడు తన చివరి మ్యాచ్‌ను ఆడి రెండేళ్లకుపైనే అయింది.

**సారథిగా..**

2004లో అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగు పెట్టిన ధోని 2007 టీ20 ప్రపంచ కప్ విజేతగా నిలిచిన జట్టుకు సారథిగా వచ్చాడు.

దాదాపు 28 ఏళ్ల తర్వాత భారత్‌కు రెండో వన్డే ప్రపంచ కప్ వచ్చింది ధోని సారథ్యంలోనే. 2011 ఫైనల్‌లో అతడు కొట్టిన విన్నింగ్ సిక్స్ ఎప్పటికీ గుర్తుండిపోతుంది.

ఇక 2013లోనూ భారత్ ఐసీసీ టైటిల్‌ను నెగ్గింది. కెప్టెన్‌గా ఛాంపియన్స్ ట్రోఫీని అందించాడు.

మూడు ఐసీసీ ట్రోఫీలను నెగ్గిన ఏకైక సారథిగా ఎంఎస్ ధోని ఇప్పటికీ కొనసాగుతుండటం గమనార్హం.

ఐపీఎల్‌లోనూ చెన్నై సూపర్ కింగ్స్‌కు ఐదు టైటిళ్లను అందించాడు. ఇటీవల సీజన్‌లో ఒక్క మ్యాచ్ ఆడకపోయినా.. హాట్ టాపిక్‌గా నిలిచాడు.

2021 టీ20 ప్రపంచ కప్‌లో బరిలోకి దిగిన భారత జట్టుకు మెంటార్‌గానూ వ్యవహరించాడు.

ప్రస్తుతం ధోని ఇండియన్ టెరిటోరియల్ ఆర్మీలో లెఫ్టినెంట్ కర్నల్ హోదా కలిగి ఉన్నారు. ఐదు పారాచూట్ ట్రైనింగ్ క్యాంప్‌లనూ పూర్తి చేశారు. అలాగే జమ్ముకశ్మీర్‌లో రెండువారాలు విధులూ నిర్వర్తించారు.



సైనికుడిగా దేశానికి సేవ చేయాలని చిన్నప్పటి నుంచి అనుకునేవాడినని ధోని పలు సందర్భాల్లో చెప్పారు. క్రికెటర్‌గా కంటే సోల్జర్‌గానే ఎక్కువగా గర్వంగా ఉంటుందని పేర్కొన్నారు.

PRINTER, PUBLISHER AND OWNED BY SHANKARAGALLU VENKATESULU, AND PRINTED AT M/S SREE VASAVI PUBLICATIONS#4/38, Main Road, Settur515, 767, Ananthapuram Dist., (A.P)
EDITOR : SHANKARAGALLU VENKATESULU. Email: anantha janasakshi2019@gmail.com, Cell : 9533633213, RNI REGD NO : APTEL/2015/61314